A-00022

Issued-19-6-1956

LIBRARY
6 AUG 195
ANDHRA LEGISLATURE

ANDHRA LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

MONDAY, 18TH JULY 1955

VOLUME III - No. 1

CONTENTS

I.	Questions and Answers	1- 27
II.	Budget for the year 1955-56 Voting of Demands for Grants : Demand No. XI - District Administration and Miscellaneous	27-98
	Appendix.	99-102

PRINTED BY SREE KRISHNA PRINTING PRESS, KAKINADA
FOR THE SUPERINTENDENT
ANDHRA GOVERNMENT PRESS,
KURNOOL.

PRICE. [illegible]

THE ANDHRA LEGISLATIVE ASSEMBLY.

Monday, 18th July, 1955.

The House met in the Assembly Hall, Kurnool at eleven of the clock, Mr. Speaker (The Hon. Sri R. Lakshminarasimham Dora) in the Chair.

-+*+-

I.—QUESTIONS AND ANSWERS.
SHORT NOTICE STARRED QUESTIONS.

Admission of Students to Medical Colleges.

104-A.

* 1155-B. Q:—Sri N. VENKATAYYA :—Will the Hon. the Chief Minister be pleased to state

(a) the principles governing the admission of students to Medical Colleges in Andhra State, and

(b) whether it is a fact that certain students who got less than 55% in the subjects have been called for interview while certain other students getting above 55% have not received any interview card ?

The Hon. Sri B GOPALA REDDI —

(a) The main principles governing the selection of students for admission to the Medical Colleges in the State are :—

(1) Candidate should have completed the age of 17 years on 1st July of the year of admission,

(2) 20% of the seats are reserved for women candidates irrespective of the communities to which they belong,

(3) Of the remaining, 16% are reserved for candidates belonging to the Scheduled Castes and Scheduled Tribes, and

(4) 25% for candidates belonging to the socially and educationally Backward classes,

(5) The balance of the seats are available for open competition,

(6) The seats are distributed among the following 3 regions on the basis of the population of each region to the total population of the State :—

(i) Region I comprising of the Districts of Visakhapatnam and Srikakulam.

(ii) Region II comprising of the Districts of Guntur, Krishna, East Godavari and West Godavari.

(iii) Region III comprising of the Districts of Nellore, Cuddapah, Kurnool, Anantapur and Chittoor ,

(7) Intermediate examination marks in Part III (optionals) only, whether the candidate passed in his first attempt or not are taken into account. Only candidates who have obtained not less than 45% of the total marks in Part III are considered for admission so far as those belonging to communities other than Scheduled Castes and Tribes are concerned, no such limit being observed in their case ,

(8) Only those candidates whose optionals were Physics Chemistry and Natural Science of the Madras University area and those whose optionals were Physics, Chemistry and Biology of the Andhra University area are considered for admission ,

(9) The Selection Committee can award a maximum of 100 marks to the candidates for extra-curricular activities ;

(10) The Committee should confine its interviews to 75% more than the number of seats available. The interviews shall be for the purpose of verifying the data on which marks for extra-curricular activities are allotted ; and

(11) The candidates for admission should produce nativity certificates of residence in a district in the State for a total period of 10 years.

(b) The information is not available. Under the rules, only candidates who have obtained not less than 45% of the total marks in optionals are considered for admission so far as those belonging to communities other than Scheduled Castes and Tribes are concerned. This limit is not however applicable to candidates belonging to Scheduled Castes and Tribes as a matter of concession. Hence, it is possible that candidates of the Scheduled Castes and Tribes with less than 45% of marks would have been summoned for interview by the Committee.

Again, the Committee has to confine its interviews to 75% more than the number of seats available against each quota. If against a particular quota of seats, the number of candidates (of forward communities) getting more than 55% of the marks exceeds

175% of the seats available, it is quite possible that a number of candidates getting more than 55% would have been left out of the interview As a matter of fact the last candidate summoned for interview in one region for the open competition quota gets 268 marks which is more than 58%. But in the case of the reserved quota candidates with less than 55% (e g Backward classes) might have been summoned.

Mr SPEAKER —I wish to make an observation I hear there is a writ pending in the High Court regarding the question of marks and so questions regarding marks may be avoided.

Sri N. VENKATAYYA —Is there any change in the rules for the current year from those of previous years ?

The Hon. Sri B GOPALA REDDI —Yes. Instead of 50 marks, 100 marks are given for extra curricular activities. Also there are now three regions instead of two regions

Sri N. VENKATAYYA .—Is it a fact that according to the present rules, scheduled and backward classes are prevented from competing for general seats ?

The Hon. Sri B GOPALA REDDI —They are not prevented from competing for general seats.

Sri M. BAPAIAH CHOWDARY — Mr Speaker Sir, ఈ సెలక్షనుకు ఆంధ్రరాష్ట్రమును మూడు భాగములుగా చేసినట్లు తెలుస్తున్నది, అలా చేశారా ?

The Hon. Sri B. GOPALA REDDI — గుప్పంటి విశాఖ పట్టణం, శ్రీకాకుళం ఒక భాగం, కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరులు రెండవ భాగము, మిగతావి మూడవ భాగముగా చేశాము

Sri P. SUNDARAYYA —Extra-curricular activities కు గాను మార్కులు అని చెప్పి మీరు యివ్వడము అన్నది అనవసరము మీరు పలుకుబడి వుపయోగించడానికి, దురుపయోగము చేయడానికి వీలున్నది కాబట్టి పరీక్షలో ఎక్కువ మార్కులు వచ్చినవారినే సెలక్టు చేయడము సబబా? కాదా?

The Hon Sri B GOPALA REDDI —ఈవిషయము గురించి మద్రాసులోను, ఇక్కడ చాలావిచారణలు జరిగినవి Extra-curricular activities కు గాను మార్కులు ఇవ్వడము న్యాయమనే ఉద్దేశ్యము సెలక్షను కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతున్నది ఇప్పుడు వేసినటువంటి కమిటీలో వైస్ ఛాన్సలరు, ఇతర మెంబరులు ఎటువంటి ఇన్ఫ్లూయన్సుకు లోబడనటువంటి వారనే ఉద్దేశ్యముతోనే వారిని వేశాము

Sri P. SUNDARAYYA :—పరీక్షలలో నూటికి డెబ్బది దాకా వచ్చినటువంటి అభ్యర్థులను ఒక పావుగంటో ఇరువది నిముషాలో చూచినంత మాత్రాన extra-curricular కార్య కలాపాలను గురించి సరియైన అంచనా వేయడం ఈ ముగ్గురు కమిటీ సభ్యులకు ఏవిధంగా సాధ్యమవుతుంది.

The Hon. Sri B. GOPALA REDDI —కేవలము ఇంటర్వ్యూలోనే కాకుండా విద్యార్థుల వద్దనుంచి వచ్చిన అప్లికేషనులలో కూడా extra-curricular activities గురించి చెబుతారు. కేవలం పరీక్షలో కొన్ని మార్కులు వచ్చినంత మాత్రాన ఆయనే అర్హుడు, ఇతరులు అర్హులు కారు అన్న మాటలేదు అతని శరీర దారుఢ్యము, అతని ఆసక్తి మొదలైన అనేక విషయాలు గమనించి కమిటీ వారు సెలక్టు చేయాలనే ఉద్దేశ్యము

Sri PRAGADA KOTAIAH :—అధ్యక్షా, ఈ విద్యార్థులను ఎంచుకోవడంలో ముందుగా షెడ్యూల్డు తరగతులకు ఇచ్చిన రిజర్వేషన్లు పూర్తిచేసి తరువాత బాక్ వర్డ్ క్లాసుకు ఇచ్చిన రిజర్వేషను పూర్తిచేసి, ఆ తరువాత జనరలు సీట్లు పూర్తిచేస్తారా? ముందుగా జనరలు సీట్లు [illegible] అందరికీకూడా అవకాశం కల్పించి, అది పూర్తి అయిన తరువాత బాక్ వర్డు క్లాసుల నుంచి, తరువాత షెడ్యూల్డు క్లాసులనుంచి సెలక్టు చేస్తారా?

The Hon Sri B GOPALA REDDI :—కోటయ్య గారు చెప్పిన మొదటి పద్ధతి ప్రకారం చేయబోతాము. మొదట షెడ్యూల్డు క్లాసులకు, తరువాత బాక్ వర్డు క్లాసులకు, తరువాత జనరలు సీట్లు పూర్తిచేస్తాము.

Sri VAVILALA GOPALAKRISHNAYYA —ఈ ప్రాంతాలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు ఏ ప్రాతిపదిక మీద వాటిని ఏర్పాటు చేశారు?

The Hon. Sri B. GOPALA REDDI:—"Convenience" అనే ప్రాతిపదిక మీద.

Sri VAVILALA GOPALAKRISHNAYYA.-జనాభా ప్రాతిపదిక పైనా?

The Hon. Sri B GOPALA REDDI :—జనాభా ప్రాతిపదిక ప్రకారమే ఒక్కొక్క ప్రాంతంలో జనాభా ప్రాతిపదిక ప్రకారము సీట్లు ఏర్పాటు చేశాము ఎవరికీ weightage ఏమీ లేదు.

Sri N. VENKATAYYA —అధ్యక్షా, ఇదివరకు ముందు జనరలు సీట్లు అన్నీ పూర్తిచేసి తరువాత షెడ్యూల్డు క్లాసులకు, బాక్ వర్డు క్లాసులకు కేటాయించిన సీట్లు పూర్తిచేస్తూ వచ్చారు. దానిని మార్చడానికి కారణము చెప్పగలరా?

The Hon. Sri B. GOPALA REDDI :— కారణాలు అన్నీ సక్రమంగా విచారించి ఇదే న్యాయమని అనుకుని ఈ మాదిరిగా చేశాము.

Sri P. SUNDARAYYA :—మొదట ఒక ప్రశ్నకు సమాధానము చెబుతూ హరిజను విద్యార్థులు ఈ జనరలు సీట్లకు కూడా పోటీ చేసేదానికి ఎటువంటి అభ్యంతరము లేదని చెప్పారు ఇప్పుడు యిచ్చిన సమాధానమును బట్టి ముందు హరిజనుల సీట్లు అన్నీ పూర్తి అయిన తరువాత, వచ్చిన అప్లికేషనులు అన్నింటిలో ఎక్కువ మార్కులు వచ్చిన వారికి ముందు ఇస్తారు కాబట్టి మిగిలి పోయిన హరిజనులు అందరూకూడా తక్కువ మార్కులు వచ్చిన వాళ్లే వుంటారు; కాబట్టి జనరలు సీట్లకు పోటీ చేయడము అసంభవము, అసందర్భము. కాబట్టి పాత పద్ధతి అనుసరించి నట్లయితే ఎక్కువ మార్కులు వచ్చిన హరిజనులు జనరలు సీట్లకు వస్తారు. అందుచేత తిరిగి పాత పద్ధతినే ప్రవేశ పెట్టుతారా?

The Hon Srı B. GOPALA REDDI :—

I do not accept the premısıs of the Leader of the oppositıon హారిజనులకు గాని, బాక్‌వర్డు క్లాసులవారికి గాని, స్త్రీలకు గాని ఇంకా ఎక్కువ మార్కులు రావని, జనరలు సీట్లకు వాళ్లు ఎవరు రాలేరని మేము ఒప్పుకోవడము లేదు ఎన్నికలలో కూడా ముందు రిజర్వు సీట్లనే డిక్లేరుచేసి తరువాత జనరలు సీట్లను డిక్లేరు చేస్తున్నారు అదే ప్రకారము ఇక్కడకూడా ఉంటే మంచిదనే ఉద్దేశ్యంతోనే చేయబడింది మళ్లీ దానిని ఇప్పుడు ఆలోచించేదానికి స్థానము లేదు

Srı PILLALAMARRI VENKATESWARLU —Extra currıcular actıvitıes కు 50 మార్కుల నుంచి 100 మార్కులకు పెంచడానికి కారణ మేమిటండి ?

The Hon. Srı B. GOPALA REDDI —50 ఎందుకు పెట్టారో 100 అందుకే పెట్టారు.

Srı PILLALAMARRI VENKATESWARLU — 50 నుంచి 100 కు పెంచడం వల్ల నష్టము ఎక్కువ ఉంటుందను విషయము గుర్తించారా ?

The Hon Srı B GOPALA REDDI — నష్టముకన్నా లాభము ఎక్కువని గుర్తించాము

Recommendatıons made by Kuppuswamy Commıttee.

104–B.

* 1293–C. Q : Srı P SUNDARAYYA .—Wıll the Hon. the Chıef Mınister be pleased to state .

(a) what are the recommendatıons whıch the Government have accepted so far, from those made by Kuppuswamy Commıttee on elementary educatıon , and

(b) what further action the Government wıll take on other recommendatıons ?

The Hon. Srı B. GOPALA REDDI .—

(a) Out of 80 recommendatıons made by the Commıttee, 41 have been accepted for ımplementatıon and 7 are not accepted. A lıst Vıde appendıx I at page......ınfra of these 48 recommendations ıs placed on the table.

(b) The other recommendatıons are under consıderatıon.

Srı P. SUNDARAYYA —అంగీకరించిన 62 Recommendations లో "guıde books and text books wıll be supplied to schools free of cost" అంటే బడి పంతుళ్ల ఉపయోగానికే supply చేస్తారా, విద్యార్థు లంద రికీ ఉచితముగా supply చేస్తారా ?

The Hon. Srı B. GOPALA REDDI .—'They will be supplied to each school free of cost, but not to all students.'

Sri P. SUNDARAYYA.—School అంటే విద్యార్థులు అని కూడా వస్తుంది కదా? 5వ తరగతి సంతృప్తికరంగా pass అయిన విద్యార్థులు I form లో చేరుటకు ఇంకో పరీక్ష లేకుండా admit చేసుకోవలెనని recommendation ను ఏ కారణముచేత అంగీకరించడము లేదు

The Hon. Sri B. GOPALA REDDI.— అయితే అనేక రకములైన schools ఉంటాయి Standards వాటిలో ఎక్కువ తక్కువ ఉంటాయి అని మరల వాళ్ళుమళ్లీ పరీక్ష చేసుకొని I form కు సరిపోతే చేర్చుకుంటారు లేకపోతే next year రమ్మంటారు

Sri VAVILALA GOPALAKRISHNAYYA.—ప్రాథమికనుండి సెకండరీ అభ్యంతరము లేకుండా చదువు నేర్పడానికి recommendation చేయబడింది. ఇట్లా అయినట్లయితే elementary education కు పై education కు సంబంధము లేకుండా పోతున్నదని గుర్తించారు అందువల్ల సరాసరి సమన్వయము చేయడానికి ప్రయత్నిస్తారా?

The Hon. Sri B. GOPALA REDDI:—దాని విషయం వారికి తెలుసును కాబట్టి గోపాల కృష్ణయ్యగారికి ఎక్కువగా తెలుసు కాని ప్రస్తుతము అనేక రకాలైన స్కూల్సు నుంచి అనేకమంది వస్తారు. వారిని ఒకసారి పరీక్షచేసి వాళ్లు I form కు లాయకీ అయితే I form లో చేర్చుకుంటారు.

Sri R. B. RAMAKRISHNA RAJU.— Higher elementary training ను ఎప్పుడు తీసివేస్తారు?

The Hon. Sri B. GOPALA REDDI:— ఇంకా ఏమీ నిర్ణయము కాలేదు. కాని యీ సంవత్సరము నుంచి దానికి కొన్ని ప్రాతిపదికలను వేస్తున్నాము. 2, 3 సం॥లలోనే higher grade training schools అన్నిటనీ కూడా secondary grade training schools గా మార్చవచ్చు.

Sri PILLALAMARRI VENKATESWARLU:—ఇప్పుడు V standard పరీక్ష pass అయిన తరువాత certificate తీసుకొని I form లోకి చేర్చుకోడానికి వీలులేకుండా మధ్య పరీక్ష పెట్టడము మంచిదని, దానికి కారణము అనేక రకాల standards ఉంటాయని చెప్పారు. అన్ని స్కూళ్ళకు ఒకే standard ను కూడా apply చేయడానికి ప్రభుత్వము ఆలోచిస్తుందా?

The Hon. Sri B. GOPALA REDDI:—ఇంతవరకు లేదు.

Sri P. SUNDARAYYA:— ఇప్పుడున్న higher grade teacher లు School Final లో English లేకుండా పరీక్ష అయ్యి మరల Secondary Grade Training కు వెళ్ళకుండా సరాసరి Secondary Grade Training Teachers గా గుర్తించేందుకు ప్రభుత్వమునకు ఎలాంటి అభ్యంతరమేమన్నా ఉన్నదా?

The Hon. Sri B. GOPALA REDDI:— ఇంగ్లీషు లేకుండా చేయడానికి వీలౌతుందో లేదో తెలియదుగాని higher grade training వాళ్ళు Secondary Grade Training పరీక్షకు కూర్చోడానికి, తగిన సదుపాయాలు ఉన్నవి. ఇంకేమైనా కావాలంటే మేము విచారిస్తాము.

Sri P. SUNDARAYYA :—Higher grade teachers ఇది వరకు 2 సం॥లు తర్ఫీదు పొందారు. కాబట్టి మరల School Final pass అవగానే Secondary Grade Teachers గా గుర్తించ కూడదా ?

The Hon. Sri B. GOPALA REDDI :— బహుశా వాళ్ళకు ఒక short term course ఉన్నట్లు జ్ఞాపకము. నాకు సరిగా తెలియదు. నోటీసు యిస్తే చెబుతాను.

Sri R B. RAMAKRISHNA RAJU .— "Every male trainee should be taught agriculture and a one more art" అంటే ఇప్పుడు spinning and weaving ఉన్నట్లుంది. అంతే కాకుండా తరువాత ఏదైనా నేర్ప డానికి ప్రయత్నిస్తారా?

The Hon Sri B. GOPALA REDDI - Elementary engineering వగ్గరాలలో ఏదైనా నేర్పవచ్చు.

Sri R. B. RAMAKRISHNA RAJU —Dancing కూడా పెడతారా?

The Hon Sri B. GOPALA REDDI - Diversified course లో music, dancing వగ్గరాలు ఉన్నవి

Sri PILLALAMARRI VENKATESWARLU :— Mid-day meals, text books, పలకలు supply చేయడానికి (పేదప్రజలకు) ప్రభుత్వము నిరాకరించింది. 1948 వరకు కూడా హరిజన విద్యార్థులకు ఇవి supply చేశారు ఇప్పుడు వాళ్ళకంటే backward classes (సుగాలీలు మొదలైనవారు) కు సహా యము చేయడానికి ప్రభుత్వము ఆలోచిస్తుందా ?

The Hon. Sri B. GOPALA REDDI:— ప్రభుత్వ ఆర్థికపరిస్థితి బాగు పడ్డ తర్వాత ఆలోచిస్తుంది

Sri PILLALAMARRI VENKATESWARLU - కనీసము ఆ విధ ముగా supply చేయడానికి ఎంత అవుతుందో చెప్పుతారా ?

The Hon Sri B. GOPALA REDDI .— కొన్ని లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది.

Sri P RANGA REDDI .— Sir, item 48 in the list of recommendations of Kuppuswamy Committe accepted by Government says, "There should be a drive to increase the enrolment among girls." May I ask the Chief Minister the manner and type of the drive that the Chief Minister suggests ?

The Hon Sri B GOPALA REDDI :— By opening more schools, we hope that more girls will be admitted into elementary schools.

STARRED QUESTIONS.

Contribution to Volunteer Training Forces.

105-

*480 Q :- Sri S VEMAYYA .— Will the Hon. the Chief Minister be pleased to state-

(a) whether the State Government have to contribute any amount towards the Volunteer Training Forces, and

(b) if so, how much ?

The Hon. Sri B. GOPALA REDDI .—

(a) No, Sir.

(b) Does not arise.

Departmental Test for Police Sub-Inspectors

106—

*123 Q— Sri S VEMAYYA :— Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) the number of Police Sub-Inspectors whose services have been terminated for want of qualification, viz., departmental test in Criminal Procedure Code, for the year ending 1954, and

(b) the number of Harijans out of clause 'a' ?

The Hon. Sri N. SANJEEVA REDDI :—

(a) During 1954, the services of two Probationary Sub-Inspectors of Police were terminated for their failure to pass the prescribed departmental test in Cr. P. C. (Case Procedure) The Government however ordered their re-instatement as Probationary Sub-Inspectors of Police by relaxing the rules in their favour and they were given another chance to pass the test.

(b) Both the Probationary Sub-Inspectors were Harijans.

Sri S VEMAYYA :- అంధ్రరాష్ట్రము ఏర్పడకముందు service లో లేకుండా ఇంకేనైనా వాళ్ళమీద charges pendingగా ఉన్నా,dismiss అయినా మరల వాళ్ళను service లోకి తీసుకోడానికి ప్రయత్నము చేస్తారా ?

Mr. SPEAKER .- వేరే question వేయండి.

The Hon. Sri N. SANJEEVA REDDI.-
అందరినీ తీసుకోమనా అర్థము.

Sri G. NAGESWARA RAO :- Probationary test లో హరిజనులే తప్పుతుంటారా లేక యితరులుకూడా తప్పుతుంటారా ?

The Hon Sri N. SANJEEVA REDDI :- హరిజనులేకాదు, ఇతరులు కూడా తప్పుతుంటారు

Sri M. BAPAIAH CHOWDARY .- Criminal Procedure Code పరీక్షలో తప్పేవరకు ఈఇద్దరు Sub-Inspectors ఎన్ని సంవత్సరముల service put up చేశారు.

The Hon. Sri N. SANJEEVA REDDI.- Probationary service అంతే 2 ఏండ్లు ఉంటుంది. Extend చేసుకుంటూపోతే 4 ఏండ్లు కావచ్చు.

Leasing of temple lands to Co-operative Societies.

107-

* 24 Q.—Sri S VEMAYYA: Will the Hon. the Minister for Revenue be pleased to state—

(a) whether there are proposals with the Government to lease out temple lands to Co-operative Societies ; and

(b) if so, when the schemes will be taken up ?

The Hon. Sri K. CHANDRAMOULI —

There are no separate proposals pending with the Government for leasing out temple lands (other than lanka lands) to Co-operative Societies. Under the existing orders lands belonging to temples getting an annual income of Rs 5,000/- or more may be leased to Co-operative Societies under certain conditions

Sri S. VEMAYYA — రూ 5000 ల ఆదాయమునకు పైనవచ్చే దేవస్థానము భూములు society లకు ఇవ్వాలి అని మంత్రిగారు చెప్పారు కాని అంతకు లోపు ఆదాయము వచ్చే temple lands ను కూడా Field Labour Co-operative Society లకు ఇచ్చేందుకు ప్రభుత్వము పూనుకుంటారా ?

The Hon. Sri K. CHANDRAMOULI – అటువంటి ఆలోచన లేదు.

Sri M NAGI REDDI – ఈ దేవస్థానాలకు చెందిన భూములు ప్రతి గ్రామములో వందలు, వేలు ఎకరాలు ఉన్నాయి ఆదాయం లేకుండా అవన్నీ బీళ్ళుగా ఉంటున్నాయి, వెంటనే వాటిని బీద ప్రజలకు సాగుకు ఇవ్వడము గాని society లకు యివ్వడం గాని అవసరము. దీనిని గురించి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

The Hon Sri K. CHANDRAMOULI —ఆదాయం లేదంటే నేను ఒప్పుకోను Society లకు ఇస్తే ఇంకా ఆదాయం తగ్గుతుంది

Sri K. V. S. PADMANABHA RAJU —ఈ temple lands ఉన్నటువంటి గ్రామాలలో ఏదైనా public institution పెట్టదలచుకుంటే ఆ temple authorities వాటిని దానముగా ఇవ్వడానికి సాధ్యమౌతుందా ?

Mr. SPEAKER :- వేరే ప్రశ్న వేయండి

Sri PILLALAMARRI VENKATESWARLU – రు 5000/- ల ఆదాయమునకు మించివచ్చే దేవస్థానం భూములను కౌలుకు ఇచ్చే విషయమై ఒక కార్యక్రమం ఉన్నదా ?

The Hon. Sri K. CHANDRAMOULI – Co-opertive Societies కు lease గా యిస్తాము, లేకపోతే auction వేస్తాము.

Sri S. VEMAYYA:— ఇందాక పైప్రశ్నకు సమాధానము చెప్తూ ౫ వేలరూపాయలకు పైనవచ్చే ఆదాయముగల భూములను lease కు యిస్తామన్నారు. అంతకు లోపుఉన్న భూముల గురించి ప్రభుత్వమువారు ఏమీ చెప్పలేదు.

ఇప్పుడు ఉన్న భూములను పెద్ద పెద్ద భూస్వాములు సాగు చేసుకుంటున్నారు ఈ పద్ధతినే యిప్పుడు సాగిస్తారా లేక పేద ప్రజలకు యివ్వడానికి ప్రయత్నిస్తారా ?

The Hon. Sri K. CHANDRAMOULI .— నిర్ణయము లేదు అన్న విషయము నేను ఒప్పుకోను 5 వేల రూ॥ లోపు ఆదాయం వచ్చు భూములను వేలము వేసి ఎవరు ఎక్కువ పాడితే వారికి ఇస్తాము.

Sri A. KALESWARA RAO :— అధ్యక్ష మహాశయా, దేవస్థానం భూములకు కూడా వచ్చేటటువంటి భూసంస్కరణలు వర్తిస్తాయా ? వాటిని సాగు చేసే రైతులకు జిరాయితీ హక్కులు వుంటాయా ?

Mr. SPEAKER :— A separate question may be put.

Sri ALLURI VENKATARAMA RAJU :— రు. 5000 లకు తక్కువ వచ్చే భూములను కూడా సొసైటీలకు ఇవ్వడానికి అభ్యంతరం తెలియ చేస్తారా ?

The Hon Sri K. CHANDRAMOULI .— దేవాలయాలకు కూడా డబ్బు కావాలండి

Sri B. SANKARAYYA — సొసైటీలకు ఇవ్వాలన్న దేవాలయ భూములను ట్రస్టీలు ఇవ్వకపోతే సత్వరంగా చర్యతీసుకునే దానిని ఆలోచిస్తారా ?

The Hon Sri K. CHANDRAMOULI:— ట్రస్టీలకు కూడా కొన్ని అధికారాలున్నాయని శంకరయ్యగారు మరిచి పోకూడదు.

Sri PILLALAMARRI VENKATESWARLU :—ట్రస్టీలకు అధికారాలు వున్నాయనే కాక ట్రస్టీల అధికారాలు చట్టానికి లోబడి వున్నాయనే విషయం మంత్రిగారు గుర్తించి ఇప్పుడు ప్రభుత్వ ఉత్తరువు కనీసం రు. 5000 లు పైబడిన భూములను ఇవ్వవచ్చును. అని అనడంవల్ల దానిని advantage గా తీసుకొని సొసైటీలకు ఇవ్వకుండా నిరాకరిస్తున్నారనే విషయం ప్రభుత్వానికి తెలుసా ?

The Hon. Sri K. CHANDRAMOULI :- సాధ్యమైనంత వరకు ఇవ్వాలని మా అభిప్రాయం

Sri PILLALAMARRI VENKATESWARLU:- సాధ్యమైనంత వరకు అని కాకుండా తప్పకుండా సొసైటీలకు ఇవ్వాలని ప్రభుత్వం Rules ను amend చేస్తారా ?

The Hon. Sri K. CHANDRAMOULI :—Compulsory orders ను ఏ షరతులు లేకుండా pass చేయడానికి వీలులేదు.

Sri PILLALAMARRI VENKATESWARLU:— ఏవిధమైన షరతులు లేకుండా ఇవ్వాలని నేను అనలేదు. పెట్టిన షరతులకు లోబడి ఖచ్చితంగా సొసైటీలకు ఇవ్వడానికి వీలుగా అమలుచేస్తారా ?

The Hon. Sri K. CHANDRAMOULI:—ఆయా పరిస్థితులనుబట్టి ఆలోచిస్తాము.

Sri V. VISWESWARA RAO —అధ్యక్షా, రు 5000 లకు పైన ఆదాయంవచ్చే భూములను certain conditions కు లోబడి Society లకు lease కు ఇస్తాము అన్నారు ఆ certain conditions ఏమిటి ?

The Hon. Sri K. CHANDRAMOULI :—సొసైటీలు మంచి స్థితిలో వుండాలి తరువాత కవులును pay చేసేస్థితిలో వుండాలి ఇతర షరతులు కూడా వున్నాయి

Sri PRAGADA KOTAIAH –అధ్యక్షా, అక్కడక్కడ దేవస్థానం భూములకు కవులుదారుల సహకారసంఘాలకు ఇస్తే కవులు రావడంలేదు అంటున్నారు వీటి విషయమై ప్రభుత్వం చర్య తీసుకుంటుందా ?

The Hon. Sri K. CHANDRAMOULI ·— కొన్నిచోట్ల రాకపోతే వీలునుబట్టి చేస్తాము

Sri V KURMAYYA — చట్టంప్రకారం దేవాలయ భూములను వేలం వేయాలని వున్నది రు 5000 లకు లోపుగావుంటె కో-ఆపరేటివ్ సొసైటీలకు ఇవ్వాలని గవర్నమెంటు ఆర్డర్లు వేసినట్లున్నది ఈ ఆర్డరువల్లనే ఇన్ని ప్రశ్నలు వచ్చినట్లు వున్నది ఆ ఆర్డరును గవర్నమెంటు cancel చేయడానికి ఆలోచిస్తారా?

The Hon Sri K. CHANDRAMOULI .—ఆలోచించవలసిన అవసరం ఇప్పటికి ఏమీ కన్పించడంలేదు

Sri M. NAGI REDDI :—ట్రస్టీలక్రింద వుండడంవల్ల రెండు, మూడు సంవత్సరాలక్రింద వేలం వేస్తే బీడులుగా వుంటున్నాయి కో-ఆపరేటివ్ సొసైటీలకు long lease కు ఇస్తే పంటలు బాగాపండుతాయి కాబట్టి అవిధమైన ఏర్పాట్లు ప్రభుత్వం చేస్తుందా ?

The Hon Sri K. CHANDRAMOULI :— బీళ్లుగావున్నా పంటలు పండించటానికే ప్రయత్నం చేస్తున్నాము

Visweswarayya's Scheme.

108—

* 87 Q.—Sri S. VEMAYYA : Will the Hon. the Minister for Planning and Industries be pleased to state whether there are any proposals with the Government for the intensive campaign of Visweswarayya's Scheme in the State now, for encouragement of Cottage Industries ?

The Hon. Sri K. VENKATA RAO —

The Government have sanctioned the implementation of the Rural Industrialisation Scheme of Sri M. Visweswarayya in the Kakinada—Peddapuram Project Area. The Scheme aims at the intensive development of rural industries in the area.

Cottage Industrial Board

109—

* 279 Q—SRI S. VEMAYYA: Will the Hon. the Minister for Planning and Industries be pleased to state—

(a) whether there is Cottage Industrial Board in the State now,

(b) who are its members, and

(c) the number of applications received (2) rejected and (3) the amount of money paid if any to approved applications for the year ending 1954 for the State-aid under the State-aid to Industries Act?

The Hon. Sri K. VENKATA RAO—

(a) There is a State Khadi and Village Industries Board constituted by the Government

(b) The following are the members of the State Khadi and Village Industries Board:—

Non-Official Members —

1. The Minister in charge of Planning and Industries.
2. Sri Malli Madugula Kodanda Rama Swamy, Kakinada.
3. Sri Yerneni Subrahmanyam, Gandhi Ashramam, Komaravolu, Gudivada Taluk, Krishna District.
4. Sri V. Veerabrahmam, Managing trustee, Anandashram, Mydukur, Cuddapah District.
5. Dr. S. Gurabatham, M.B. B.S., Ex-Minister, Santipuram Kuppam, Chittoor District.
6. Sri K Kondaiah, Andhra Chemicals Limited, Nidadavole, West Godavari District.
7. Sri Neti Chalapathi, Secretary, Harijan Sevak Sangh, Guntur.
8. Srimathi Buchi Krishnamma, Seethanagaram, East Godavari District.
9. Sri Pragada Kotaiah, M. L. A., General Secretary, the Andhra State Handloom Weaver's Congress, Nidubrole, Guntur District.
10. Sri V. Narayana Murthy, Kojjilipet, Masulipatam, Krishna District.

11. Sri Dukka Rajanna Reddy, Melyaputti P. O (via. Tekkali, Srikakulam District)
12. Sri Kalluri Subbarao, Deputy Speaker
13. Sri P V. Raghavan, Deputy Zonal Director, All India Khadi and Village Industries Board, Kakinada

Ex-Officio Members —

1. The Secretary to Government, Industries Co-operation and Labour Department, Kurnool
2 The Registrar of Co-operative Societies
3. The Director of Industries and Commerce — Secretary.
4. Development Commissioner

(e) (1) Number of applications received during 1954 under 'Cottage Industries loans and Subsidy rules 1948' ... 303

(2) Number of applications rejected. 74

(3) The amount of loans paid during 1954. . Rs. 6,250/-

Sri S. VEMAYYA — అనధికార మెంబర్లు ఏఏ రాజకీయ పార్టీలకు చెందినవారో తెలియ చేస్తారా ?

The Hon. Sri K VENKATA RAO —మీరు చెప్పాలంటే చెబుతాను. ఖద్దరుమీద పూర్తిగా నమ్మకం వున్న రాజకీయ పార్టీవారు

Sri V. KODANDA RAMI REDDI —ఈ బోర్డు క్రింద రు 6000 లు ఖర్చు చేశాము అన్నారు ఇందులో మెంబర్ల T A కు ఎంత ఖర్చు అయినది ?

The Hon. Sri K. VENKATA RAO — అంతకన్న తక్కువే ఖర్చు అయినది.

Sri M. NAGI REDDI .— ఈ బోర్డు మెంబర్లను తీసుకోడంలో ఏ ప్రాతిపదిక మీద తీసుకున్నారు ? వీరిని తీసుకోడానికి ఏమి కారణాలున్నాయి ?

The Hon. Sri K VENKATA RAO :— ఈ అనధికార సభ్యులందరిని కొంచెం హెచ్చు తగ్గుగా 30, 40 సంవత్సరాల బట్టి నేను స్వయంగా ఎరుగుదును వారు ఖద్దరు అంటే ప్రాణంగా వున్నవారు. ఇదే ముఖ్యమైన ప్రాతిపదిక.

Sri D. RAMABRAHMAM — ఈ అనధికార సభ్యులలో ఆంధ్ర రాష్ట్రంలో కాక ఇతర రాష్ట్రాల్లో వున్న వారెవరైనా వున్నారా ? డాక్టరు గురుబాదంగారు ఆంధ్రరాష్ట్రం నుంచి మద్రాసు రాష్ట్రానికి వెళ్లిపోయినారు. వీరిని మార్చే ఏర్పాటు చేస్తారా ?

The Hon Sri K VENKATA RAO :— ఈ కమిటీలలో అక్కడ వారిని ఇక్కడ వేసుకుంటారు. ఇక్కడవారిని అక్కడ వేసుకుంటారు. ఖాగ

రాజు వెంకటరత్నంగారిని Committee of Co-operation Enquiry లో [illegible] వేసుకున్నారు నిన్నమధ్యాహ్నమే మద్రాసు నుంచి [illegible] [illegible] కమిటీలో కూడా అనంతరామకృష్ణన్‌గారిని, G. D. [illegible] వేసుకున్నాము ప్రయోజనకరమైన సలహాలను [illegible] [illegible] అర్థంలేదు

Sri P. SUNDARAYYA — [illegible] మంత్రిగారి దృక్పథమా ?

The Hon. Sri K. VENKATA RAO — [illegible] నవి కూడా వున్నాయి వీటి [illegible]
చేసినవారే

Sri P. SUNDARAYYA — [illegible] చేరుతాయి అన్నపుడు [illegible] ప్రాతినిధ్యం ఇవ్వడం [illegible] ?

The Hon Sri K VENKATA RAO .— [illegible] కాంగ్రెసువారు [illegible] కారు [illegible] ఖాదీమీద నమ్మకం [illegible] నమ్మకం లేనివారిని తీసుకువెళ్లి ఉద్యమాన్ని చెడగొట్టడంకంటె నమ్మకం వున్నవాళ్ళను తీసుకువెళ్లి సాధించడం ఉత్తమం అని నా అభిప్రాయం.

Sri P. SUNDARAYYA — ఖాదీమీద నమ్మకం [illegible], ఇతర పరిశ్రమలపై నమ్మకంవున్నా పాడుచేస్తారనుకోడం అసంపర్భంగాలేదా ?

The Hon. Sri K. VENKATA RAO :— [illegible] ఏమీలేదు అసలు చేనేతపరిశ్రమ అనేది [illegible] నమ్మకం వున్నవారికి శ్రద్ధ, విశ్వాసం వుంటుంది. [illegible] పరిశ్రమమీద [illegible] నమ్మకంవున్నవారిని అక్కడ పెడితేఅదికూడా నశించిపోవచ్చును.

Sri P. SUNDARAYYA :— మిల్లుగుడ్డలోకూడా చేనేతపరిశ్రమ వున్నదని మంత్రిగారికి తెలుసా ?

The Hon. Sri K. VENKATA RAO :— దానికి వేరే కమిటీ వేశాము.

Sri PILLALAMARRI VENKATESWARLU:-ఖద్దరుమీద నమ్మకం లేకపోయినా మిగిలిన cottage industries ను అభివృద్ధి చేయాలనేవారికికూడా ప్రాతినిధ్యం ఇవ్వాలని ప్రభుత్వం గుర్తింస్తోందా ?

The Hon. Sri K. VENKATA RAO :—అటువంటివారిని కూడా ఇందులో వేశాము.

Sri PILLALAMARRI VENKATESWARLU:—ఖద్దరుమీదనమ్మకం లేకపోయినా మిగిలిన cottage industries వృద్ధిచేయడానికి ఎక్కువ సలహాలు ఇవ్వగలిగే వారెవరైనా వుంటే వారిని ప్రభుత్వం తీసుకోడానికి ఆలోచిస్తుందా ?

The Hon. Sri K VENKATA RAO .— నాకు సిద్ధాంతంమీద అభ్యంతరంలేదు. క్రియలోనే నాకు అభ్యంతరం. ఇందులో వారికి నమ్మకం

లేదు. ఇందులో చేర్చిన కాశీపట్నం కొండయ్యగారు ఆంధ్రరాష్ట్రంలోనేకాక మొత్తం హిందూదేశంలో కెమికల్సు పరిశ్రమలో చేతిపరిశ్రమగా నూతన పద్ధతులను కనుగొన్న మహానుభావుడు ఆ మహానుభావుణ్ణి గౌరవించాము. వారు తమపార్టీలో లేరని వెంకటేశ్వర్లుగారికి కష్టంగా ఉంటవచ్చును

Sri A. VENKATARAMA RAJU — కాశీపట్నం కొండయ్యగారు కమ్యూనిస్టు పార్టీలో ఎప్పుడూ లేరన్న సంగతి మంత్రిగారికి తెలుసునా ?

The Hon. Sri K VENKATA RAO — కమ్యూనిస్టు మెంబర్లెవరో తెలుసుకోవడం చాలా కష్టం ప్రయివేటు ార్డులు చాలా వుంటాయి కా కొండయ్యగారు దేశభక్తుడు మన దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన వారిలో నొకడు కొంచెం కమ్యూనిస్టుల స్నేహం వుండేదని ఎప్పుడో అనుకునే వారు. ఇప్పుడు లేదు

Sri PRAGADA KOTAIAH — అధ్యక్షా. గ్రామపరిశ్రమలు లేక చేతివృత్తులు అన్నవి చచ్చు పరిశ్రమలని విశ్వసించేటటువంటి వారిని ఇలాంటి కమిటీలలో వేయడంవల్ల కమిటీల యొక్క ఆశయమే నెరవేరదని ప్రభుత్వం గు సుందా ?

The Hon Sri K VENKATA RAO — నేను యిప్పుడే చెప్పాను. కోటయ్యగారు నాకంటే ఎక్కువ వుపన్యాసాలు వినివుంటారు

Sri PILLALAMARRI VENKATESWARLU — చేతి వృత్తులు చచ్చుపరిశ్రమలు అనేవారిని కమిటీలోనుండి తొలగించి చేతిపరిశ్రమలను అభివృద్ధి చేయడానికి సలహాలు ఇచ్చేవారిని, వారు ఎక్కడున్నాసరే ఏపార్టీలోవున్నాసరే, వుపయోగిస్తారా ?

No Answer

Raising the aged-limits of retirement of Government Servants.

110—

* *648 Q*—SRI P GOPALAKRISHNA REDDI. (Put by SRI P. RANGA REDDI) Will the Hon the Chief Minister be pleased to state whether the Government have any proposals to raise the age restriction for retirement in Government service and if so, the details of the same?

THE HON SRI B GOPALA REDDI —

No proposal for raising the age limit for retirement from Government service is under consideration

Financial aid from the centre for Flood Control Works.

111—

* *388* Q.—SRI P. RANGA REDDI Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) Whether the State Government have asked for any financial aid from the Union Government for Flood Control Works;

(*b*) if so, how much; and what are the works recommended by this Government, and

(*c*) whether this Government have constituted a State Flood Control Board and if so, (ii) what are the schemes investigated by this Board ?

The Hon. Sri N. SANJEEVA REDDI :—

(a) Yes.

(b) (i) Rs. 232·5 Lakhs for the year 1955-56.

(ii) The works recommended are the following :—

(1) Budameru Reservoir across Budameru at Nandigama ;

(2) Budameru Diversion Scheme (for 7500 cusecs),

(3) Repairs and Improvements to East Tungabhadra stream in Guntur District,

(4) Godavari estuary tidal banks in Eastern, Central and Western Delta,

(5) Krishna estuary tidal banks from Hamsaladivi to Etimoga,

(6) Installation of flood warning system-for Godavari and Krishna Rivers ;

(7) Survey and research, and

(8) Staff for investigation and execution. (10% of the cost of the works).

(c) (i) Yes.

(ii) The Board does not investigate schemes.

(a) అవును

(b) (i) 232½ లక్షల రూపాయలు 55–56 కు గాను ఖర్చుపెట్టడానికి recommend చేసినది (ii) మేము recommend చేసిన స్కీములు.

1 బుడమేరు రిజర్వాయరు స్కీము.

2. బుడమేరు డైవర్షన్ స్కీము.

3. గుంటూరుజిల్లాలోని తుంగభద్ర డ్రెయిన్‌స్కీము.

4. గోదావరి టైడల్ బ్యాంక్, క్రిష్ణాటైడల్ బ్యాంక్స్, Flood warning system మొదలైనవాటికి investigation staff.

Sri P. RANGA REDDI.—ఈ అడిగినటువంటి 232½ లక్షలలో కేంద్ర ప్రభుత్వం ఏమయినా శాంక్షను చేసిందా, ఇంతవరకు? ఏ ఏ స్కీములకొరకు చేసినది ? వీటిలో ఏదయినా యీ సంవత్సరం మొదలుపెడతారా ? తరువాత యీ State Flood Control Board సభ్యులు ఎవరెవరు ?

The Hon. Sri N. SANJEEVA REDDI.– ఇంకా Government of India నుంచి అంగీకరించినట్లు ప్రత్యుత్తరం రాలేదు. Investigation లో

ఉన్న schemes ఏవో పంపించినాము. అక్కడనుంచి "Go ahead" అని permission రాలేదు, పనులు ప్రారంభించడానికి బోర్డుమెంబరు ఎవరెవరో చెప్పడానికి నావద్ద సమాచారం ఇప్పుడు లేదు.

Sri P. PARTHASARATHI — అధ్యక్షా, మీరు investigation చేసి నటువంటి స్కీములలో కడపజిల్లా చెయ్యేరును గురించి ఏదయినా స్కీము వున్నదా?

The Hon. Sri N. SANJEEVA REDDI — జిల్లా జిల్లాకు స్కీములున్నాయండి. ఇక తాలూకా, తాలూకాకు అడుగుతారు కాబోలు!

Sri P. SUNDARAYYA — వరద ప్రమాదాన్ని తగ్గించడానికి కొల్లేటి ముంపు నివారణకు చాల కాలంనుంచి ఉప్పుటేరును వెడల్పు చేసే స్కీము వున్నది. దానిని ఎందుకు recommend చేయలేదు?

The Hon. Sri N. SANJEEVA REDDI — ఇంకా కొన్ని స్కీములు కూడా వున్నాయి ఉప్పుటేరు, ఎర్రకాలువ investgation చేస్తున్నాం మొదటి సంవత్సరంలో 2 కోట్ల చిల్లర ఖర్చు పెట్టాము 2, 3 నెలలలో ఎర్రకాలువ, కొల్లేటి స్కీములు పంపిస్తాం.

Sri P. SUNDARAYYA — ఐతే బడ్జెటులో recommend చేసిన ఈ స్కీములను యీ సంవత్సరంలో ప్రారంభించడానికి వాటిక్రింద ఏమాత్రం token grant కూడా చూపించక పోవడానికి కారణం ఏమిటి?

The Hon. Sri N. SANJEEVA REDDI — చూపవలసిన అవసరం లేదు. Central Government వారి దగ్గరనుంచి loan assistance, interest free loan for five years వస్తే సులభంగా ఈ పనులకు గాను ఆ డబ్బు ఖర్చు పెట్టవచ్చు. ఆ రకంగా గడచిన సంవత్సరంలో చేశాము Assistance వస్తే వెంటనే ఈ స్కీములు అమలు చేయడానికి ఎలాంటి ఆక్షేపణ లేదు

Sri RAJA SAGI SURYANARAYANA RAJU — వరాహనది, తాండవనది స్కీము లున్నవి. మొన్న floods వల్ల చాల బాధ పడ్డాము ఇవి recommend చేయించారా, చేయించకపోతే recommend చేస్తారా?

The Hon. Sri N. SANJEEVA REDDI - చేయలేదు ఏలేరు, తాండవ, వరాహనదు లున్నాయి వాటికి floods అప్పుడప్పుడు వస్తూనే వుంటాయి తక్షణం రెడీగా వున్న స్కీములు పంపాము మిగిలినవి investigation చేస్తున్నారు. చేసి త్వరగా పూర్తిచేస్తాం

Sri A. KALESWARA RAO — అధ్యక్షా, బుడమేరు స్కీముకు ఎంత అంచనా వేశారు? నీటిపారుదల, మురుగునీరు నివారణకు గాను యీ సంవత్సరం ఎంతఖర్చు పెడతారు? రిజర్వాయరుక్రింద ఎన్ని వేల యెకరాలు సాగు అవుతున్నవి?

The Hon. Sri N. SANJEEVA REDDI .— Details యివ్వడం కష్టం Estimated is cost 1 crore 5 lakhs. 26 లక్షలు ఈ సంవత్సరానికి ఖర్చు. త్వరగా శాంక్షను వస్తే ఎక్కువ ఖర్చు పెడతాం శాంక్షను రావడం ఆలశ్యం అయితే, శాంక్షను రాకపోతే ప్రారంభించడం కష్టం కావచ్చు.

Sri Ch. S. R. V. P. MOORTY RAJU - కొల్లేరు ముంపు స్కీము ఇది వరకే investigation అయినదని చెప్పారు. దానికి ముందు priority యివ్వ డానికి సిద్ధంగా వున్నారా ?

The Hon. Sri N. SANJEEVA REDDI — ఈ కొల్లేరు ముంపు నివారణ స్కీము కొల్లేరు స్కీములో వస్తుంది. దానిని కూడా చేస్తాం.

Sri P. KODANDA RAMAYYA :— పోలవరం town లో గోదా వరికి ring bund ఏర్పాటు చేయవలసి వున్నది. ఆ bund ను ఏర్పాటు చేయ డానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

The Hon. Sri N. SANJEEVA REDDI :— అది యింకా investi-gate కాలేదు Report రాలేదు ఇలాంటివి చాలా వున్నాయి. కాని ఎంత సహాయం ఢిల్లీ ప్రభుత్వం యివ్వగలదో దానిపై ఆధారపడి వుంది. ఇప్పటికి 2 కోట్లకు సరిపోయిన స్కీములు కేంద్రప్రభుత్వానికి పంపాము శాంక్షను నిచ్చిన తరువాత పరీక్ష చేస్తాం.

Sri A. VENKATA RAMARAJU :— మీరు నియమించిన కమిటీ దృష్ట్యా Godavari flood precautions Committee పని చేస్తుందా ? లేక రద్దవుతుందా ?

The Hon. Sri N. SANJEEVA REDDI :—అది వేరు. ఇది వేరు. గోదా వరిలో floods వచ్చినప్పుడు గట్లు భద్రంగా ఉంచే విషయమై పరీక్షచేసి సలహా లిచ్చుటకు ఆ కమిటీ వేయబడింది వారు సలహాలు ఇచ్చారు నివేదిక పంపించారు. ఇప్పుడు నియమించిన కమిటీ వేరు. రాష్ట్రం మొత్తంమీద flood control-measures ను సూచించుటకు ఈ కమిటీ ఏర్పాటు చేయబడింది.

Sri P. SREERAMULU :— తుంగభద్రస్కీము investigations ఏ stage లో వున్నాయి ?

The Hon. Sri N. SANJEEVA REDDI :— Investigation చేసే పంపించాం అంటే ఏ stage లో వున్నదంటే ఏమిచేసేది దానికి?

Sri PRAGADA KOTAIAH :— అధ్యక్షా, తుంగభద్ర, కొల్లేరు ముంపులవల్ల గత సంవత్సరం దాదాపు లక్షఎకరాలకు నష్టంవచ్చింది అని యీ స్కీములను include చేశామన్నారు. ఇంతవరకు పని ప్రారంభంచేశారా ? ఆగి పోతే ఎంతవరకు ఆగిపోతాయి ?

The Hon Sri N. SANJEEVA REDDI .— 15 లక్షల రూపాయిల స్కీము ఇది. Recommend చేశాము ఏజవాబు రాకముందే పని ప్రారంభిస్తే తరువాత assistance యివ్వకపోవచ్చు, కాబట్టి వారి దగ్గరనుంచి reply కొరకు నిరీక్షించడం మంచిది.

Sri P. BAPAYYA :- తమ్మిలేరు కూడా recommend చేయడానికి యేమయినా ఆలోచన వున్నదా ?

The Hon. Sri N. SANJEEVA REDDI:—తప్పకుండా. ఎర్రకాలువ కొల్లేరుకు సంబంధించిన scheme ను కూడా ఆలోచిస్తున్నాం. Investigation జరుగుతున్నది.

Sri S BRAHMAYYA — బుడమేరు ప్రణాళిక కార్యక్రమం ఈ సంవత్సరం అమలులోకి వస్తుందని ఆశించవచ్చునాండి ?

The Hon Sri N SANJEEVA REDDI —దానినిగురించి నేను జ్యోతిషము చెప్పడానికి వీలులేదు కాని సాధారణ పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యుత్తరం వస్తే ప్రారంభించవచ్చు

Sri V VISWESWARA RAO — అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం ఫ్లడ్ కం 'లు బోర్డు క్రింద మనరాష్ట్రానికి డబ్బు కేటాయించలేదా ?

The Hon Sri N SANJEEVA REDDI — దేశం మొత్తంలో ఇంకా ఎన్నో స్కీములు తీసుకుంటు ఉన్నారు అక్కడ వేరేకమిటీ వేశారు. కొన్నివందల కోట్లు కేటాయింపు చేశారు ప్రత్యేకంగా రాష్ట్రి రాష్ట్రానికి ఇంత అనిలేదు స్కీమును బట్టి allot చేస్తారు

Subsidy to small scale cottage industries.

112—

* 81 Q.—Sri S. VEMAYYA Will the Hon. the Minister for Planning and Industries be pleased to state—

(a) whether the Union Government have granted any subsidy to the State Government to encourage small scale and cottage industries for the year 1954–55,

(b) if so, what are the industries to be encouraged; and

(c) the amount of subsidy allotted to this State, and

(d) the selected places for this purpose ?

The Hon. Sri K. VENKATA RAO —

(a).—Yes, Sir.

(b).—The industries to be encouraged are Glass Bangle and Bead, Coir, Kalamkari printing, Toy-making and Handlooms.

(c).—The Government of India sanctioned a grant of Rs. 6,17,255/-for the development of the industries mentioned in the answer to Clause (b).

(d).—The following are the places which have been selected for the development of the industries in Question:—

Name of the Industry.	Place Selected for the Development of the Industry.
(1) Glass Bangle and Bead Industry.	Simhachalam, Renigunta, and Gazulaguntur in Anantapur Dt.
(2) Coir Industry.	Razole, Baruva.
(3) Kalamkari Printing.	Masulipatam
(4) Toy making	Kondapalli.
(5) Handloom Industry.	The schemes are not confined to any area in particular but generally cover the entire State.

Sri S. VEMAYYA :— ఈ ఆరు లక్షల ఎనభై ఎనిమిది వేలు కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి సబ్సిడీ పూర్తిగా 1954–55 [illegible] ఖర్చు పెట్టబడిందా లేక ఏమైనా మిగిలిపోయిందా?

The Hon. Sri K. VENKATA RAO :— చాలా వరకు ఖర్చు పెట్టబడింది

Sri PRAGADA KOTAIAH — ఆలిండియా ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డుకు, ఇండియా ప్రభుత్వం ఇస్తూ ఉన్నటువంటి [illegible] లలో మనరాష్ట్రానికి గత రెండు సంవత్సరాలలో [illegible] ఏమైనా వచ్చిందా? వస్తే ఏ ఏ పరిశ్రమలు అభివృద్ధి చేశారు? గ్రామపరిశ్రమలను సహకారపద్ధతుల మీద అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం పూనుకొంటుందా?

The Hon. Sri K VENKATA RAO :— అన్ని వివరాలు ఇవ్వడానికి తగిన సంబంధము లేదు [illegible] చెప్పమంటే [illegible] మొదలు చేసినవి కొన్ని చెప్పుతున్నాను

Village oil industries	...	రు 40 వేలు అప్పు
		రు 2700 subsidy
Hand pounded rice	...	రు. 11500 subsidy
Bee-Keeping	...	రు 1000 subsidy
Village leather industry	...	రు. 20 వేలు అప్పు
		రు. 68 వేలు subsidy
Village pottery scheme	...	రు. 41800 subsidy
Match industry	...	రు. 60 వేలు subsidy
Six tanning demonstration parties	...	రు. 40,400

ఈ మధ్యనే, నిన్నో మొన్నో 25 స్కీములు శాంక్షను అయినాయి. వివరాలను వెంటనే చెప్పలేను కోటయ్యగారు వేరే ప్రశ్న అడిగితే చెప్పడానికి అభ్యంతరం లేదు

Sri S. VEMAYYA :— మంత్రిగారు ఈ ఆరు లక్షల ఎనభై ఎనిమిది వేల రూపాయలలో ఎంత ఖర్చు అయింది ఎంత మిగిలింది అని అడిగితే, చాలా వరకు ఖర్చు పెట్టామని చాలా వేగంగా జవాబు చెప్పారు ఎంత డబ్బు ఖర్చు కాకుండా మిగిలిపోయిందో, లేక lapse అయిందో ఆ మొత్తాన్ని దరిమిలా సంవత్సరంలో ఉపయోగించుకోడానికి అవకాశం ఉన్నదేమో తెలుసుకోవచ్చునా?

The Hon. Sri K. VENKATA RAO:— నేను ఈ శాఖను నిర్వహిస్తుండగా ఒక్క రూపాయకూడా lapse కాదు. పాతకాలందికూడ lapse కాకుండా చూస్తాను.

Sri P. RAMACHARLU:— అనంతపురంజిల్లా ధర్మవరం తాలూకాలో చాలా తరాలుగా పట్టుపరిశ్రమ వృద్ధిలో ఉండి, ఇటీవల క్షీణించిపోతున్నది. ఈ సంగతి తెలుసుకొని ఈ industry ని cottage industry లో చేర్చి, దానికి, ఏమైనా సహాయంచేయడానికి ప్రభుత్వం పూనుకొంటుందా ?

The Hon. Sri K. VENKATA RAO:— సెరికల్చరుకు వేరే ప్లాను ఉంది. ఇది చిన్న పరిశ్రమలలోనికి రాదు.

Sri A KALESWARA RAO:— అధ్యక్షా, తోళ్ళపరిశ్రమను గురించి ఏమిచేశారు ? ఇంతవరకు ఏమిచర్య పుచ్చుకొన్నారు ? ఎక్కడ ఎంతడబ్బు ఖర్చు పెట్టారు ?

The Hon. Sri K. VENKATA RAO — ఇప్పుడే మనవిచేశాను తోళ్ళపరిశ్రమకే ఎక్కువడబ్బు ఇచ్చినట్లు కనిపస్తున్నది, ఒక్క లెదర్ టానింగ్ ఇండస్ట్రీకే ఇండియా గవర్నమెంటు 47,400 రూపాయలు సబ్సిడీ ఇచ్చి కొన్ని సెంటర్లు సెలక్టుచేశారు అక్కడ కొన్ని ట్రెయినింగు డెమాన్‌స్ట్రేషన్ పార్టీస్, కొంతమంది చర్మకారకులను తయారుచేసి, వారికి కొంత పెట్టుబడి ఇచ్చి ఈ వృత్తి విద్యను ప్రోత్సహించేపర్పాటు జరుగుతుంది

Sri A. KALESWARA RAO — ఏ ఏ సెంటర్లు ఏర్పాటు చేశారో అక్కడ ఏమిపని జరుగుతున్నదో మంత్రిగారు తెలవిచ్చెదరా

The Hon. Sri K VENKATA RAO — అధమపక్షం బెజవాడకు 30 మైళ్ళ అవతల ఒకటి, రాయలసీమలో ఒకటి, తప్పక ఉంటాయి

Sri RAJA SAGI SURYANARAYANA RAJU — మా విశాఖ పట్టణం జిల్లా ఎలమంచిలి తాలూకా కొప్పాక గ్రామంలో లక్కసామానుల పరిశ్రమ ఉన్నది చాల సొగసుగా పనిచేస్తారు దానిని ఇపుడు బాగా అభివృద్ధిచేసి ఉన్నారు ఎగుమతులకు అవకాశములేక పారిశ్రామికులు చిక్కులుపడుతూ ఉన్నారు. ప్రభుత్వంవారు ఎగుమతులకు అవకాశం కలుగచేస్తారా ?

The Hon Sri K. VENKATA RAO — చాల అందమైన పరిశ్రమ ఏటికొప్పాకలో ఉందని తెలుసు అంత అందమైన ఆ ఊరివారి మెంబరుకూడా హావుసులో ఉన్నారు హిందుపూరు వగైరా ప్రదేశాలలో ఈ పరిశ్రమ ఇంత కంటె అందంగా జరుగుతూఉండడం నేను చూచాను. అందరికికూడా సహాయం చేస్తాము.

Sri S. BRAHMAYYA :— చరిత్ర ప్రసిద్ధికెక్కిన మా ఏలూరు పట్టణంలో తివాసి పరిశ్రమ ప్రపంచ ప్రసిద్ధిచెందినసంగతి మినిష్టరుగారికి తెలుసు అనుకొంటాను ఈ రోజున పరిశ్రమ పడిపోయి తినడానికి తిండిలేక కూలీలు అందరుకూడ చాల కష్టాలు అనుభవిస్తున్నారు ఆ పరిశ్రమను అభివృద్ధి చేయుటకు ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

The Hon. Sri K VENKATA RAO .— బెజవాడకు 30 మైళ్ళకు అవతల ఉన్నఊరు ఏలూరు అని వూరికే ఇదివరకు చెప్పాను తోళ్ళను గురించి వీండ్లకు కావలసివస్తే తివాసి పరిశ్రమకు కో—ఆపరేటివ్ సొసైటీ ఉంది. రేపు, మరొకసారి, గవర్నరుగారు ఎప్పుడైనా టీపార్టీకి పిలిచి నపుడు హానరబుల్ మెంబరు అక్కడికి వెళ్లితే, ఏలూరునుంచివచ్చిన అందమైన తివాసీలు (రు. 9000 ల ఖరీదైనవి) అక్కడ ఉన్నవి ఇంకా మిగిలిన చోట్ల పెట్టుతూ ఉన్నాము. ప్రభుత్వం ఇచ్చేటంత ప్రోత్సాహం మెంబరు కూడ ఇచ్చి వారిఇంటిలోను, ఊళ్లోను తివాసీలు వేయించుకుంటే మనదూరా సహాయానికి రానక్కరలేదు.

Sri PRAGADA KOTAIAH :— అధ్యక్షా, టానింగ్, తదితర గృహ పరిశ్రమలకు ట్రెయినింగు సెంటర్లు పెట్టుతున్నామని అంటున్నారు. ట్రెయినింగు సెంటరుతో పాటు ప్రొడక్షను సెంటర్లు ఏర్పాటుచేసి అక్కడ ఆర్టిసాన్లకు వృత్తి కల్పించే విషయమై కూడ ప్రభుత్వం పరిశీలిస్తుందా ?

The Hon. Sri K. VENKATA RAO:— ప్రొడక్షన్ సెంటర్లు ఇంకొన్ని స్కీముక్రిందికి వస్తాయి విశ్వేశ్వరయ్య స్కీము క్రింద కూడా ప్రయత్నం చేస్తూనే ఉన్నాము

Sri P KODANDA RAMAYYA — గిరిజనులలో ఉండే యానాది రెడ్లు అందరు చాపలు, తట్టలు, బుట్టలు అల్లుకోవడంవంటి పరిశ్రమలు చేస్తున్నారు. ప్రభుత్వం వారికి ఏమైనా తగుసహాయంచేసి అభివృద్ధిలోకి తీసుకొనివచ్చేటట్లు ఏర్పాటు చేస్తుందా ?

The Hon. Sri K VENKATA RAO :— మన ఏజన్సీలో చాల మంది రెడ్లు ఉన్నారని అనుకొన్నాను కొండలలో కూడా రెడ్లు ఉన్నారనే సంగతి నాకు తెలియదు వారికి కూడా సహాయంచేయవలెనని ఉన్నవారు చాల కృషిచేస్తున్నారు ట్రైబల్ స్కీముల క్రింద మనమిచ్చే గ్రాంటులకంటె వారికి ఎక్కువగ సహాయం జరుగుతున్నది

Sri V. KURMAYYA.— బెజవాడలో 7, 8 మాసాలక్రిందటలో, 17 తోళ్ళషాపులు మూసివేశారు. తర్వాత చర్మకారులు ప్రొడక్షన్ సెంటరు పెట్టుటకు చాలరోజులనుంచి అర్జీలు పెట్టుతూ ఉన్నారు వారివిషయమై కూడా బ్రహ్మయ్యగారు చాల కృషిచేస్తున్నారు ఆ అర్జీల విషయం ఏమైందో ప్రభుత్వం సెలవు ఇస్తుందా?

The Hon. Sri K. VENKATA RAO :— ఆ అర్జీలను విచారిస్తున్నాము ప్రస్తుతం వారు బ్రహ్మయ్యగారి ఆహ్వానాన్ని అంగీకరిస్తే మంచిది. ఏలూరులో ముందర వస్తుంది గనుక.

Sri M. RAJESWARA RAO.— చర్మపరిశ్రమ కోసం అని రు 47,400 సబ్సిడీని సెంట్రల్ గవర్నమెంటు ఇచ్చారని చెప్పారు. ఈ డబ్బును కేవలం డెమాన్‌స్ట్రేషన్ కోసం ఉపయోగించారా ? లేకపోతే కాటేజి ఇండస్ట్రీసు బేసిస్సు మీద పనిచేస్తున్నవారికి సహాయంచేశారా ?

The Hon. Sri K. VENKATA RAO :— ఇందులో నుంచి వచ్చిన గ్రాంటు ఇంకా ఖర్చు పెట్టాలి మెంబరు ఇచ్చిన సలహాలు ఇదివరకే రికార్డులో ఉన్నాయి

Sri B. APPA RAO :—అనకాపల్లి తాలూకాలో చెఱకుపిప్పి నుంచి కాగితపు పరిశ్రమను తయారు చేయడానికి ప్రభుత్వంవారిని కోరి ఉన్నాము. ఆ విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నదా ?

The Hon. Sri K. VENKATA RAO :— నిన్ననే ఈ విషయాన్ని గురించి స్టేటు ఇండస్ట్రీసు బోర్డులో చర్చ నడిచింది. అయితే ఈ చెఱకు పిప్పిని అక్కడ తయారుచేసే షుగరుకు వంటచెరుకు క్రింద వినియోగించు కుంటేనే తక్కువ ఖరీదులో పంచదార తయారు అవుతుందని, దానిని ఎక్కడో మరీ హెచ్చుగా ఉండేచోట తప్ప కాగితపు పరిశ్రమకు వినియోగించితే కష్ట మవుతుందని నిన్న నిపుణులందరు చెప్పారు, దానిమీద విచారణచేసి ఎక్కడైతే surplus ఉందో అక్కడ దానిని కాగితపు పరిశ్రమకు వినియోగించేటటువంటి ప్రయత్నం చేస్తాము.

Sri P. VENKATASUBBAYYA·— తిరుపతిలో కొయ్యబొమ్మ పరిశ్రమ చాల అభివృద్ధి పరచుటకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా ?

The Hon. Sri K. VENKATA RAO — అన్ని మూలల తలో కటి చెయ్యాలి. తిరుపతిలో అట్టలు తయారుచేసే పరిశ్రమను ప్రస్తుతం పెట్టుతూ ఉన్నాము.

Sri P. GUNNAYYA — అధ్యక్షా, ఇఛ్ఛాపురం, సోంపేట తాలూకాలలో కొబ్బెరపీచు చాల ఎక్కువగ వున్నది. ఈ ప్రాంతంలో ఈ పరిశ్రమను స్థాపించితే, ఆంధ్రదేశానికి అంతకు బాగా ఉంటుంది. దానికి ప్రభుత్వం ఏమైనా తగు చర్య తీసుకొంటుందా ?

The Hon. Sri K. VENKATA RAO ·— గున్నయ్యగారు ఎప్పుడైనా అమలాపురం వచ్చారా అని అడుగుతున్నాను వారి తీరాన్న ఉన్నదాని కంటె మా వూళ్లో పదిరెట్లు, ఇంకా ఎక్కువగా కొబ్బరితోటలు ఉన్నాయి 62 వేల ఎకరముల కొబ్బరితోటలు ఉన్నాయి బారువ కొబ్బరిపీచు పరిశ్రమకు ముఖ్యమైన ప్రదేశము అందుచేత ఈ పరిశ్రమను అక్కడ పెట్టుతూ ఉన్నాము. ఆ ప్రక్కన ఉన్నవారు అక్కడికి వెళ్లవచ్చును

Sri P. PARTHASARATHI — అధ్యక్షా, రాజంపేట తాలూకాలో పండ్ల పరిశ్రమ చాలగొప్పది కనుక దానికి canning ఏమైనా ప్రభుత్వంవారు ఏర్పాటుచేస్తారా ?

The Hon Sri K. VENKATA RAO .— అది cottage industry కాదు.

Loans under the State-aid to Industries Act

113—

* 392 Q.—Sri P. RANGA REDDI Will the Hon. the Minister for Planning and Industries be pleased to state—

(a) how many industrial concerns have been granted loans under the State-aid to Industries Act during the year 1954-55, and

(b) the names of those concerns and the amounts granted in each case ?

The Hon. Sri K VENKATA RAO :—

(a) Three industrial concerns have been granted loans under the State aid to Industries Act during the year 1954-55.

(b) The names of the concerns are

(i) M/S Sree The Bezawada Metal and Steel Industries Ltd., Vijayawada. Rs. 37,500/-

(ii) The Gauri Automobile and Engineering Works Anantapur. Rs. 31,000/-

(iii) M/S Sree Choday Apparao, Engineering Works, Kakinada. Rs. 48,000/-

Sri P. RANGA REDDI :— ఇప్పుడు చెప్పినటువంటి ఈ ముగ్గురు మాత్రమే ఈ aid కోరారా ? లేక అంతకంటె ఎక్కువమంది aid కోరారా ? 1954–55వ సంవత్సరంలో ప్రత్యేకంగా ఇంత మొత్తాన్ని ఈ Industries Aid Act క్రింద ఇవ్వాలని బడ్జెటు allotment ఏమైనా ఉన్నదా ? ఉంటే, పూర్తి మొత్తాన్ని ఇవ్వడం జరిగిందా ?

The Hon. Sri K. VENKATA RAO:— పూర్తి మొత్తాన్ని అందరికి ఇష్టంవచ్చినట్లు పంచిపెట్టడానికి వీలులేదు. దానికి కొన్ని నియమాలు ఉన్నాయి, application form ఉన్నది. తరువాత దానికి గవర్నమెంటు నామినేషను లేటు వంటిది ఒక ప్రత్యేకబోర్డు ఉన్నది దానికి ఇద్దరు సభ్యులను మీరు ఎన్నుకోవలసి యుంటుంది. ఆ బోర్డు నిర్ణయాలప్రకారం aid ఇవ్వడం జరుగుతుంది. గత సంవత్సరం allot చేసిన మొత్తమును పూర్తిగా ఖర్చుపెట్టినట్లు కన్పించదు.

Sri PRAGADA KOTAYYA:— అధ్యక్షా, ఈ అప్పులు ఇచ్చేటప్పుడు, ఆ సంస్థలయొక్క ఆర్థికస్తోమతును మాత్రమే చూచి ఇస్తున్నారా ? లేక ఆ సంస్థ లలో ఎంతమంది కూలీలు పనిచేస్తున్నారనేది ప్రధానంగా దృష్టిలోపెట్టుకొని ఇస్తున్నారా ?

The Hon. Sri K. VENKATA RAO :— ఎక్కువ మంది కూలిలకు పనిచూపే విధానాన్ని మన నూతన సిద్ధాంతాన్ని అమలు పరచడంలో పెడు తున్నాము. దేశంలో ఉండే గృహ పరిశ్రమలకు, చిన్న పరిశ్రమలకు ప్రత్యేకంగా ప్రోత్సాహం ఇవ్వడానికి కారణం అదే. అందువల్ల అప్పులు ఇవ్వడంలో అది ప్రధాన భాగంగా ఏర్పడుతుంది.

Sri PILLALAMARRI VENKATESWARLU:— ఈ అప్పులకోసం ఇచ్చిన వారి నుంచే దరఖాస్తులు వచ్చాయా ? లేక ఇంకెవరి దగ్గర నుంచి అయినా వచ్చాయా ? అయితే వాటిని నిరాకరించడం జరిగిందా ?

The Hon. Sri K. VENKATA RAO :—కొన్నిమాత్రం నిరాకరించారు కొన్ని ఇంకా విచారణలో ఉన్నాయి. కనుక మన సభ్యులందరు కలసి ఆ బోర్డుకు సభ్యులను ఎన్నుకొంటె, అవి త్వరగా dispose చేయడానికి వీలు అవుతుంది

Sri PILLALAMARRI VENKATESWARLU :— నిరాకరించి నం దుకు కారణమేమని నాప్రశ్న.

The Hon. Sri K. VENKATA RAO :—ఎవరికి నిరాకరించారోచెప్పితే, చెప్పుతాను లేకపోతే దీని ప్రసక్తిరాదు, ఇక్కడ Answer రాదు.

Sri PILLALAMARRI VENKATESWARLU:—అది నేను అక్కడ కూర్చొనుంటే చెప్పేవాణ్ణి ఇప్పుడు అక్కడ మంత్రిగారు కూర్చున్నారు కాబట్టి, ఎవరికి నిరాకరించారో వారే చెప్పితే బాగుంటుంది

The Hon. Sri K. VENKATA RAO:—వారు ఇక్కడకువచ్చే ఆస్కారం చాలా సంవత్సరములవరకు ఏర్పడునట్లులేదు. తరువాత మంత్రిగారు అందులో సభ్యుడుకాదని చెప్పాను. ఈ State Industries Board ఇతరులతో ఏర్పడింది. గవర్నమెంటువారి ప్రసక్తిలేకుండా అప్పులు ఇచ్చేటటువంటిదిగా ఈ State Industries Board ఏర్పడింది.

Mr SPEAKER — No more supplementaries

Reservation of seats in colleges for students of Backward Classes.

114—

*703 Q —SRI P GOPALAKRISHNA REDDI (Put by Sri P. RANGA REDDI) Will the Hon. the Chief Minister be pleased to state—

(a) the percentage of reservations for students of Backward Classes in the professional colleges, and

(b) whether there is any such reservation in Arts and Science Colleges ?

The Hon Sri B GOPALA REDDI

(a) and (b) – Twenty five percent of the seats are reserved for the students of the Backward Classes both in the professional and Arts and Science Colleges

Dogs for investigation purposes.

115—

*693 Q—SRI P. GOPALAKRISHNA REDDI (Put by Sri P. RANGA REDDI). Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) the number of dogs maintained by Police Department for investigation purposes in the State, and

(b) the amount of expenditure incurred by the Government on each dog per year?

The Hon Sri N SANJEEVA REDDI —

(a) No dogs are maintained in the Police Department in this State.

(b) Does not arise.

Sri BIAPPA REDDI — అపరాధ పరిశోధనకు పోలీసు శాఖవారు ఆధునిక పద్ధతులుగాని, పరికరాలుగాని, శాస్త్రవిజ్ఞానాన్నిగాని, ఇతరత్రా ఉపయోగిస్తారా, లేకపోతే రాణి విక్టోరియా కాలమునాటి లాటీ విధానాన్నే ఇప్పటికీ కూడ పాటిస్తున్నారా ?

The Hon Sri N. SANJEEVA REDDI — చాలా ఆధునిక పద్ధతులయితే చాలా ఖర్చు అవుతుంది ఇప్పుడు చెప్పుకోదగ్గ serious crimes ఏమీ లేవు. అందువల్ల ఇప్పుడు అంత ఖర్చుపెట్టుకో లేమని మామూలు పద్ధతిలోనే రాజ్యాంగాన్ని నడుపుతున్నాము.

Sri K. V. S PADMANABHA RAJU.— అధ్యక్షా, ఈనాడు ప్రభుత్వము తలపెట్టిన జాతీయవిస్తరణ ప్రణాళికలుగాని, planning గాని, ఈకార్యక్రమమంతయు జిల్లాలలో administration జరుపుతున్నటువంటి వారిమీద ఆధారపడియున్నది ఇప్పుడు జిల్లాలలో పరిపాలన ఏవిధంగా ఉన్నది అనేటటువంటిది మనం ప్రప్రథమంగా తెలుసుకోవలసి యున్నది. గత 40, 50 సంవత్సరముల క్రిందట ఆ సామ్రాజ్యవాదుల పరిపాలన ఏవిధంగా అయితే ఉన్నదో, అదేవిధముగా ఈనాడుకూడ జిల్లాపరిపాలన జరుగుతున్నది కనుక ప్రభుత్వంవారు వెంటనే ఈపరిపాలనలో ఉన్నటువంటి లోపాలను సవరించుటకు ఒకనూతనమైన విధానాన్ని అనుసరించవలసిన అవసరం ఉన్నది లేక పూర్వపు విధానంలోనే, ఇప్పుడుకూడ పరిపాలన జరిపిస్తామనే ఉద్దేశ్యం ఉంటే, ఈవేళ ఇటువంటి జాతీయ విస్తరణ ప్రణాళికలలో ప్రజలయొక్క సహకారము తీసుకోడానికి వీలులేదు. అవి సఫలమవుతాయని నాకు ఏమాత్రము నమ్మకంలేదు జిల్లా పరిపాలనలో ఈవేళ ఎంతమంది ఎంత తక్కువ జీతాలు పుచ్చుకొంటున్నారో సుందరయ్యగారు ఆలెక్కలు మనముందు పెట్టారు. గ్రామమునసబు, కరణములు 10, 13, 15, 17 రూపాయలు జీతము తీసుకొంటున్నారంటె, వారు ఏవిధముగా కాలక్షేపం చేయగలరో, ఏవిధంగా ఈ పరిపాలనలో sincere గా సేవచేయగలరో ఊహించుకో వచ్చును ఈ పరిస్థితులలో ప్రభుత్వ పరిపాలన ఏవిధముగ నుండగలదో ప్రతివారు అర్థంచేసుకోవలసిన అవసరం ఉన్నది Practical side లో చూచినట్లైతే, ఎవరు ఏ అర్జీ వ్రాసుకొన్నా, దేన్ని గురించి వ్రాసుకొన్నా, ప్రతిదీ ఈ petty గ్రామ మునసబుమీద ఆధారపడి ఉంటుంది. వారు చేసేటటువంటి పనులు మనరాష్ట్రాన్ని చాలా ప్రమాద పరిస్థితికి తీసుకొని వస్తున్నవి ఈనాడున్నటువంటి కలెక్టరు, R. D. O, తాశీల్దారు, ఏవిధంగా ప్రవర్తిస్తున్నారో చూస్తే, పూర్వము ఉన్న విధానములో ఏమాత్రము మార్పులేదని స్పష్టంగాతెలుస్తుంది. వారు ప్రభుత్వానికి ప్రజలకు మధ్యన ఉన్నారు. గనుక తమ విధులను తెలుసుకొని ప్రవర్తిస్తున్నారా అంటే లేదు అని మనవిచేస్తున్నాను. ఇది సభ్యులందరికి తెలిసినటువంటి విషయమే ఈ పరిపాలన బాగుపడేందుకు మహాత్మగాంధీగారు ఒక విషయం చెప్పారు. ఆ సిద్ధాంతం మీముందున్నటువంటి cut motions లో కూడ ఉన్నది. అందులో కలెక్టర్లను abolish చేసి

జిల్లా పరిపాలనంతా కూడ ప్రజలచే ఎన్నుకోబడినటువంటి ప్రజాప్రతినిధులచేతనే జరుపబడవలెనని యున్నది ఈవేళ జిల్లాబోర్డు వున్నది ఇప్పుడు Special Officers ను పెట్టారనుకోండి. ప్రజలచే ఎన్నుకోబడినవారు జిల్లా పరిపాలన నిర్వహించాలి అటువంటి బోర్డుకు Collector జనరల్ సెక్రటరీగా మాత్రమే ఉండాలి అంతేగాని ఇప్పుడున్న కలెక్టర్లు, R D. O's, తాసీల్దార్లతో మన దేశాన్ని అభివృద్ధికి తీసుకరాలేమని ముఖ్యంగా మనవిచేస్తున్నాను. ఈవేళ ప్రభుత్వము ప్రజలకు ఎన్నోవిధాలుగా సహాయం చేయాలని ప్రయత్నిస్తున్నది కాని, ఇటువంటి పరిపాలనావిధానం ఉంటేంతవరకు ప్రజలుగాని, దేశముగాని బాగుపడదు అని మనవిచేస్తున్నాను. ఈ సందర్భంలో ఒక ఉదాహరణ చెప్పుతున్నాను ఈవేళ ప్రభుత్వము కొన్ని లక్షలవరకు agricultural loans ఇస్తున్నారు కాని ఈ loans ఏవిధంగా ఇస్తున్నారు, ఎవరెవరికి ఎలా అందుతున్నాయి, దానివల్ల రైతులు ఎంతసహాయం పొందుతున్నారు అనేటటువంటిది సభ్యులందరికి తెలిసిన విషయమే. కనుక నిజంగా పరిపాలనలో ప్రజలకు న్యాయం జరగాలంటే ప్రజాప్రతినిధులే ఉండాలి అప్పుడే న్యాయము జరుగుతుంది. ఒకవేళ ఎవరైనా ఏదైనా అన్యాయముచేసి వున్నా అన్యాయం చేస్తే ఆ ప్రతినిధి దిగిపోవలసివస్తుంది. ఆ విధముగా చేయుట ప్రజల చేతులలో ఉన్నది. కాని ఈనాడు జిల్లాపరిపాలనలో ఏమైనా లోపాలు జరిగినవంటే, కలెక్టర్లను ఎవరు శిక్షించగలరు? ఈ I. C. S. ఆఫీసర్లను ఏమైనా చేయవలసి వుంటే కేంద్ర ప్రభుత్వమే చేయవలెనుగాని మనం ఏమిచేయుటకు వీలులేదని మన ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారు చెప్పారు. అందుచేతనే, వారికి ఎలాటిభయము లేకుండా ఉన్నది. కనుకనే మనకు decentralization of power కావాలి. అదివచ్చినప్పుడే, ఈ పరిపాలన ప్రజల ఆదేశానుసారంగాను, సక్రమంగాను, న్యాయంగాను జరుగగలదు. ఈ వేళ పంచవర్ష ప్రణాళికను తీసుకువచ్చి ఈ నాన్ గజిటెడ్ ఆఫీసర్లకు అప్పచెప్పితే, వారు దీనిని ప్రజలకు ఎంతవరకు సక్రమముగా ఇప్పగలరు? వారు ఆ responsibility లేదు అని బాధ పడుతున్నాను. ఈ ప్రణాళికలు సక్రమముగా, జయప్రదంగా అమలు జరగాలంటే, మనకు decentralization of power కావలసియుంటుంది మహాత్మగాంధిగారు, Village Panchayat అనేది fourth pillar of the State అని చెప్పారు. రాష్ట్రము బాగుపడాలంటే, village, తాలూకా, జిల్లా, provincial ఈ నాలుగు తరగతుల administration, ప్రజా ప్రతినిధులతోనే జరగాలి. ఈనాడు తాలూకాలో ఉన్నటువంటి clerks, inspectors వంటివారికి, 60, 70 రూపాయలు ఇస్తున్నారంటే, వీరు తాలూకా headquarters లో ఏ విధంగా కాపురము చేయగలరు, ఏ విధంగా సేవ చేయగలరు, వారి సంసారాన్ని పోషించుటకు ఏ విధంగా earn చేస్తున్నారు? అనేవి అందరికి తెలిసినదే. కనుకనే ఈ పరిపాలనలో లోపాలున్నాయి. N G. Os అభివృద్ధికి ప్రభుత్వము ఈ రోజు వరకు ఏమైనాచేసిందా అంటే ఏమీ లేదు. అటువంటప్పుడు లోపాలు ఉండక తప్పదు. కనుకనే, ప్రజలచే ఎన్నుకోబడినటువంటి వారి చేతనే ఈ జిల్లా పరిపాలన జరిగి, ఈ కలెక్టర్లు వారికి General Secretaries గా మాత్రమే ఉన్నప్పుడే, ఈ లోపాలు పోయి పరిపాలన సక్రమంగాను న్యాయంగాను జరుగుతుంది. అవిధంగా దేశము అభివృద్ధి చెందుటకు అవకాశమున్నది కనుక ఇటువంటి విధానాన్ని స్థాపించుటకు ప్రభుత్వం కృషిచేయవలెనని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

*Sri VAVILALA GOPALAKRISHNAYYA:—అధ్యక్షా, మనం ఇప్పుడు నూతన పరిణామంలో planningను అమలు పరచే విధానాన్ని ఆలోచిస్తున్నాము దానికి economists అందరు కలసి ఒక మాట చెప్పారు, "Planning does not mean merely a programme of large investment when the object is not merely an increase in the output but also the creation of a socialistic pattern of society" అందుకోసం "It is only when there is a firm legislative and administrative base that it is possible to think in terms of doubling the rate of progress in the second plan period, of increasing the capital, of raising the levels of living and providing machinery for accelerated development in the future" కనుక, ఈనాడు ఉన్నటువంటి పరిపాలనా విధానంతోటి, ప్రభుత్వాన్ని మనం ముందుకు తోసుకుపోగలమా, ఈ planning ను అమలు పరచగలమా అనేది ప్రధానంగా ఆలోచించవలసి యున్నది. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి వివిధ Departments ఏవిధంగా ఉన్నాయంటే, ఒక Departmentకు ఇంకో Departmentకు, ఒకొటి కొకటి సంబంధం లేకుండా ఉన్నాయి ఉదాహరణకు అప్పులుఇచ్చే విషయం తీసుకొంటే, డిప్యూటి కలెక్టర్లు కొన్ని అప్పులు ఇస్తారు తాశీల్దారు కొన్ని అప్పులు ఇస్తాడు, తరువాత Agriculture Department కొన్ని అప్పులు ఇస్తున్నారు ఎవరేమి ఇచ్చేది ఇంకో Department కు తెలియదు ఒకరి దగ్గరకుపోతే ఇంకోరిదగ్గరకు పొమ్మంటారు. ఈవిధంగా చిన్న చిన్న విషయాలలోకూడ ఇలాటి చిక్కులు ఉన్నాయి. Departments ఏమో రోజురోజుకు పెరుగుతున్నాయి ఇటువంటి పరిపాలనా విధానంలో planning అనేది అమలు జరుపాలంటే ఏమాత్రం సాధ్యపడదు ఈనాడు Planning Committees ఉన్నాయి జిల్లాపరిపాలన తెలుగులో జరగడం చాల అవసరం అటువంటప్పుడు ఈ Planning Committees లో జల్లా కలెక్టర్లు ఇంగ్లీషులో మాట్లాడు తున్నారు శాసనసభ్యులుగాని, ఇతర సభ్యులుగాని వారితో ఏదైన చెప్పవలసి ఉంటే, ఇంగ్లీషులోనే చెప్పవలసి యుంటుంది చాలామందికి ఇంగ్లీషు తెలియదు తెలుగులోచెప్పితే, కలెక్టరు నాకుతెలీదు పొమ్మంటారు ప్రజలచేత నిర్వహింపబడవలసి నటువంటి ఈ planning విషయంలో, కలెక్టర్లను కూర్చోపెట్టడం సరికాదు ఈ కార్యక్రమమంతా ప్రజా ప్రతినిధులచేతనే జరగాలి అప్పుడే ఇవి జయప్రదంగా అమలుజరుగ గలవు. ఇప్పుడు జిల్లాబోర్డు ఉన్నదనుకోండి, ఎప్పుడైతే ఈ Planning Schemes, National Extension Schemes అమలు జరుపగలరో, అప్పుడే, వివిధశాఖలన్నీ అనగా రోడ్లు, విద్య, development మొదలగునవన్నీ కూడ వీరి చేతిలో ఉంటాయి అప్పుడే ఈజిల్లా పరిపాలనంతా సక్రమంగా నడువగలదు ఈ కార్యక్రమాలు అన్నికూడ ఈవిధంగా ప్రజాప్రతినిధులు చేసుకొనే అవకాశం కలుగజేయాలి అప్పుడే జిల్లాపరిపాలన బాగుపడుతుందిగాని మరోవిధంగా కాదని చెప్పుచున్నాను

ఆతరువాత Community Projectsవున్నవి ఈ Community Projects వల్ల development వచ్చేటప్పటికల్లా జిల్లాబోర్డులు ఖాళీ అయిపోతున్నవి. Minor Irrigation Department తో యిక పని లేదు. ఆతరువాత చిన్నచిన్న పద్ధతు

లతో development చేసేవి, G. M. F. వంటివన్నీ, గూడా పనిలేకుండా పోతున్నవి. ఈనాటివరకు వుండే మామూలు పరిపాలనలో మార్పుచేస్తున్నప్పుడు, అసలు జిల్లాపరిపాలన మార్చేవిధం లేకుండా అంతా యింగ్లీషువారి పద్ధతిలో అంటే పాతపద్ధతిలో జరుగుతున్నా ? ఏదైనా ఒకఉత్తరము ఎవరికైనా వస్తే అది యింగ్లీషులో వుంటె అది యేమిటో తెలియకుండా వుండిపోతున్నది. తనకు ఏదోభూమికి ఆర్డరువచ్చిందని, దానిని దాచిపెట్టుకుంటాడు దానికి అందులో ఏమివున్నదంటే, నీవు ఫలానారోజుకు కలెక్టరువద్ద హాజరు కావలసిందని వుంటుంది. ఆవుత్తరములోని విషయాలు తెలియకపోవటమువల్ల, అది దాచిపెట్టుకున్న కారణంగా, అందులోవున్న గడువుతేదీ కాస్తా వెళ్ళిపోయి వుంటుంది. అది ఎవరిచేత చదివించుకోవటానికి గూడా తెలియకుండావుండే పరిస్థితులు వున్నాయి. కాబట్టి పరిపాలన పాతపద్ధతిలో ఉన్నందువల్ల ప్రజలకు ఎవరికి పది ఏమి చేయటానికినీ తెలియనిపరిస్థితులు వుండడం జరుగుతున్నది. మనము యిప్పుడు రాష్ట్రం సంపాదించుకున్నాము అందువల్ల జిల్లాపరిపాలన క్రిందనుంచి పైదాకా తెలుగులో అమలు జరిగేటట్లు మార్చాలని అంటున్నాము. పరిపాలనావిధానము సక్రమంగా జరగాలంటే అది కొత్తపద్ధతిలోనూ, అంతా తెలుగులోనూ జరగనిదే, Planning మాత్రం అమలుజరగటానికి వీలులేదు. మనం ఎంత target పెట్టుకున్నా, అది జరగటానికి మనం ఎంతప్రయత్నం చేసినప్పటికీనీ, అదివిఫలమే అవుతుంది. అందువల్ల మనము యిప్పుడు యేమిచేయాలి అనేది ప్రశ్న. ఈనాడు జిల్లాబోర్డు administration, జిల్లాపరిపాలన, యీరెండింటినిన్నీ సమన్వయపరచి, జిల్లాపరిపాలనా విధానాలను councils ద్వారా నడపవలసిన అవసరం వున్నదని ప్రధానంగా మనవిచేస్తున్నాను.

ఇకపోతే ఉద్యోగస్థులవిషయం ఆలోచించాలి. జిల్లా పరిపాలన ఏవిధంగా జరగాలి అంటే, సరాసరి వయోజన ఎన్నికలలో ప్రతి జిల్లాకు, జిల్లాబోర్డులనునియమించాలి. వాటిని జిల్లా కౌన్సిల్సు అని పేరుపెట్టాలి. పోలీసుశాఖపైన, రెవిన్యూ శాఖపైన, యితర శాఖలపైన జిల్లాపరిపాలనలో వీటికి అధికారం యివ్వాలి. ఇప్పుడువున్న జిల్లా కలెక్టరు యీ కౌన్సిల్సుకు కార్యనిర్వాహణ కార్యదర్శిగా వుండాలి. కాని ఆయనమాత్రం అధికారిగా యేమాత్రం వుండటానికి వీలులేదు. ఇవ్వాళ గోపాలరెడ్డిగారు చెప్పిన యిబ్బందికూడా తీరిపోతుందని నా నమ్మకం. ఈనాడు యీ కలెక్టర్లను మనము పంపివేయటానికి మన చేతులలో అధికారం లేదు. కాని ఆయనకు ఏ అధికారము యివ్వాలనేది అది మన చేతులలోనే వున్నది. ఆయన కార్యదర్శిగావుండి వ్యవహారం నడిపితే, జిల్లా కలెక్టరు పదవికి ఏ చిక్కులు అడ్డమురావు, రాష్ట్రం అడ్డంరాదు ఇప్పుడువున్న statutory rules ఏమీ అడ్డము రావు. ఆవిధంగాచేస్తే వారికి మనకు సమన్వయ మవుతుంది. అందుకోసమే evaluation report లో కూడా ' యీ Community Projects ను గురించి చాలా ఖచ్చితముగా వ్రాశారు. అందులోకూడా జిల్లా కలెక్టరుకు, పూర్వంవున్న విధులు పనికిరావు అని వ్రాశారంటే, ఈ నాడువచ్చే కమ్యూనిటీ ప్రాజెక్టులు నేషనల్ యక్స్టెన్షన్ స్కీములు అన్నిటిని ఎవరిచేతికి యిస్తున్నామో ఆలోచించండి? రెవిన్యూడిపార్టుమెంటుకు యిస్తున్నారు. ఇది పనికిరాదని Evaluation report తేల్చిచెప్పింది. ద్వితీయపంచవర్షప్రణాళిక గ్రామ, తాలూకాస్థాయిలో అంతాగూడా ఎవరుచేశారని అంటే, రెవిన్యూడిపార్టుమెంటేనని అంటున్నాను. పాపం ! వారికి పాతపద్ధతులలోనే పనిచేస్తారుకాని, యింకొక కొత్తపద్ధతి ఎట్లా తెలుస్తుంది ? అధి

వృద్ధిగా చేయడం అనేది వారికి చేతకాదు. చేతకాదని నేను చెప్పడం లేదు. ఈ ప్రాజెక్టుల development మీద కేంద్ర ప్రభుత్వము definite గా వ్రాసిన Evaluation Report లో చూస్తే యీ కార్యక్రమము రెవిన్యూ డిపార్టుమెంటుకు చోటువుంటే, అభివృద్ధికిరాదు, అని ఖచ్చితముగా వ్రాయబడ్డది. అందువల్ల పరిపాలన అంతా ఎవరిద్వారా జరుగుతున్నదంటే, రెవిన్యూ డిపార్టుమెంటుద్వారానే జరుగుతున్నది. ఇవ్వాళ యీ subject కూడా, అసలు రెవిన్యూ డిపార్టుమెంటుకు సంబంధించి, రెవిన్యూమంత్రిగారి ఆధీనంలోవున్న డిపార్టుమెంటు వరకే, చర్చ జరుగుచున్నది. Development కు మనం plans కావాలని కోరుతున్నప్పుడు, అది అమలుజరిగేటప్పుడు మాత్రం plan లేదు. దానికి కారణమేమిటంటే, National Extension Service Schemes క్రింద కొంత యిస్తాం, Local Development Schemes క్రింద కొంతడబ్బు యిస్తాం, Womens Welfare క్రింద కొంత యిస్తాం, Red-cross క్రింద కొంత యిస్తాం అని చెబుతూన్నప్పుడు, యివన్నీ కూడా యిస్తే, ఎవరైనా ఓపికవున్న తెలివిగలవారు వుంటే, అన్నీ కూడా ఒకే గ్రామంలో సంపాదించుకోవచ్చు. తక్కిన గ్రామాలకు ఏమీ లేకుండా పోవచ్చు. కావాలంటే నేను ఆ గ్రామాల పేర్లు యిస్తాను. నాకు ఆ గ్రామాలమీద కోపములేదు. అయితే ఆ గ్రామాల పేర్లు నేను యిప్పుడు చెప్పదలచుకోలేదు. అందువల్ల యీ planning సక్రమంగా జరగాలంటే ఒక district level లో వున్న విధానం అంతా చర్చజేసి పనులు సక్రమంగా జరిగేటట్లు చూడాలి అసలు యీపని జరగటానికి వచ్చేటప్పటికల్లా తాలూకా ఆఫీసులన్నీ తీసివేస్తారనిగూడా వింటున్నాము యీ పరిపాలన అంతాగూడా యీ National Extension Schemes ద్వారా నడపాలని Centre level లో ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. ఇప్పుడు తాలూకా ఆఫీసులు పోయేటట్లయితే, పోనియ్యండి దిగులుపడనక్కరలేదు. కాని వీటిని అమలుపరచవలసిన విధానంలో మాత్రం మార్పుచేయాలి

ఇప్పుడు శిస్తు విధానం ఎట్లావుందంటే rigorous గా ప్రజలను బాధపెట్టి వసూలు చేసేటట్లుగా వున్నదేకాని, శిస్తుమాత్రం, వారంతటవారు స్వయముగావచ్చి, యిచ్చే పద్ధతి యేమీలేదు. జాయింటు పట్టాలు పర్మిటుతో రైతు తికమక మవుతాడు ఎవరెంతయివ్వాలో వారికే తెలియదు ప్రభుత్వందగ్గరకు వచ్చేటప్పటికి కొన్ని చిక్కులు, ప్రభుత్వం వసూలు చేసేటప్పుడు మరికొన్ని చిక్కులు వుంటూన్నవి సేల్సుటాక్సు వసూలులో మరింత అగాధంగావుంది. అందువల్ల ప్రభుత్వానికి finance సరిగారాదంటే, ఎట్లావస్తుంది? దీనిలో బహుశః Commercial Tax Officers విషయం రాదేమో అదొక పెద్దకథ

అందువల్ల మనం యీ జిల్లాపరిపాలన అంతా జయప్రదంగా ప్లానింగు పరిణామాల అభివృద్ధికి అనుకూలంగా చేసుకుంటే, ముందు యిప్పుడు ప్రబలంగా వుంటున్న లంచగొండి తనమును పోగొట్టాలి. లంచగొండితనము ఎంత ప్రబలంగా వున్నదో మనకందరికి తెలుసు. జిల్లాకలెక్టరుకు సర్వాధికారం యిచ్చేటప్పటికల్లా ఆయన వచ్చి అక్కడ కూర్చుంటాడు. జిల్లాలో జరిగే ధంతా

తెలుసుకునేలోపుగా ఆయన బహుశః transfer అవుతాడు. ఇక ఆయన క్రిందవున్న Departmental heads (ఉద్యోగిస్థులు) ఎక్కడైనా వుంటారో, వారు అలాంటి అలవాటులోనే వస్తూవుంటారు. ఉదాహరణకు కొన్ని చోట్ల మీదృష్టికి తెసుకొనిరావలసియున్నది మన అసెంబ్లీ మెంబర్లలో ... ఐక్యము కలుగజేసుకొని వారు చెప్పినట్లుగా judgments వ్రాయిస్తున్నట్లుగా చేయించుకున్న వ్యవహారాలు కొన్ని వున్నవి. ... బంధుప్రీతి పోవాలి. లంచ గొండితనంలో యిదొక భాగంగా చెప్పదలచాను. ... జరగ టానికి కారణమేమి అంటే, official bureaucracy ... వున్నది. ఈ బంధుప్రీతి, ఆ వర్గంపై ప్రీతిమీద మనము question చేయటానికి వీలులేని పరిస్థితులున్నప్పుడు, యిది చాలా దౌర్భాగ్యం, అనిపించుకుంటుంది. ... అధికారులు ధారితీస్తుంది. ... శాసనసభ్యులు day-to-day administration లో పాల్గొనకూడదు, అని అనుకున్నాము. చాలా సంతోషము. ... ఎవ్వరూ కూడా day-to-day administration లో పాల్గొ... policies decide చేయటానికి జిల్లా పరిపాలనా విధానం గురించి ... పెట్టినట్లైతే చాలా బాగావుంటుంది. ఈరోజున ... కానందున ... మెంటువద్దకు రావాల్సిఉన్నది గవర్నమెంటు ... వస్తుందో రాదో తెలియదు. గనుక చిన్నచిన్న విషయాలనుగురించి ... అవకాశంలేదు, చెప్పే అవకాశం లేదు అందువల్ల ముఖ్యము పరిపాలనలో వచ్చే చిక్కులవల్ల యేమీ పనులు జరుగకుండా అనేక బాధలు ... అందువల్ల జిల్లా పరిపాలనలో చాలా విధానములు మార్చాలని ... ఇవన్నీ త్వరలో చేయాల్సివున్నది. విధానం మార్చాలంటే, జిల్లాలను units గా చేయాలి తాలూకాలకు మాత్రం యిప్పుడువున్న అధికారాలను మాత్రమే వుంచాలి. రేపు National Extension Schemes వస్తే నా ... అభ్యంతరములేదు. కాని ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధులకుమాత్రం, రాష్ట్రానికి, జిల్లాకు, మొత్తము ఉన్నటువంటి subjects ను divide చేసి, పంచాయితీలకు కొన్ని హక్కులు, జిల్లాలబోర్డుకు కొన్ని హక్కులు, రాష్ట్ర శాసనసభకు కొన్ని హక్కులు, కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్రాలకు మధ్య విభజన వున్నట్లు విభజించి, పరిపాలనను జిల్లా బోర్డులు, జిల్లా కౌన్సిల్సు నిర్వహించాలి అప్పుడే చిన్నచిన్న విషయాలు రాష్ట్ర స్థాయి వరకూ రాకుండాపోతాయి. అవి జిల్లాలలో శాసనసభ మాదిరిగా వ్యవహారం చేయటానికి వీలవుతుంది. అప్పుడు వాటిమీద అధికారం కూడా వుంటుంది. ఒకదానికొకటి సమన్వయం చేయటానికి వీలవుతుంది. ఆవిధంగాచేయటానికి తెలుగు కూడా అవసరంకాబట్టి, తెలుగు భాషద్వారా యీ పరిపాలనా విధానము నడిపించటానికి చాలా అవసరం గనుక, ఆవిధంగా చేయ్యాలని కోరుతూ, నేను యీ cut motion ను బలపరుస్తున్నాను.

* Sri P. KODANDARAMAYYA :— అధ్యక్షా, ఈ డిమాండు ఏజన్సీ ప్రాంతాలకు చాలా ముఖ్యమైందిగా వున్నది ఏజన్సీ ప్రాంతాల పరిపాలన అంతా కూడా Civil, Criminal, Revenue కు సంబంధించిన పరిపాలన. ఇదంతా గూడా కలెక్టరు, తాహశ్శీల్దార్ల చేతులలోనే వున్నది. ఇక్కడ వున్న పరిపాలనకు, ఏజన్సీ ప్రాంతాలలోవున్న పరిపాలనకు చాలా తేడాలువున్నవి. అక్కడవున్న అధి

కారులే ఆప్రాంతపు ప్రజలకు తలితండ్రులుగానూ "మాబాప్" గాను వున్నారు. అందుచేత యీవిషయములో ప్రభుత్వము చాలా ఉదారము వహించి ఆప్రాంతపు ప్రజలను అభివృద్ధికి తీసుకొనిరావటానికే ప్రయత్నించి ఏవిధంగా మలయప్పన్ వంటి వారిని వేశారో, అలాగేయిప్పుడుకూడా యీవుద్యోగస్థులు అందరూకూడా కేవలం అక్కడసేవ, ఆప్రాంతపుప్రజల అభివృద్ధి, ఆప్రజల యోగక్షేమాలను కోరే వారినే వేయడము చాలా అవసరమని నేనుముఖ్యంగా మనవిచేస్తున్నాను.

తరువాత, మన గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లు, యీ ఏజన్సీ ప్రాంతాలన్నీ గూడా యీ planning క్రిందకు తీసుకుంటే చాలా సంతోషము ఇదివరకే మా తాలూకాలోని మానియోజకవర్గం అంతాకూడా యిదివరకే తీసుకున్నారు. Development schemes అన్నీ ఏర్పాటుచేశారు కాని యీ development స్కీములు యింతవరకు ఏవీ గూడా ఎక్కువగా ఫలించినట్లు కనబడవు. మళ్ళీ ఆతాలూకా అంతాగూడా National Extension Scheme క్రిందకు తీసు కున్నారు అక్కడ ఏమిజరిగిందో చూడాలి ఇక యీప్రాంతంలో సర్వాధి కారము యీ రెవిన్యూ అధికారుల క్రిందనే ఉండడము వల్ల, ఏపనీగూడా వారేచేయడానికి అవకాశము వున్నట్లు కనబడలేదు ఇతరపనులుగూడ వారిమీద పెట్టడమువల్ల, వారే అన్ని పనులు చూడవలసి వచ్చినందువల్ల, పనులు ఏవీగూడా సక్రమంగానూ, పూర్తిగాను చేయటానికి అవకాశాలు కన్పించడములేదు. అక్కడ పనిచేసే అధికార్లకు యీ పనులన్నీ, విడివిడిగా విభజించి, ఎవరెవరు ఏపనులు చేయాలో నిర్ణయించి, అవకాశము చిక్కినంతవరకు ఎంతమందిఅధికార్లను తగ్గిస్తే అంతబాగుంటుందని నేను ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను.

ప్రభుత్వమువారి తరఫునవచ్చే యీ తహశీల్దార్లే కాకుండా ఆప్రాంతపు గ్రామాలకు కర్ణం అని, మునసబు అని వుంటారు తరువాత వీరుకాకుండా పట్వారీ అనేవారు గూడా ఒక్కరువుంటారు వారిలో కొంతమందికే జీతాలు అనేవి వుంటాయి కొంతమందికి వుండవు జీతాలు లేనివారికి భత్యాలక్రింద యిచ్చే రివాజులు వున్నవి అంటే నెలకు 3½ రూపాయల చొప్పునో, లేక సంవత్సరానికి 25 రూపాయలనో, యీవిధంగా యిచ్చేవివున్నవి ఈవివరాలన్ని నేను యిప్పుడు యిక్కడ చెప్పటానికి సావకాశములేకుండా వున్నది ఆ కోయగ్రామాలలో గ్రామ పెద్దలుగా, రెడ్లు, కాపులు వుంటారు ఎవరైనా యీసర్వాధికార్లు అనే రెవిన్యూ అధికార్లువస్తే, వారు అక్కడిప్రజల క్షేమం వగైరాలు విచారించి, అక్కడినుంచి తొందరగా తిరిగి వెళ్ళుదామని వస్తారేగాని, అక్కడ నిలకడగా వుండి ఆప్రాంతపు ప్రజల కష్టసుఖాలు విచారించరు దీనికికారణములు, ఆ అధి కార్లకు ఆగ్రామాలకు వచ్చినప్పుడు వారికి తిండివగైరా వసతిసౌకర్యాలు లేకనో, లేక అక్కడ సావకాశముగా వుండటానికి వీలులేకనో, ఒకవేళ వచ్చినాకూడా, అక్కడవున్న కరణము, మునసబులమీద ఆధారపడి వస్తారు అక్కడ గ్రామాలు కూడా చాలా దూరదూరంగా వుండడమువల్ల యీఅధికార్లు పంపిన నోటీసు గారికి సైములోగా చేరకపోవచ్చు నోటీసు అందినా, అందకపోయినా, ఆగ్రామ కరణము, మునసబులు అంతదూరమువచ్చి, ఆ అధికార్లకు కనబడకపోవడము కూడాకద్దు అట్టిసందర్భాలలో, యీరెవిన్యూ అధికార్లకు పరిపాలన సాగాలంటే, వసతులు లేకుండా పరిపాలన ఏవిధంగా సాగగలదు? కాబట్టి ఆప్రాంతాలలో

యిప్పుడువున్న విధంగా, గ్రామకరణములు, మునసబులు [illegible], యింకను అక్కడ ప్రజాసేవ, social service చేసే పుత్సాహ [illegible] ఎవరైనా వుంటే ప్రభుత్వము జాగ్రత్తగా యోచించిన, ఏర్పాటు [illegible] అక్కడి ప్రజలను ఏవిధంగా [illegible] వారి ద్వారా యీపనులు నెరవేరేటట్లు చేయడం చాలా [illegible] ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను

తరువాత యీనాడు పాలపొడి అనేది [illegible] ద్వారా సప్లయి చేయిస్తున్నారు ఈ పొడి అసలు ఎవరికి [illegible] వారికి చేరడంలేదని చెబుతున్నాను ప్రభుత్వము యీ పాలపొడి [illegible] సరిగా జరిగే టట్లు చూడాలి

అరకువ్యాలీలో చాలా ఏర్పాట్లు [illegible] ప్రభుత్వము వారు సేకరించిన భూములు మొదట్లో [illegible] భూమిని ప్రభుత్వం సేకరించి, ఏ బెంగాలీ evacuees కు యివ్వబోతున్నట్లు [illegible]. ఈ భూమి కొండజాతులవారిది కనుక, ఆ భూమిని యీ [illegible] వారికే యివ్వాలని అంటున్నాను. ఆ విషయములో ఏ ఏర్పాట్లు జరుగు [illegible], ఏ పర్యాయము, ఎవరితోనైనా ప్రజా ప్రతినిధులతో నుంచి [illegible], ఆ విషయా లన్నియు సమగ్రంగా విచారించుకొని వచ్చిన తరువాత, ప్రభుత్వము ఆ యేర్పాట్లు చేయునని కోరుతున్నాను. కాని ముఖ్యంగా తొందరపడి యీ కొండజాతుల వారికి అన్యాయము చేయవద్దని కోరుతున్నాను.

తరువాత మలేరియా స్కీము ఒకటి వున్నది. ఈ విషయములో ప్రభుత్వము ప్రత్యేక ఏర్పాట్లు చాలా చేసింది అందుకు ప్రభుత్వము వారికి నా వందనములు యివ్వటానికి సందేహములేదు. ఏజన్సీ ప్రాంతాలలో వెల్లడి ప్రాంతాలు అని వున్నవి ఇవి రెండుభాగాలుగా వున్నవి ఈ ప్రాంతాలంటే ఎటువంటివో, వీటి విషయము యేమిటో బాగుగాతెలుసుకో వలసివున్నది. వెల్లడి ప్రాంతం అంటే అడవికి బయట వెల్లడిగావున్న ప్రాంతం. ఆ తరువాత యీ ఏజన్సీ గ్రామాలకు సమీపముగా సుమారు అయిదు మైళ్ల దూరములోవున్న ప్రదేశంలోని వారిని కూడా క్రమేపి వెల్లడి ప్రాంతపువారు తరిమివేశారు. అక్కడ వున్న వారివి మంచి స్థలాలు, మంచిభూములు లాగుకొని, వారినందరిని పనికిరాని భూముల లోకి తరిమివేశారు. ఆ ప్రదేశములో యీ కొండ జాతివారున్నారు. అటువంటి ప్రదేశాలకు యీ మలేరియా స్కీమును తీసుకొని వెళ్లకపోవడం జరుగుచున్నది. ఆ ప్రాంతములోని ప్రజలు యీ మలేరియా వ్యాధివల్ల చాలా జబ్బుపడి అనేక యిబ్బందులకు లోనగుచున్నారు. ఈ జబ్బువల్ల సన్నని కాళ్లు, సన్నని చేతులు, లావుగా పొట్టతో బాధపడుచున్నారు. అంటే వారి శరీరములో spleen, lever enlarge అయి, యీ విధమైన శరీరాలతో, త్రాగటానికి మంచినీరు లేక బాధ పడుచున్నారు. కాబట్టి అటువంటి ప్రదేశాలకు గూడా యీ మలేరియా స్కీమును ప్రవేశపెట్టి, ఆ ప్రజలను మలేరియా వ్యాధినుండి తప్పించటానికి ప్రభుత్వము వెంటనే తగుచర్య తీసుకో వలసిందిగా వందనములు అర్పిస్తూ యింతటితో విరమిస్తున్నాను

* **Sri N. C. SHESHADRI :—** అధ్యక్షా ! ఇదివరలో ఈ District Administration పైన ప్రతిపక్ష సభ్యులు మాట్లాడినారు. మరల నా సోదర

సభ్యులు అయినటువంటి మా పక్షము వాళ్లు కూడా మాట్లాడినారు అందులో ముఖ్యముగా కనబడేలోపము ఏమిటంటే ఈజిల్లాబోర్డులు abolish చేసి, వాటిల్లో ఈ స్పెషలు ఆఫీసర్లు వుండడమువల్ల మనకు రోజుకు రోజుకు జరిగే పనులు ఆలస్యము కావడము సంభవిస్తున్నది. సాధ్యమైనంత త్వరలో ఈ స్పెషలు ఆఫీసర్లను తీసివేసి మామూలుగా ప్రజా ప్రతినిధులను అక్కడ స్థాపించేటటువంటి ప్రయత్నము త్వరలోనే చేస్తారని నేను మనవిచేసుకొంటున్నాను రెండవది ఈ separate revenue sub-divisions అని ఒక్కొక్క జిల్లాను 2,3 sub-divisions చేస్తున్నారు అయితే ఈ sub-divisions లో మామూలుగా పోస్టు ఆఫీసుల్లో జరిగే వ్యవహారము యిక్కడ జరుగుతుంది Direct గా కలెక్టర్ల వద్ద నుంచి తహసీల్దారులకు సామాన్యంగా కమ్యూనికేషన్లు వస్తూంటాయి అదే కమ్యూనికేషనులు ఈ R D O లకు "your attenssion is drawn to such and such a refeence" అని కమ్యూనికేట్ చేస్తుంటారు. అందువల్ల ఏవిధమైనటువంటి ప్రయోజనము మనకు లేకపోవడమే కాకుండా separate establishment పెట్టడమువల్ల అధికమైన ఖర్చుమనకు అవుతుంది కాబట్టి నేను గవర్నమెంటుకు suggest చేసేది ఏమిటంటే ఈ separate revenue sub-divisions తీసివేసి అవి రెగ్యులరుగా కలెక్టరేటులోనే కలిపివేయాలని నేను ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను ఈ విధంగా చేయడము వల్ల separate establishment charges పోవడమే కాకుండా పనిలో ఆ విధమైనటువంటి tapals movement మొదలైనటువంటి పనులు తొందర లేకుండా జాగ్రత్తగా జరుగుతు వుంటుంది. అంతే కాకుండా ఈ R. D. O కుకూడా fixed travelling allowence అని పెట్టాలి సుమారుగా వాళ్లు ఎంత జీతము తీసుకుంటున్నారో అంత ట్రావెలింగు అలవెన్సు తీసుకుంటున్నారు. కాబట్టి ఈ R. D. O లకు fixed travelling allowence పెట్టాలని నేను మనవి చేస్తున్నాను ఇన్ని రోజులూ R. D. O. లకు కొన్ని అధికారాలు వున్నాయి అవి తహసీల్దారులకు లేవు. కాని ఇప్పుడు కొన్ని పవర్లు తహసీల్దారులకు ట్రాన్స్ఫరు చేసినారు. ఇదివరకు 500 రూ॥ల వరకు తక్కావీ రుణాలు ఇవ్వడానికి హక్కువున్నది దానిని యిప్పుడు రు. 1000లు దాకా హెచ్చించినారు విలేజిఆఫీసర్ల leave విషయంలోకూడా ఇప్పుడు నెలరోజులు దాకాతహసీల్దారులు ఇవ్వవచ్చు అని వుత్తర్వులు వున్నాయి అందువల్ల ఈ separate revenue sub-divisionsఅనేవి తీసివేసి రెగ్యులరు కలెక్టరేటులో కలిపివేయాలని సూచిస్తున్నాను ఇకపోతే మిగిలింది గ్రామ వుద్యోగుల విషయం ఈగ్రామ వుద్యోగస్తుల్లో సుమారు మనరాష్ట్రానికి అంతా కలిసి అన్నిరకాలవారు 24, 240 మంది వున్నారు. రైత్వారీ గ్రామాల్లో 10, 133, షెడ్యూలు గ్రామాల్లో 119 మంది, ఎస్టేటుగ్రామాల్లో 91064 మంది వున్నారు. వాళ్ళ జీతాలు 3రూ॥ల నుంచి 22రూ॥ల దాకా యున్నవి వాళ్ళుచేసే పనులుచూస్తే మాసంవారి (monthly) రిపోర్టు వ్రాయాలి. మరల క్రాపు కండిషన్సు రిపోర్టులు వ్రాయాలి అడంగులో లెక్కలు తయారుచేయాలి. అంతేకాకుండా రెన్లకు అంటే విలేజి మునసబులకు బాకా పట్టీలుకూడా తయారుచేసి యివ్వాలి. ప్రతి విషయంలో వారి సలహాలు తాలూకా administration కు ఎంతో అవసరంగా వుంటాయి. ఇటువంటి గ్రామవుద్యోగస్తులకు 21రూ॥లు జీతము యివ్వడము అంటే చాలా అన్యాయము. ఇప్పుడు సాధారణంగా ప్యూనులకు యిచ్చే జీతమంతకూడా యివ్వకుండా వుండటము

చాలావిచారకరమైన విషయం కాబట్టి వాళ్ళ జీతాలు హెచ్చించే విషయంలో ప్రభుత్వం సత్వరమే ఒకనిర్ణయానికి వస్తుందని నేను ఆశిస్తున్నాను ఎవరో మూసోపిర సభ్యులు ఒకరు మిస్సలు రైట్లు (rights) తీసివేయాలని చెప్పినారు అయితే ఈ మిస్సలు రైట్లు (rights) తీసివేయడానికి ముందు జీతాలు హెచ్చించి వాళ్ల మిస్సలురైట్సు తీసివేస్తే బాగుంటుంది కాని జీతాలు మామూలుగానే వుంచి మిస్సలు రైట్లు తీసివేసినట్లయితే కరణము 22 రూ॥లు జీతానికి ఆ గ్రామంలో వచ్చి పనిచేయడానికి ఇష్టపడడు కాబట్టి ఇప్పుడు సాధారణంగా కరణాలు ఒక గ్రామంలో పనిచేస్తున్నాడు అంటే అతనికి ఏదో భూవసతి కలిగి వుంటుంది కాబట్టి ఆ గ్రామంలోనే పనిచేయడానికి ఇష్టపడుతాడు అంతేగాని వాళ్లను transfer పద్ధతి అమలుపరచి నారంటే అసలు ప్రభుత్వ administration జరగడము కష్టంగా వుంటుంది. కాబట్టి కరణము ఒక గ్రామానికి వచ్చి అక్కడవుండే ప్రజల యొక్క పేర్లు తెలుసుకోవాలంటేను, సర్వే నెంబర్లు గుర్తుంచుకోవాలంటేను మామూలుగా 6 నెలలు పడుతుంది కాబట్టి వాళ్లను transfer చేసే పద్ధతి మాత్రము గవర్నమెంటువారు ఆచరణలో పెట్టకూడదని నేను ప్రభుత్వాన్ని మనవి చేస్తున్నాను. అంతేకాకుండా వాళ్లకు ఏవో అలవెన్సులు ఇస్తున్నారు. జమాబందీ ఎలవెన్సులు అని యిస్తున్నారు కాని అది వాళ్ళకు చాలదు. ఈ గ్రామోద్యోగస్తులకు ఏపని వల్ల అయినగాని తాలూకాకు రావలసిందని తహశీల్దారు వాళ్లను సమను చేసినట్లైతే వాళ్లకు, కనీసం రోజుకు 2 రూ॥లు అలవెన్సు, actual bus fairs ఇంతమట్టుకు అయినా వాళ్లకు యివ్వడమే కాకుండా జమాబందీ టైములోపల ఇక్కడ వుండటానికి గాను వాళ్లకు ఏదైనా గృహవసతులు కూడా ఏర్పాటు చేయాలని నేను ప్రభుత్వము వారికి మనవి చేస్తున్నాను. ఇంకొక విషయమేమిటంటే assignment of lands విషయంలో ప్రాజెక్టు affected lands కానటువంటి వాటికికూడా assignment stop చేయాలని చెప్పి ఒక ఆర్డరు బోర్డు reference No 1478 dated 3-4-55 వచ్చింది. ఇప్పుడు రాయదుర్గం తాలూకాలో తుంగభద్రా ప్రాజెక్టు, భైరవానితిప్ప ప్రాజెక్టుల విషయంలో కొన్ని గ్రామాలుమాత్రం affect అవుతున్నాయి 24 గ్రామాలు తుంగభద్రా ప్రాజెక్టు వల్ల అయిదు గ్రామాలు భైరవానితిప్ప ప్రాజెక్టు వల్ల affect అవుతున్నాయి అయితే మొత్తం 82 గ్రామాలు వున్నాయి. అయితే గవర్నమెంటులో వున్న 82 గ్రామాలకు కూడా land assignment stop చేయాలని ఇదివరలో వుత్తరువులు జారీచేసినట్లు తెలుస్తున్నది. Project affected lands మినహాయించి మిగతా గ్రామాల్లో land assignment ఎందుకు జరగకూడదు అని నేను అడుగుతున్నాను. మామూలుగా ఈమిగతా గ్రామాల్లో ఏమిఅవుతున్నదంటే భూములు వుండేటటువంటి మోతుబరి రైతులు, శివాజమేదార్లు సాగుతూ పేదవాళ్ళకు ఏవిధమైనటువంటి భూవసతులు లేకుండా చాలాగందరగోళము చేస్తున్నారు. కాబట్టి ఈప్రాజెక్టు affected lands కానటువంటి వాటిల్లో సత్వరము గవర్నమెంటు ఈ land ఎక్విజిషను (acquisition) స్టాపును పంపించి అక్కడ land assignment policy ని అమలుజరపాలని నేను గవర్నమెంటువారిని కోరుతున్నాను.

Local development works విషయంలో villages లో ఏవైనా buildings కట్టాలంటే కొన్ని type-designs ను వాళ్ళు furnish చేస్తున్నారు. యీ type

design ప్రకారమే కట్టాలని వాళ్ళు insist చేస్తున్నారు ఇందులోసామాన్యముగా half contributions క్రింద శ్రమదానము కావాలన్నారు కాని రాయి, కలప supply చేయడానికి ఒప్పుకుంటున్నారు అయితే యీ Government ఏ quality కలప ను pass చేస్తారో దానినే ఉపయోగించాలి గాని వేరేదానిని ఉపయోగించరాదు అని insist చేస్తున్నారు దానివల్ల పెద్ద చిక్కు వస్తోంది కాని పల్లెలలో పెద్ద పెద్ద రైతులకు కొన్ని వేప చెట్లు ఉంటాయి. ఒక్కొక్క వేప చెట్లునుండి 2, 3 వందలు ఖరీదు అయ్యే కలప తయారగు చున్నది సామాన్యంగా మాగ్రామంలో అంతా వేపచెట్లతోనే దూలాలు తయారు చేసుకుంటున్నాము. సుమారు 70, 80 సం॥అయినది అందులోనే ఉంటున్నాము ఈరోజువరకు ఏవిధ మైన తొందర లేకుండా ఉంది కాని గవర్నమెంటువారు furnish చేసిన కలపనే ఉపయోగించాలని insist చేయకుండా వేరు కట్టైలైనా ఫరవాలేదని ప్రభుత్వము వారు orders pass చేయాలని కోరుతున్నాను. అంతేకాకుండా రాళ్ళు size 6 అంగుళాలు పైననే ఉండాలి, అంతకు తక్కువ ఉండకూడదు అన్నారు ఏవో కొన్ని రాళ్ళు 6″ లకు తక్కువఉంటాయి మాతట్టు కట్టడములన్నీ రాళ్ళతోనే కట్టుచున్నారు. Brick system లేదు. కాని యీ చిన్నవిషయములలో కూడా ప్రభుత్వం పట్టుపట్టిన యెడల local development schemes లో పని జరుగ కుండా ఆలస్యము అగుటకు అవకాశము ఉన్నది. అంతేకాకుండా మేము ప్రతినెలా 10, 16 తారీఖులలో local development meetings కు వెళ్లుతాము. అందులో మేము యేదైన ప్రతిపాదిస్తే అది collector office కు పోయి pass అయి రావాలంటే 2, 3 నెలలు పట్టుతుంది ఈ రేటుప్రకారము చూచు కుంటే సం॥నకు ఏ 10 పనులో పూర్తికావు కాబట్టి ప్రభుత్వమువారు దీనినిగురించి తగిన సదుపాయాలు చేస్తారని నేను ఆశిస్తున్నాను

Mr. SPEAKER — క్రొత్తగా కట్టబోయే Assembly hall యొక్క plan యీ భవనంలోముఖ్యమంత్రిగారి గదిలో ఉన్నాయి. గాన చూడవలచిన గౌరవసభ్యులు వెళ్ళి చూడవచ్చు.

The House then adjourned for lunch.

AFTER LUNCH 3-00 P. M.

* Sri T. GOPALAKRISHNA GUPTA :— అధ్యక్షా! ముఖ్య ముగా ఒక రాష్ట్ర పరిపాలన, ఆ రాష్ట్ర పరిపాలన యొక్క కీర్తి ఆ జిల్లాలలో పరిపాలన విధానముమీద ఆధారపడ ఉంటుందని వేరుగా చెప్పనక్కరలేదు. జిల్లా అధికారులు ఏవిధముగా పరిపాలన కొనసాగించిన ఆ విధముగా పై వారికికూడా కీర్తి కలుగుతుంది ముఖ్యముగా ఒక విధానము, ఒక policy విధించేటటువంటి వారు రాష్ట్ర ప్రభుత్వంగానూ, ఆ విధానాన్ని ఆచరణలో పెట్టేటటువంటి వారు యీజిల్లా అధికారులుగా ఉంటున్నారు అటువంటప్పుడు యీ జిల్లా అధికారుల నైతిక దృక్పధము మీద ఆధారపడి ఉంటుంది ప్రభు త్వము యొక్క మంచి చెడ్డలు. ఈ అధికారులు ఎక్కువ జీతాలు తీసుకొనె వారుగా ఉంటున్నారు. వారికి ఎక్కువ బత్తెములు ప్రయాణపు ఖర్చులు వస్తూ

ఉంటాయి. కాని వీరు ఏతాలూకాకుగాని, బస్తీలకుగాని వెళ్ళునప్పుడు వీరిలో ఉన్నటువంటి అవినీతికరమైన చర్య ఏమనగా supplies తీసుకొనుట. వీరిలో కొన్ని శాఖలకు చెందిన జిల్లాఅధికారులు ఒకతాలూకా head quarters లో 8 రోజులు మకాము వేస్తే ఆక్రింద ఉండే ఉద్యోగస్తులకు కొన్ని వేలు ఖర్చు అవుతవి. ఏమిటయ్యా తప్పుకేసులు పెట్టుచున్నావు అని ఒక forest guard ను అడిగితె అయ్యా మాఅధికారి camp వచ్చారు. ఈ నెల పేర లేకుండా ఉంటున్నాడు. మరొకసారి అడిగితే యీ నెలలో మాఅధికారి కన్నా ఎక్కువ పై అధికారి వస్తున్నాడు గనుక మేము ఏవిధముగా బ్రతకాలి అని ప్రత్యేకముగా చెప్తారు. కొందరు రెవిన్యూ ఉద్యోగస్తులు వస్తూఉంటే ఆబంబోత్రిగులు, పాలమీద నిలకడ లేకుండా తిరుగుతూఉంటారు. ఎందుకంటే అక్కడ దగ్గరఉండే పెద్ద చెఱువులలోని చేపలు కావాలి వీరికి M C.లు headquarters లో వారు ఇంటిదగ్గర ఉండేటప్పుడు కూడా ఈరకంగా భోజనముచేస్తారా అన్న అనుమానము కలుగుచున్నది. వారివారి క్రిందఉండే ఉద్యోగస్తులకు ఒకగుణపాఠాన్ని చెప్పవలసిన వాళ్లు వాళ్లే అవినీతి కరంగా నడుస్తుంటే చాలాకష్టము ముఖ్యముగా చూడండి ప్రతి తాలూకా కచేరికి Sub-Collector inspection కు వస్తారు వారికోసము అక్కడ ఉండే Revenue Inspectors, Minor Irrigation staff ఒక నెల జీతము supply లకు ఖర్చుపెట్టడము జరుగుచున్నది వారి తోటాకు ఏమోగాని బజారునుంచి కలెక్టరు ఆఫీసుకు తెరపిలేకుండా తిరుగుచూనే ఉంటుంది, ఫలహారములను తీసుకొని వెళుతూ ఉంటుంది ఇవన్ని జిల్లా అధికారులకు తెలుసునా తెలియదా అని ఒకయోచన ఇటువంటి supply లను తీసుకొనే వారిని ప్రభుత్వము పరీక్షించి వారిమీద చర్యతీసుకోడానికి ఏమైనా అవకాశము ఉంటుందా? ఇంకా కొంతమంది జిల్లా అధికారుల యోచనచేసినట్లయిన వారిస్థితి ఇంకా చాలా అసహ్యంగా ఉంది. నిజముగా అటవీశాఖకు చెందిన District Forest Officers కు ఎక్కడెక్కడ అడవులుఉన్నదీ కూడా వారికి తెలియదని చెప్పితే అది అతిశయోక్తి కాదు Plans మీద చూపించవచ్చుగాని అడవులు ఎక్కడవున్నాయో వారికి తెలియదు స్వేచ్ఛగా ఏ అడవిలో చూచినా మేకలు మేస్తూ ఉన్నాయి. కలప మొదలగువాటిని వాళ్లే అమ్ముకుంటూఉంటారు. ఏదైనా ఒకఅడవిలో నేరములు రావటములేదు అని report వస్తే, పై అధికారులు అడిగితే, ఆదినంమాత్రం ఏదో ఎండుకట్టెలు అమ్ముకొనే వాళ్ళమీద కేసులు మాత్రము పెట్టుచూ ఉంటారు యీ విధముగా జిల్లా అధికారులు నడచుకొనుట చాలా దుర్నీతులకు కారణమగుచున్నది. మరల ఈజిల్లా పోలీసు అధికారుల విషయం యోచనచేస్తే బాగుంటుంది. ఈజిల్లా Superintendents వారిక్రింద ఉన్న Deputy Superintendents యొక్క ఇండ్లలో వాళ్ళ ఆడవాళ్ళచీరెలు ఉతికేవారెవరు. వీరిఇండ్లలో నీళ్ళుచేదేవాళ్లు ఎవరు అన్నవిషయము గమనించితే ఈనాగరిక ప్రపంచములో మనము అందరము తలవంచవలసినదే. Police Constables యీ కార్యములను చేస్తున్నారు అంతకన్నా నీచము మరొకటిఉన్నదా. మంత్రివర్గానికి తెలియదా ఈ విషయము తెలిసినట్లయిన ఏ చర్యలు తీసుకుంటున్నారు ఈనాడు కాంగ్రెసు ప్రభుత్వములో ఉన్నాము మనమానాడు ప్రజలకొరకు పాటుపడి అన్నివిధాల కష్టపడినవారము. ప్రజలలో ఉన్నటువంటి లోటుపాట్లు మనకు తెలుసు

కాని ఈ దుర్నడతలను నిర్భయముగా, నిష్కర్షగా అణచినప్పుడే యీ ప్రభుత్వానికి కీర్తి కలుగుతుందని వేరే చెప్పనక్కరలేదు. ఈ విషయమై ప్రభుత్వమువారు తగిన శ్రద్ధ వహింతురని నేను కోరుతున్నాను. ఈ అవకాశము యిచ్చినందులకు అధ్యక్షులవారిని అభినందించుచున్నాను.

An Hon Member :— మీరు cut motion సమర్థించారా లేక విరుద్ధముగా మాట్లాడారా నాకు తెలియదు.

Mr. SPEAKER :— That you have to interpret.

Sri. S. VEMAYYA —అధ్యక్షా ! రివెన్యూమంత్రిగారు యీ demand మీద ప్రతిపాదిస్తూ కొన్ని విషయాలు చెప్పారు అందులో జిల్లా administration లో కొన్ని పొరపాట్లు ఉన్నవి దానిని పురస్కరించుకొని మేము కొన్ని సూచనలను యిస్తున్నాము వీటిని మీరు విచారించి ఎంత త్వరగా rectify చేయడానికి ప్రయత్నించినట్లయితే జిల్లా administration అంత బాగుపడడానికి వీలౌతుందని మనవి చేస్తున్నాను మంత్రిగారు land colonisation సరిగా జరుగుచున్నట్లు చెప్పారు. ఉదాహరణకు మా నెల్లూరు జిల్లాలో సిద్ధిపురంలో land colonisation జరుగుతూ వుంటోంది. అది యానాదికాలనీ అని పేరుపెట్టి అక్కడఉన్న కొద్దిమంది హరిజనులను లేవగొట్టడానికి ప్రయత్నించారు కాని ఇప్పుడు మన రాష్ట్రములో ఎక్కడాకూడా కులమత ప్రసక్తి లేకుండా అన్ని విషయాలు జరపాలంటున్నప్పటికి ప్రత్యేకముగా యానాదులే ఉండాలి హరిజనులు ఉండకూడదు అని చెప్పడము ఎంత సబబుగాఉందో ప్రభుత్వము దానిని గుర్తించాలని నేను మనవిచేస్తున్నాను.

ముఖ్యంగా political sufferers విషయంలో ప్రభుత్వం తీసుకున్న దృక్పథం చూస్తే మన గడియారం పెండ్యులం వెనుకకు ముందుకు తిరిగినట్లు వున్నదేకాని ప్రభుత్వం ముందుకు పోవడం లేదని చెబుతున్నాను. మాద్వారా ప్రభుత్వాన్ని అడిగేది ఏమిటంటే, ఒకసారి ప్రభుత్వం వారు ఉచితంగా పేదలకు బంజరు భూములను ఇవ్వాలని ఉత్తరువుచేసి, మరొకసారి మార్కెటు వాల్యూ కట్టాలనడం అభివృద్ధి నిరోధకంగా ప్రవర్తించడం గాదా? ఒకసారి రాజకీయ బాధితులకు భూములు ఇవ్వము, అందరి పేదలను సమానంగా treat చెస్తాము అనిచెప్పి తిరిగి పేదలలో రాజకీయ బాధితులకు preference ఇవ్వాలని చెప్పడం సబబుగా లేదని, దీనిని మార్చుకుంటే బాగుంటుందని చెబుతున్నాను. ఇక పోతే 2½ ఎకరాల మెట్ట, 5 ఎకరాల మాగాణి ఇస్తామని చెప్పినపుడు, పేదవారంటే రెవెన్యూ మంత్రిగారు చెప్పే నిర్వచనం ఏమిటి ?

Sri P. RANGA REDDI —On a point of order, Sir, వీరు ఇచ్చిన cut motions మీదే మాట్లాడుచున్నారా ? general గా మాట్లాడుచున్నారా ?

Sri S. VEMAYYA — నేను ఇచ్చిన cut motions మీదే మాట్లాడుచున్నాను District Administration క్రింద ఏదైనా మాట్లాడ వచ్చును ఆవిధంగా మాట్లాడే right సభ్యులకు వున్నదని చెబుతున్నాను భూమిగల వాళ్లే బంధువుల పేరుతో ఇతరుల పేరుతో దరఖాస్తు పెట్టి కొంత influence ఉపయోగించి సంపాదించడానికి వీలు అవుతుంది దీనివల్ల మిగతా వాళ్లకు భూమి దక్కకుండా పోతుంది. మార్కెటు వాల్యూ విషయం తీసుకుంటే, బ్రిటిషు ప్రభుత్వం వారు 1921 Labour Commissioner డిపార్టుమెంటు పెట్టినపుడు ఇదివరలో పేదలకు ఉచితంగా ఇవ్వడం జరిగింది. అప్పుడు

నిర్ణయించిన ప్రకారం **market rates** రు 50, రు. 100 లు [illegible] న్నాయి. ఆ నిర్ణయానికి వారు ఎటువంటి దృక్పథంతో [illegible] చేస్తే, మార్కెటు రేట్లు రు 200, రు 300 లు లేకుండా రు 50, రు. 100 లు [illegible] నిర్ణయిస్తే బాగుంటుందని నేను రెవెన్యూ మంత్రిగారికి [illegible]. **Land Reforms Committee** విషయం తీసుకుంటే—ఇదివరకు [illegible] అనేక వచ్చాయి—ఈ కమిటీ రిపోర్టు వచ్చేవరకు [illegible] చెప్పుకుండా వేచివుండాలి, అయితే ఎంత కాలానికి ఈ కమిటీ రిపోర్టు [illegible] మంత్రి గారు చెప్పలేదు. ఈ **Land Reforms Committee** వారి రిపోర్టు [illegible], ఈ రోజున పల్లెలలో అనేక గ్రామాలలో బాధపడే [illegible] గాని, ఈ నాందార్ల బాధలు అనుభవించే రైతులను గాని [illegible] ప్రభుత్వం ఏమైనా ఆర్డినెన్సు గాని చట్టం కాని ఏ విధమైన ఆలస్యం లేకుండా [illegible] రాకూడదా అని అడుగుతున్నాను. తక్కావి **loans** విషయంలో జాయింటు పట్టా ప్రతిబంధకం కాదని రెవెన్యూ మంత్రిగారు చెప్పారు. [illegible] జాయింటు పట్టా దారులకు కూడా ఇవ్వవచ్చునని [illegible] గాని గ్రామాల్లో ఆ విధంగా జరగడం లేదు. ఆ విధంగా గ్రామాలలో, [illegible] కూడా [illegible]-వీళ్లకున్నూ ఇవ్వవచ్చుననే దాన్ని [illegible] న్నాను. ఈ జాయింటు పట్టాలనేవి ప్రభుత్వానికి [illegible] కాబట్టి ఈ జాయింటు పట్టాలను [illegible] ప్రభుత్వానికి లాభం వుంటుందని చెబుతున్నాను. [illegible], ఖాతా **accounts** వున్నాయి. ఉదాహరణకు [illegible] గ్రామం తీసుకుంటే, 25 సంవత్సరాల క్రితం చనిపోయిన వాళ్ల పేర్లు [illegible] వున్నాయి. చచ్చిపోయిన వాళ్ల పేర్లను తొలగించి బ్రతికివున్నవాళ్ల పేర్లు [illegible] చేర్చరో తెలియడు. దీనివల్ల అనేక కష్టాలు కలుగుతున్నాయి. [illegible] పేర్లను తీసివేసి తొందరగా బ్రతికివున్నవాళ్ల పేర్లను [illegible] శిస్తు వసూలు అయ్యే పద్ధతి ప్రవేశపెడితే బాగుంటుందని [illegible] న్నాను. నిప్పు ప్రమాదాలు వగైరాలు గ్రామాలలో [illegible] చేస్తున్నాం అని రెవెన్యూ మంత్రిగారు చెప్పారు. గ్రామం [illegible] రు 10 లు లోపుగా శిస్తు కట్టేవారికి మాత్రం సహాయం చేస్తామని అంటున్నారు. రు. 10 లకు పైన శిస్తు కట్టేవాళ్ళలో కూడా పేదవాళ్ళు వుంటారు. వారికి కూడా కనీసం ధరతీసుకొని అయినా తాడిచెట్లు, [illegible] వగైరాలు ఇండ్లు కట్టుకోడానికి ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని ఆరూల్సును కొంత సడలించి **cyclones** వగైరా ఇబ్బందులు తీర్చడానికి ప్రభుత్వం పూనుకోవాలని మనవి చేస్తున్నాను రెమిషన్సు విషయం తీసుకుంటే అతిముఖ్యమైన విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను గోదావరిలంకల్లో [illegible] లంకలు, పట్టాభూములు వున్నాయి. ఈవేళ గోదావరి కోపగిస్తే పట్టాభూములలో 10 ఎకరాలు కోసుకుని పోతుంది. ఆవిధంగా కోసుకునిపోయినా ఆభూములకు శిస్తుకట్టాలి వీటికిప్రభుత్వం ఎందుకు రిమిషన్లు ఇవ్వరు? ఆభూములు కోసుకునిపోవడంవల్ల పంట పండించకపోయినా శిస్తుకట్టుకోవాలి లేకపోతే ఆభూములు గవర్నమెంటులో కలిసిపోతాయి వెంటనే ఇటువంటి ప్రాంతాలకు, కోసుకునిపోయిన భూములు తిరిగి మెట్టువచ్చేవరకు శిస్తు రిమిషన్లు ఇచ్చేపద్ధతి ప్రవేశపెట్టాలని కోరుచున్నాను. [illegible] తీసుకుంటే శివాయి జమాభూములు, అనాధీనం భూములు పట్టాలకు

ఇవ్వాలని అంటున్నారు పోరంబోకులను communal lands అని B. S. O. లో వున్నది కాని ఆపోరంబోకులనే కలెక్టరుగాని ఇంజనీరుగాని తనిఖీచేసి వెంటనే transfer చేసి పట్టాలు ఇవ్వవచ్చునని కూడా వున్నది ప్రభుత్వం ఈరోజున ఏమి చేస్తోంది? ఒకసంవత్సరం వరకు ఈ పోరంబోకులు take up చేయకూడదని దరఖాస్తులు తీసుకోకూడదని ప్రభుత్వం ఉత్తరువులు చేసినట్లు తెలుస్తోంది ఇటువంటివాటిని పట్టాకుఇవ్వాలని వున్నప్పటికి ప్రభుత్వం ఎందులకు ఇటువంటి order ఇవ్వాల్సివచ్చిందో అర్థంకావడంలేదు ముఖ్యంగా tank bed cultivation తీసుకుంటే, 1942 వ సంవత్సరంనుంచి ఇప్పటివరకు సాగుచేసేవారికి ఎటువంటి ఆక్షేపణలేదని చెబుతున్నారు ఈరోజువరకు రెవెన్యూ డిపార్టుమెంటువారు ఈదరఖాస్తులు కట్టివేయడం సమంజసం కాదు ఇతర పోరంబోకులతో కాని ఇతర భూములకు మాదిరిగా పట్టాలకు ఇవ్వడానికి పూనుకోవాలని కోరుచున్నాను ఇండ్ల స్థలాలు తీసుకుంటే, ప్రభుత్వం పట్టాభూములను acquire చేసి ఇండ్లస్థలాలుగా ఇవ్వడానికి పూనుకొంటుంది గవర్నమెంటు పోరంబోకులలో కూడా స్థలాలుగా ఇవ్వడానికి ఏమీ అభ్యంతరంలేదు Land Acquisition Act మారిస్తే దానిని ఇవ్వడానికి వీలున్నది

The Hon Sri A B. NAGESWARA RAO .— On a point of order Sir, General discussionగా మాట్లాడుచున్నారు కాబట్టి వీలుకాదు.

Sri S. VEMAYYA — District Administration క్రింద నేను ఇచ్చిన cut motions క్రిందనే మాట్లాడుచున్నాను ఈవిషయాలు వాటిక్రింద వస్తాయి.

Mr SPEAKER :— Try to limit yourself to the cut motion.

Sri S VEMAYYA — District Administration గురించి మాట్లాడుతున్నాను ప్రజలస్థితి తీసుకుంటే కష్టంగావుందని మనవిచేస్తున్నాను. Field Labour Co-operative Societies వుంటే వాటిక్రింద భూములు రిజిష్టరు చేయాలని Co-operative Department వారు అంటారు రెవెన్యూ డిపార్టుమెంటు అంటారు. ఈడిపార్టుమెంటులలో పరస్పర సహకారంలేదు ఒకరుచెప్పినదానికి మరొకరు చెప్పినదానికి సంబంధంలేకుండా వున్నది దీనిని సవరించి అనేక విషయాలలో చర్యలు త్వరత్వరగా జరుగుతాయని మనవిచేస్తున్నాను Minor IrrigationSchemes రెవెన్యూ డిపార్టుమెంటుక్రింద వుంటాయి వారు technical people కాదు Irrigation విషయం వస్తే technical people కు పంపడంలో చాలా ఆలస్యంకావడం జరుగుతుంది Technique కు సంబంధించిన పనులను వాళ్ళకుఇచ్చి త్వరగా జరిగించాలని కోరుచున్నాను N. G Os గురించి చెప్పునపుడు, confidential files అనేపేరుతో అనేకమందికి promotion లేకుండా పోతోంది Adverse remarks వ్రాస్తే వెంటనే communicate చేయాలని వున్నా, adverse remarks వ్రాస్తే ఒక ఉద్యోగికిఅయినా తెలియడంలేదు. పబ్లికుగా అడిగినా సప్లయి చేయకుండావున్నారు ఉద్యోగస్తులకువుండే ఈచిన్న హక్కుకూడా లేకుండాపోవడం జరుగుతోంది డిప్యూటీ తాసిల్దార్ల confidential files తాసిల్దార్లే maintain చేయాలని latest గా ఆర్డర్లు వచ్చినట్లు తెలుస్తోంది. వీటివల్ల అనేకమంది బాధలుపడుతున్నారు దీనివల్ల పనిచేసే ఉద్యోగి పనిచేయలేని ఉద్యోగి ఎవరో తెలియకుండా పోతోంది. అందుచేత వీటిని తీసివేసి open files ను పెట్టాలని కోరుచున్నాను.

Sri S. RANGANATHA MUDALIAR Mr Speaker, the Hon. Chief Minister in his reply to the general discussion on the budget announced that he proposed to convene a conference of departmental officers to devise measures for checking and preventing wasteful expenditure in various Government Departments. At the same time, as the newspapers reported, he doubted the wisdom of affecting retrenchment in the higher grades of public services The word 'retrenchment' does not mean only reduction of the number of public servants and sending them home, reduction means also reduction of scales of pay payable to such public servants. The disparity in the salaries between Gazetted and Non-Gazetted Officers is colossal as pointed out by Mr. Sundarayya, the leader of the Communist Party It is no wonder, in those circumstances, that most of the public servants in the non-gazetted ranks have become communist-minded. It is a thing that could naturally be expected in the circumstances and for that reason excusable. The Chief Minister expressed his inability to put the axe on the superior Government servants. He even went to the extent of saying that he had no jurisdiction. I am surprised to hear the Chief Minister saying so. We are no longer in the regime of the autocracy of the British Government. It was only then there was a service called I. C. S. (Indian Covenant Service) which was considered as heaven-born which nobody could touch Does the Hon Chief Minister mean that a different kind of bureaucracy has stepped in and has entrenched itself with unshakable power and privileges that were enjoyed by the I. C. S. officers. I would submit that this problem of expenditure on public servants has assumed the dimensions of a national problem and if this Government cannot do anything in the matter, it can at least move the Central Government to do something. Until then such reduction as can be affected by this Government can be done and that too expeditiously.

In the debate on the general discussion on the budget, I brought to the notice of the Government that there are many public servants who practically live on their travelling allowance and dearness allowance. There are cases of public servants of superior grades—and their number is not small, where the moment they receive their monthly salary, they send it at once wholesale to the banks. The principle underlying the Travelling Allowance Rules, viz. that the travelling allowance should not be a source of income, is more often observed in the breach than in its observance. The

best way of affecting retrenchment in respect of travelling allowance of these public servants is to introduce the system of fixed travelling allowance for all grades. For the district officers, the travelling allowance can be fixed at Rs. 200 without offence to the dignity of the post that they hold, that of the divisional officers and officers of that rank can be fixed at Rs. 150, that of taluk officers like Tahsildars and officers of that rank can be fixed at Rs 100, for Deputy Tahsildars and officers of that rank, the travelling allowance could be fixed at Rs 75 and for Revenue Inspectors and for subordinate officers of that rank, it can be fixed at Rs 50 This will result in enormous saving to the State and there is no reason why the State Government should not bestow its thought on this fruitful source of reduction in expenditure. In this connection, I would remind the Government what a great boon the removal of first-class in the railways has been to the several State Governments.

Another way of retrenchment is by limiting the number of personal assistants Every district officer is having a plethora of personal assistants, at any rate not less than two personal assistants. Where is the necessity for such a large number of personal assistants? Could not one personal assistant be made to do all the work? There was, some of us may remember the days when one and the same man was holding the posts of District Collector as well as President of the District Board and he was exercising administrative control at the same time over Forests, Local Funds, Stamps, etc. Now the so-called division of the functions and specialization has led only to multiplicity of officers, leading to increase in expenditure without any corresponding advantage to the country. The time-honoured red-tapism and the traditional delays are very much there and they do not show any signs of abatement

Another way by which retrenchment could be affected is to abolish the artificial distinction between the I. A. S. officers and the provincial officers There is absolutely no reason why this insidious distinction should be maintained The Deputy Collector recruited directly by the local Public Services Commission is considered inferior to an officer of that very grade recruited by the Union Public Services Commission in the name of I. A. S. This is only an artificial distinction and it is a vestige of the old British imperialism for their own benefit. They wanted

to maintain the distinction between the English Sub-Collector and the Indian Deputy Collector. There is absolutely no reason whatever to continue that pernicious distinction Equalization of pay and equalization of travelling allowance in respect of these two services will normally produce savings to the State If there is a charm in the name, I have no objection to all the district officers being permitted to append to their names the words 'I A. S'

The Hon Revenue Minister has referred to expenditure on the special revenue staff in respect of colonization schemes. That expenditure could be saved by completely liquidating the revenue staff in respect of these colonization schemes This colonization scheme was started by the British Government for the rehabilitation of the disabled soldiers, sailors and airmen. So far as Chittoor district is concerned, the various land colonization schemes proposed and attempted have ended in failure. I do not know in what district the land colonization scheme has borne fruit. If it has not borne any fruit anywhere, the staff can be withdrawn and savings made.

Then, with regard to the discretionary grants referred to in para 282 of the Budget Memorandum, I wish to bring to the notice of the Government that District Collectors are feeling shy in granting these discretionary grants These discretionary grants were used to be given when villages were destroyed by fire or by floods or were affected by epidemics like Plague and similar diseases. In many villages, more particularly in cheris where Adidravidas are huddled together like cattle, they have no good water supply. Now, when instances like these are taken to the notice of the District Collector, we are referred to the Harijan Welfare Department which in turn says that if the Adidravidas should have the luxary of having drinking water supply, they should pay half contribution in the shape of labour or in cash, the reason being that well works come under the Five-Year Plan. Where no Five-Year Plan schemes come into operation, the District Collectors should be asked to liberally give grants for the construction of wells in all the cheris and also for burial grounds for them.

In para 286 of the Budget Memorandum under the head 'Miscellaneous', mention is made of purchasing of rural receiving sets on behalf of the village panchayats. This expenditure is made good by ultimate recovery from the local body concerned.

I would bring to the notice of the Government that there is an increasing volume of dis-satisfaction in regard to the broadcasting programmes, particularly in the Panchayats where the majority of the population is Tamils. The programmes were in Tamil in the composite Madras State and after the separation of the Andhra State, the programmes have been turned into Telugu And the poor Tamilians are not able to get the Tamil programmes and they are not permitted to switch on to Madras I or Tiruchirappalli. Whatever representations are made, they are not heeded. The trouble that has arisen on this account is one of the causes for the supersession of the Tiruttani Panchayat Board There is a similar grievance brewing in another place, Ammayarukuppam, a purely Tamil village in my area. A representation has been made to the Hon Chief Minister by the President concerned on 4–6–55 and the Hon Chief Minister in his D O letter dated 8–6–55 has promised redress So far nothing has been done I would request the Government to see that such complaints do not crop up in future. Again, in the same paragraph mention is made of expenditure on National Registers and District Census Hand-Books These two documents are only a revelation It is necessary that every one of the Assembly Members is given a copy so that they may know what these documents are about and whether they are worth the expenditure incurred for their compilation and publication. Thank you, Sir.

*Sri. P RANGA REDDI .– అధ్యక్షా ! ఈ పద్దుపైన జిల్లా పరిపాలనకు సంబంధించినంతవరకు అనేక విషయాలను చర్చచేసే దానికి అవకాశము ఉన్నప్పటికి కాలపరిమితిని దృష్టిలోపుంచుకొని నేను ఒకటి రెండు విషయాలను మనవిచేస్తాను. ఈరోజున ప్రధానముగ స్థానిక అభివృద్ధి కార్యక్రమము, గ్రామాభివృద్ధికి సంబంధించినంతవరకు, ఒక ముఖ్యస్థానాన్ని ఆక్రమించి ఉన్నది అనేకమంది వెనుకబడిన ప్రాంతాలవారుకూడ ఏదో ఒక విధంగా తమయొక్క అభివృద్ధిని సాధించుటకు ఈ కార్యక్రమమే సాధనమని అనుకొంటున్నారు అందుచేత ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం కేటాయించేటటువంటి సొమ్మును ప్రభుత్వం జిల్లాలవారీగా కేటాయించేటప్పుడు, ఏ జిల్లాకు ఏ నిష్పత్తిపైన ఈ రోజు కేటాయింపుచేస్తున్నారో నాకు తెలియదు కాని బహుశ జనాభానిష్పత్తిపైన చేస్తున్నారని అనుకొంటున్నాను. ఆవిధంగా అన్ని జిల్లాలలో చేసినట్లయితే ఈ రోజు ఉన్నటువంటి, ఈ వెనుకబడిఉన్న జిల్లాలు సత్వరంగా అభివృద్ధిచెంది ఇతరజిల్లాలతోపాటు అభివృద్ధికార్యక్రమంలో సమానస్థానాన్ని సంపాదించడానికి అవకాశము ఉండదేమో అని అనుకొంటూ ఉన్నాను అందుచేత ఈ కేటాయింపు చేసేటప్పుడు నిజంగా అభివృద్ధి అధికంగా జరగవలసిన ప్రాంతాలకు అధికంగా కేటాయింపు చేసి, అటువంటిది ఎక్కువ అవసరం లేకుండేవాటికి గాని, లేదాకొంతకాలం వేచిఉండగల వాటికి గాని, అటువంటి ప్రాంతాలకు మరికొంత తక్కువచెయ్యాలని నేను కోరుతూ

ఉన్నాను. ఇవికాక ఈ స్థానిక అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించినంత వరకు, చిన్నపని కానివ్వండి, పెద్దపని కానివ్వండి, ప్రజలు సగభాగము వస్తురూపేణ గాని, శ్రమరూపేణగాని ఆ కార్యక్రమానికి అందచేయాలని చెప్పేటటు వంటి షరతుఉన్నది కాని ఏ ఒక్క కార్యమైనప్పటికీ దానికి పదివేల కంటె అధికంగా ఈ గ్రాంటునుంచి సహాయము ఇయ్యటానికి వీలులేని షరతు కూడా ఉన్నది అందుచేత ఏ చిన్న కార్యాన్ని sanction చేయాల్సినప్పటికి కూడ, అది పదివేలవరకు వారు సహాయం చేయాల్సింది కానివ్వండి, లేదా వెయ్యి రూపాయలకు లోపుగా అందజేయవలసిన సహాయం కానివ్వండి, ఇవి అన్నికూడ ప్రభుత్వం వరకు పోయి ప్రభుత్వ level లోను, Secretariat level లోను sanction చేయవలసివస్తుంది. కానీ, మరిజిల్లా లెవల్ లో చేయడానికి District Collectors కు ఏమీ discretion ఉన్నట్లు నాకు కనుపించడం లేదు. గాని District అధికారులకు అయిదు వేల రూపాయలవరకు discretion ఉంది అని అంటున్నారు. చాల సంతోషం ఎందుచేతనంటే ఆ విధంగా discretion లేకపోతే ప్రతి ఒకటి కూడ ప్రభుత్వంవారికి పోవలెనంటే, అందులో అనేకమైన చిక్కులు ఉన్నాయి. కాని, ఈ రోజువరకూ ఈ కార్యక్రమాలు సరిగా సత్వరంగా ఎందుకని సరియైన కార్యక్రమాలు నిర్ణయించినట్లు నాకు కనిపించడంలేదు. నాకు తెలుసు. మా జిల్లాలో అనేకమైనటువంటి ఈ అభివృద్ధి పనులు sanction చేసినప్ప టికి అవి ఇంకా నిర్వహించేదానికి ప్రారంభమే కావడంలేదు. దానికి ఈ పనులు ఎవరు నిర్వహించాలి అనేది ఇదమిద్ధంగా ఈ రోజువరకు నిర్ణ యించకపోవడమే కాక ఇంకా జిల్లా level లో కూడా నిర్ణయం కాక పోవడం జరుగుచున్నది. ఒక రోడ్డువిషయమే తీసుకుంటే, దానికి అంచనాతయారు చేసేటటువంటిది రెవిన్యూ డిపార్టుమెంటుక్రింద ఉందిగనుక ఈ రోజు మైనరు ఇరిగేషన్ ఓవరుసీరు అంచనా తయారుచేసి ప్రభుత్వానికి పోయి దానికి sanction వచ్చిన తర్వాత, తీరా అది నిర్వహించేది Highways Department కు పోతే అసలు minor irrigation overseer కు రోడ్డు estimate తయారుచేసేదానికే తెలియదుగాబట్టి ఇందులో తప్పులున్నాయి, approve చేయడానికి వీలులేదని Highways Department వారు చెప్పుతున్నారు. ఈలాగే అనేకమైనటు వంటివి జరుగుతున్నవి అందుచేత నేను ప్రభుత్వాన్ని అర్థించేది ఏమంటే ఈ కార్య విధులు ఎవరు సాగించాలి అనేటటువంటిది సత్వరంగా నిర్ణయం చేసి, అవసరమైనట్లయితే, ప్రత్యేక సిబ్బంధిని వేసి సత్వరంగా సాగించవలెనని కోరుతు న్నాను తరువాత ఈ జాతీయ విస్తరణ కార్యక్రమాలు, అనేకమైన నేషనల్ extension service blocks మన స్టేటులో ప్రారంభించుకొన్నాము ఇంకా అనేకము ప్రారంభం కానున్నవి కాని ఒక్కొక్క జాతీయ విస్తరణ ప్రణాళిక ఉన్నటువంటి ప్రాంతములో మూడు సంవత్సరముల లోపల 7½ లక్షల రూపా యలు ఖర్చుపెట్టుటకు అవకాశము ఉంది ఈ 7½ లక్ష రూపాయలు కూడ అనేక విధమైన పద్దుల క్రింద విభజింపబడి, ఫలాన, ఫలాన కార్యాలకు ఇంత మొత్తం ఖర్చు చేయాలని నియమింపబడి ఉంది. వాటిలో స్థానిక అభి వృద్ధి కార్యాలకు, రోడ్లు, మంచినీటి వసతి కల్పించుకోవడం, ఇతర ఏదైనా పనులకు సంబంధించి నంతవరకు 1½ లక్ష వరకు మాత్రమే ఖర్చు చేయడానికి, అందులో అవకాశం ఉంది అది 1½ లక్షల రూపాయల వరకే అనేది ఉంచినట్లైతే నిజంగా ఏ national extension block కార్యక్రమం కూడ, మూడు ఏండ్లవరకు

జరుగవలసి నటువంటి అవసరం ఉంటుంది అని నేను అనుకోటంలేదు. అందుచేత ఈ రోజు అనేకమైన కార్యాలకు ముందు వస్తున్నటువంటి గ్రామాలకు, ప్రజలకు ఇంకా అధిక సౌకర్యాలు చేకూర్చే దానికి ఈ మొత్తమును కనీసం 2 లక్షల వరకైనా పెంపొందించే దానికి ప్రభుత్వ ప్రయత్నం చేయ్యాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. బహుశ ఇది కేంద్ర ప్రభుత్వం వారి కార్యక్రమం. వారు ఈవిధంగా నిర్ణయించేసి ఉంటే ఉండవచ్చును. అయినప్పటికి మనం ఈస్థానిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని కేంద్రప్రభుత్వం వారికి వ్రాయడంజరిగితే వారు అంగీకరిస్తారని నేను అనుకొంటున్నాను ఆ విధంగా చేయమని చెప్పి నేను ప్రభుత్వానికి సలహా చెప్పుతున్నాను. తరువాత జిల్లాలలో పరిపాలనకు సంబంధించినంతవరకు, శాసన సభ్యులు శ్రద్ధ తీసుకొని నెరవేర్చవలెనని అనుకొన్నప్పటికి ఈరోజు దీంట్లో జరుగుచున్న ఆలస్యం ఇంతా అంతా కాదని ప్రత్యేకంగా నేను చెప్పవలసిన అవసరం లేదు శాసన సభ్యులగు మేము జిల్లా అధికారులకు ఉత్తరములు వ్రాస్తే వాటికి జవాబు రావడంలో ఆలస్యం జరుగుచూ ఉంటుంది కాని ఒకటి రెండు సార్లు వ్రాసినప్పుడు, జవాబు వచ్చినా కూడా the matter is under consideration అనో, ఆలోచిస్తున్నాం అనో ఇటువంటి జవాబు వస్తుందిగాని ఇదిగో మీరు వ్రాసిన విషయం మీద ఈ చర్య తీసుకొన్నాం ముందు ఈ చర్య తీసుకొంటాం అని వ్రాసినట్లు ఇంతవరకు ఎక్కడకనబడలేదు అందుచేతప్రభుత్వం శాసనసభ్యులవరకైనా వారు ప్రజాసమస్యలను కలెక్టర్లదృష్టికి తెచ్చినపుడు వారు ఆవిషయాన్ని గురించి నిర్దిష్టంగా ఉన్నటువంటి information అంతాకూడా శాసన సభ్యులకు అందచేసేటటువంటి విధానాన్ని అమలు పెట్టవలెనని నేను విజ్ఞప్తిచేస్తున్నాను కనీసం ఈరోజు జిల్లాలలో జిల్లా planning committee లు ఉన్నవి మనకు ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ప్లాన్సు అంతా కూడ తయారు చేయడం అయిపోయింది కాని ఈ planning committee లకే మరింత అధికారం ఇచ్చి ఈ రోజు శాసన సభలో ఎట్లైతే ప్రభుత్వ మంత్రి వద్ద నుంచి ఫలానా విషయంలో ఏమి జరిగింది అని అడిగినప్పుడు, వాండ్లు ఎట్లా సమాచారం చెప్పుతున్నారో అదేవిధంగా జిల్లా planning committee లకు మరింత అధికారం ఇచ్చి, అన్నిశాఖలకు సంబంధించి నటువంటి జిల్లా అధికారులు ఆ planning committee లో ఉండడం తటస్థించుతుంది గనుక, వారు ఫలానా తాలుకాలో ఫలానా విషయం ఏమైందో చెప్పడానికి అవకాశం ఉండేటట్లుగా ఈ planning committee లకు సూచనలు చేసినట్లయితే మరింత మాకు ఎక్కువగా ప్రభుత్వంతో జరిపే correspondence తగ్గిపోవడానికి వీలు ఉంటుంది. తిరుగామేము ప్రజలతో ఇదిగో మేము planning committee లో ఈ information తెచ్చాము, ఇంతవరకు ఇదిజరిగింది, మీరు ఈవిధంగాచేస్తే నెరవేర్చుకొనడానికి అవకాశం ఉంటుంది అని చెప్పడానికి వీలు ఉంటుంది అని నేను అనుకొంటూ ఉన్నాను

అంతేకాకుండా, ఈ రోజు District Planning Committees ఏవిధంగా ఉన్నాయో, అదేవిధంగా తాలూకా level లో Taluk Planning Committees ను వేసి, అందులో అనధికారులు ఉండేటటువంటి విధానాన్ని అమలుపరిస్తే బాగుంటుందేమో ననే సలహాఇస్తున్నాను. ఇంకొక ముఖ్యమైన విషయం ఈ సందర్భంలో తెలియచేస్తున్నాను. ఎక్కడైతేఈతాలూకాPlanning Committees ఉన్నాయో

అవి ఈద్వితీయ పంచవర్ష ప్రణాళికకు కావలసినటువంటి కార్యక్రమములను తయారు చేసుకోడానికోసం, వాటి నియామకం జరిగిందిగాని, ఎక్కువమొత్తం నిధి మించి నట్లుగా లేవు.

The Hon. Sri K. VENKATA RAO. Planning కు సంబంధించింది మాత్రము చెప్పండి. అదీ, ఇదీ, వేరువేరుగా చెప్పాలి, కలిపి చెప్పకండి.

Sri P RANGA REDDI : ఈ Five Years Plan గాని, Planning గాని ఇవన్నీ లేనప్పుడు కూడా ఈజిల్లా Planning Committees ఉన్నాయి. నేను వాటినిగురించి, తాలూకా లెవెల్ లో ..., ... Planning Committees పెట్టాలని సూచిస్తున్నాను.

తరువాత పెద్ద ప్రాజెక్టులుగాని, చిన్నప్రాజెక్టులుగాని లేకుండా, చెరువుల ఆధారము కూడ లేనటువంటి ప్రాంతాలు ... అనేకము ... రాష్ట్రంలో కన్పడు తున్నాయి.

Mr. SPEAKER:— అదివేరే డిమాండు క్రింద వస్తుంది.

Sri P. RANGA REDDI·— నేను ఒక point చెప్పుతున్నాను· ముందు well subsidies అనేవి ఇచ్చి బావులు త్రవ్వడానికి ప్రభుత్వం ఉచితంగా సహాయంచేస్తూ ఉండేది కనుక, ఇప్పుడుకూడ, ఈపెద్ద, చిన్న ప్రాజెక్టుల సౌకర్యముగాని, ఇతర నీటి సౌకర్యముగాని లేనిప్రాంతాలలో, గిరిగి ...టువంటి సహాయముచేసే విధానాన్ని అమలుజరుపవలసిందని కోరుతున్నాను. ... అది అమలుపెట్టినపుడు దానికి ఒక నియమంలేకుండా, నూరు ఎకరాలు, ... వందల ఎకరాలుఉండి అధిక ఆదాయంవచ్చే రైతులుకూడ ఈసహాయము కావాలంటే, వారికి ఇవ్వడంజరిగింది. ఆవిధంగా ఇప్పుడుజరుగనుంటే ఒకనియమముంపెట్టి ...రైతు లకు బావులు త్రవ్వటానికిగాను, కొంతడబ్బు ఉచితంగాను కొంత అప్పురూపంగాను ఇచ్చినట్లయితే నీటి సౌకర్యంలేని రైతులకు చాలాఉపయోగంగా ఉంటుందని మనవి చేస్తున్నాను

తరువాత ఇంకొక విషయం మనవి చేయవలచుకొన్నాను. ఇక్కడ మన కోస్తాలో కొన్నిచోట్ల తాలూకా కేంద్రమొకటైతే, ఆతాలూకా పేరు ఇంకొక టవుతున్నది ఇప్పుడు ఈజిల్లాలో, ఆర్లగడ్డ తాలూకా కేంద్రమైనప్పటికి, సిద్వేల్ తాలూకా అని పిలువబడుచున్నది అదేవిధంగా గిద్దలూరుతాలూకా కేంద్రముయి ఉండగా, కంభంతాలూకా అని పిలువబడుచున్నది. ఇదేవిధముగా అనేకచోట్ల కోస్తాలో ఉన్నది. దానివల్ల పరిపాలనలో ఇబ్బంది కలుగుతుంది. ప్రజలకు ఉత్తర ప్రత్యుత్తరాలు ఇవ్వడంలోకూడ ఇబ్బంది కలుగుతున్నది. కనుక అటువంటిది లేకుండా, ఎక్కడైతే తాలూకా Head quarters ఉంటుందో ఆప్రాంతం పేరే ఆతాలూకాకు కలుగజేసినట్లయితే బాగుంటుంగని మనవి చేస్తున్నాను.

* The Hon. Sri K VENKATA RAO —అధ్యక్షా, ఈ XI Demand క్రింద సాధారణముగా నేను మాట్లాడవలసిన అవసరం లేదు. కాని ఇవ్వబడినటు వంటి cut motions లో, 1, 6, 18 వ cut motions నాక్రింద ఉన్నటువంటి శాఖలకు సంబంధించినవి కనుక, వీటిని గురించి కొంత వివరమైన సంజాయిషీ సభ్యులకు తెలియపరచు ఉద్దేశంతోటి ఈ అవకాశాన్ని పుచ్చుకొంటున్నాను.

ఇప్పుడు చాలామంది సభ్యులు, cut motions పెట్టినవారు, ఇతరులు కూడ, ఈ Demand గురించి మాట్లాడారు ఇది ప్రస్తుతము దేశములో జరుపబడుచున్నటువంటి community developments కు చెందింది Community development, Planning ఈ రెండు వివిధమైన subjects గా ఉన్నాయి. Planningలో community development ఒక భాగము, కాని Community development ఒక వేరే subject క్రింద ఆలోచించ వలసియున్నది అందువల్ల planning గురించి ఈ ఉన్న నాలుగు గంటలలో ఎక్కువ కాలము వినియోగించ దలచలేదు. 2, 3 తారీఖులలో, 3 వంతులు, చర్చ జరుగుతుంది అప్పుడు ఇంకా నేను వివరాలు చెప్పటానికి అవకాశం ఉంటుంది ఈ వేళమటుకు ఒక development కు సంబంధించిన cut motions గురించి మనవి చేస్తున్నాను

మన రాష్ట్రంలో 2 Community Projects, 2 Community Development Blocks, 27 National Extension Service Schemes ఉన్నాయి Community Projects ను United Province లో పెట్టారు, ఒక నిర్దేశించిన నటువంటి భాగములో 65 లక్షలు మొత్తం ఖర్చుపెట్టి అక్కడ ఉన్నటువంటి వారందరి వికాసానికి తోడ్పడమే దీని ఉద్దేశ్యము Community Blocks అంటే సుమారు 15 లక్షలు అక్కడ ఖర్చుపెట్టి చేసే విధానము National Extension Service అంటె 7½ లక్షలుఖర్చు పెట్టి అక్కడ వికాసానికి తోడ్పడే విధానము. ఈ సందర్భంలో ఒక ముఖ్యమైన పునాది సిద్ధాంతాన్ని అందరు గుర్తించాలి గవర్నమెంటు పెట్టేటటువంటి ప్రతిఖర్చు ఈ మూడు స్కీముల క్రింద పెట్టడంలేదు వివిధ పనులకు, అనగా రోడ్లకు, కాలువ లకు, పరిపాలనకుఅన్ని రకాలపనులకు అన్ని Heads ఉన్నాయి ఈ స్కీములు వాటికి జతపరచి ఉన్నాయి అంతేకాని అన్ని పనులు దీని క్రిందనే జరుగుతున్నాయనే అభిప్రాయ పడనక్కరలేదు. ఇది additional amount మాత్రమే మామూలుగా జరిగే పని సరిపోదని, ఇది దానికి జతపరచి మొత్తం కార్యక్రమాన్ని దీనిలో క్రోడీకరించి కేంద్రీకరించి నటువంటిది అని మనము మొట్టమొదట గుర్తించ వలసియున్నది. ఈ సందర్భంలో ఇంకొక ముఖ్యమైన విషయం మనవి చేస్తున్నాను వెళ్లినకొద్దీ ఒక్క National Extension Service Blocks మాత్రమే మిగులుతాయి ఈ పైన Community Projects, Community Development Blocks వచ్చే సెప్టెంబరు 30 వ తేదీ తోటి మూడు సంవత్సరములు పూర్తిఅయి ముగించ వలసియున్నది కాని ఇదివరకు, మొదటి సంవత్సరంలో Community Projects అంటే ఏమిటో అర్థం కాక, ఇక్కడ తగినటువంటి ఏర్పాట్లు అన్నీ ముందుముందు చేయక పోవడం వల్ల, కార్యక్రమం 3 సంవత్సరములు ఉధృతంగా జరగక ఆ సొమ్ము అంతా ఖర్చుపెట్టలేకపోవడంచేత, దీనికి ఒక సంవత్సరం extension అడిగాము మళ్ళీ వచ్చే సెప్టెంబరు (1956) నెల ఆఖరు దాకా ఇదివరకు చెప్పినటువంటి సొమ్మును ఖర్చుపెట్టడానికి గాను Government of India ఉత్తరువుఇచ్చారు. ఎక్కడైతే Community Development Blocks, Projects పూర్తి అవుతాయో ఈ కాల పరిమితిలో అవన్నీ కూడ Extension Blocks క్రింద మార్చి వేస్తారు. అందుచేత 31-10-56 నాటికి నిలచివున్నటువంటి Community Projects, Blocks అన్నీ National Extension Service క్రింద మారిపోతాయి. అంటే ఇప్పుడుఉన్న National Extension Service Blocks వచ్చే అయిదు సంవత్సరములలో ప్రతిగ్రామాన్ని కూడ తీసుకునేటట్లు పూర్తి

చేయాలని ఇప్పుడు మనము plans వేసుకొన్నాము ఇంకా లో ఇంకొక విషయం తెలియచేయవలసి యున్నది ఇప్పుడు National Extension Blocks 27 ఉన్నాయి ఈమూడు సంవత్సరములు పూర్తి అయ్యేటప్పటి, ఆ బ్లాకులో మనము National Blocks ను Intensive Development క్రింద, ఆ బ్లాకు 7½ లక్షలకు బదులు 15 లక్షలకు ఏర్పాటుచేయడం జరుగుతుంది. అలా ఏర్పాటు జరుగుతుంది ఈపరిస్థితిలో నేను ఒక విషయం మనవిచేస్తున్నాను 27 National Extension Service Blocks ఉన్నాయి మొన్న 1వ తేదీ April, సంవత్సరానికి మొదటిదినము, మా యొక్క మంత్రివర్గము ఏర్పడినది (రెండురోజులు ముందనుకోండి) April 1వ తేదీ నుంచి రేపువచ్చే April ఒకటవ తేదీ దాకా ఈసంవత్సరంలో 38 National Service Blocks పెట్టుకొనే హక్కు మాకుఉన్నది కాని National Extension Service Block ఒక సిద్ధాంతంమీద ఏర్పడింది ఇతరదేశాలలో ఇది పరిశోధనచేయబడింది కాబట్టి ఇది ఈ స్వరూపములో ఉంటేనే డబ్బుఇస్తాము అని అంటున్నారు. ఆస్వరూపములో మార్పు తీసుకురావడానికి ఇంకా అనుమయం రాలేదు. కొంత కాలము పరిపక్వం అయినతరువాత, మనకుఉన్న కష్టసుఖాలను చెప్పి దాన్నిస్వరూపాన్ని మార్చవలసి యుంటుంది. దానికి డబ్బుఇచ్చి పుచ్చుకొనేంతటి అధికారము అక్కడనుంచి కేంద్రానికి రాలేదు. అందువల్ల వారిచ్చిన స్కీమును మనము purchase చేస్తున్నాము. దానిప్రకారం ఇంతమంది village level workers, ఇంతమంది extension officers, ఇంతమంది Development Officers ఉండాలి అనేనిర్ణయం ఉన్నది. వారికి ఏలాంటి training ఇవ్వాలి అనికూడా నిర్ణయం ఉన్నది. Village level workers కు 18 మాసాలు training ఇవ్వబడుతుంది. B. A. వాళ్ళైనా సరే School Final వాళ్ళైనాసరే, అందరిని తీసికొని వీరందరిని కేంద్రీకరించి వారు చెప్పిన పద్ధతిలో వ్యవహారము చేస్తున్నాము.

ఈరోజున ఆవిధంగా training అయినవారు, మనరాష్ట్రములో లేరు. మనకు యీనిమిషములో లేరు ఈ 38 blocks మనకు సిద్ధం అవుతున్నవి. కాని వచ్చే 2, 3 నెలలలోపుగా ఆరుబ్లాకులు మాత్రం తప్పకుండా ప్రారంభించుతాము. ఈ ఆరింట్లో మూడుబ్లాకులు తుంగభద్ర ఏరియాలో పెట్టడానికి వారు శాంక్షను చేశారు తక్కిన 3 బ్లాకులు యిప్పుడు National Rural Water Supply Schemes పెట్టినటువంటి నాలుగు తాలూకాలలో పెట్టటానికి ప్రయత్నము చేస్తున్నారు. విశాఖపట్టణంలో యీ Rural Extension Scheme ల క్రింద సుమారు 20 లక్షలు ఖర్చుచేస్తారు. అక్కడ మంచినీటి సౌకర్యాలు కావలసిందిగా యీ వుదయము యెవరోసభ్యులు కొంతమంది మాట్లాడారు. సంవత్సరానికి నాలుగుచొప్పున పెట్టటానికి ప్రయత్నం చేస్తున్నాము. ఈ సంవత్సరములో విశాఖపట్టణంలోనూ, పల్నాడు, కదిరి, పత్తికొండ యీ నాలుగు ప్రదేశాలలో పెట్టుతారు. ఇవన్నీ తిరుత్తనికంటె యింకా చాలా వెనుకబడివున్నవి అందువల్ల ప్రస్తుతానికి కార్వేటినగర మహారాజులను అవతలవుంచి యీ areas ను ముందు పట్టుకోవడం జరిగింది. కారణం యేమిటంటే అక్కడ మహారాజులున్నారు. ఇక్కడ పేదలున్నారు. నాకు ఆ మాటలు సరిగారావడంలేదు, బీదప్రజానీకం, పేద ప్రజానీకం అని సభ్యులు అంటూ వుంటారు. నేను కూడా పేదవాడినే అయినా నాకు ఆమాటలు పూరకనే చెప్పటానికైనా సరిగా

రావడం లేదు నాకు బాగా అలవాటులేదు ఎక్కువగా మనుష్యులు లేని ప్రదేశాలేవున్నవి ఆవిషయము అందరికీ తెలుసు పత్తికొండ తాలూకాలోనే కాదు కొన్ని ఇతర ప్రాంతాలల్లోకూడ తగ్గుతున్నది దేశం అంతటా population పది సంవత్సరాల కొకపర్యాయము నూటికి 15%, 14% ఎదుగుతుంటే పత్తికొండలో నూటికి 10 మందితగ్గుతున్నది అందుచేత ఆ ప్రాంతాలు select చేయబడినవి అందువల్ల వెనుకబడ్డ ప్రాంతాలకు వెళ్లవలసి వచ్చింది విశాఖపట్టణంలో పెందుర్తి అనే చోట యింత వరకూ ఒక block పనిచేస్తున్నది అది తప్పించి మిగిలిన పల్నాడు, కదిరి, పత్తికొండ తాలూకాలలో మూడు బ్లాకులు వెంటనే పెట్టబోతున్నాము మిగిలినవి 32 వున్నవి ఇప్పుడు training యిస్తున్నవారిలో నుంచి, కొత్తగా మైసూరు State నుంచి వచ్చిన Demonstrators, వీరు కాక యిప్పుడు సర్వీసులోవున్న వారిని అప్పుపుచ్చుకొని మొత్తం అందరిని యీ సంవత్సరము ఆఖరులోగా 25 బ్లాకులలో పెట్టాలి అయిదు, ఆరు బ్లాకులు పోతే పోవచ్చు మిగిలిన బ్లాకులు అయినా మనరు అనుకూలంగా తీసుకొని రావాలని అనుకుంటున్నాము మిగిలిన 25 బ్లాకులు మనకు అనుకూలంగా లేకుండా పోతాయేమోనని వీటిని ఏఏ జిల్లాలలో పెట్టాలో, దానికి సంబంధించి మొన్న సభ్యులు అడిగినప్రశ్నకు సమాధానంగా, నేను ఆరు conditions చెప్పాను ఆప్రకారం యేర్పాటుచేశాము. ఇదికాక యింకొక 25 బ్లాకులు ఫిబ్రవరిలో వస్తాయో, లేక ఏప్రియల్‌లోవస్తాయో నేను చెప్పలేను గాని అంతా వస్తాయి ఇవన్నీ రాష్ట్రమంతటా మాత్రం వెళ్ళుతాయి ఈ రోజు వుదయమున ఒక సభ్యుని వాదనలో వెనుకబడిన ప్రాంతాలని అన్నారు ఇంతవరకూ యీ 27 బ్లాకులలిస్టు మీరు చదివినట్లైతే కొంచెము హెచ్చు తక్కువగా ఇవి delta area లోలేవనే చెప్పాలి శ్రీకాకుళం, ఆముదాలవలస, పెందుర్తి, నక్కపల్లి, కోటవురట్ల, సబ్బవరం, కోరుకొండ, రాజానగరం, చింతలపూడి, దెందులూరు, పోలవరం, తిరువూరు, నూజివీడు, ఒంగోలు. వెంకటాచలం, పొదలకూరు, నగరి, పల్లెపట్టు, జమ్మలమడుగు, ఎర్రగొండిపాలెం, ఆలూరు, కర్నూలు, గిద్దలూరు, మడకసిర, హిందుపూరు, రొద్దం, యివన్నీ మరకప్రాంతాలు వీటిలో ఒకటో రెండో తప్ప తక్కినవి అన్నీ వెనుకబడిన ప్రాంతాలు అందువల్ల వెనుకబడ్డప్రాంతాలు త్రోసివేసిముందుబడ్డ ప్రాంతాలు తీసుకున్నారనేవాదనలో సారంలేదు ఏదో వూరకనే చెప్పటం కొంతమందికి అలవాటు అయిపోయింది పెద్దప్రజానీకంతోగూడా, వెనుకబడిన ప్రాంతాలు అని చెబుతారు అయితే వెనుకబడినవి లెక్కలోకి తీసుకుంటే, మొత్తము ఆంధ్రరాష్ట్రములో ఏ 13 తాలూకాలో తప్ప, మిగిలిన 96 తాలూకాలు అన్నీగూడా వెనుకబడినవే అందువల్ల నేను మొన్నటిదినమున కూడా చెప్పాను. Auto-psychology అని కొంతమంది అంటారు. అంటే నీవు తప్పుతప్పు అనుకుంటూంటే, అది తప్పే అవుతుంది. మంచిమంచి అనుకుంటే, అది మంచిదే అవుతుంది అదే మాదిరిగా మనమందరం ముందుకు వెళ్ళుతున్నామనుకుంటె, ముందుకే వెళ్ళుతాము. ఆంధ్రరాష్ట్రం అంతా సశ్యశ్యామలం అవుతుంది. అందుచేత, మీరు ఫలానాచోట కావాలని అడగండి అంతేకాని, దానికి విశేషణము, విశేష్యము చేర్చడము ఎందుకు? తరువాత యింకొక విషయము జరిగింది [Interruption - అది అంతా డాక్టరు వద్ద నేర్చుకోవాలి. నేను మినిష్టరును గాని, డాక్టరునుగాదు]

ఇంతేకాకుండా tribal areas కొన్ని వున్నవి పోలవరంలో ఒకటి, అరకువ్యాలిలో ఒకటి ఇవిరెండూ వున్నవి ఒకటి అయిపోయింది పోలవరంలో మొదలుపెట్టారు అరకువ్యాలీలోది మొదలు పెట్టపోనున్నారు ఇవి కాకుండా 275(1) క్రింద tribal areas కు యిచ్చిన ప్రత్యేకమైన గ్రాంటు క్రింది అక్కడ కూడా ప్రత్యేకంగా వారికి ఉపయోగమైన పనులు అన్నీ జరుగుచున్నవి ఇంకా యీ 27 బ్లాకులలో ఒక సంవత్సరము వయస్సు వున్నవి ఇరవై రెండు అయిదు నెలలు వయస్సుగలవి అయిదు అందువల్ల యింకా గారడి ప్రకారం progress చేయడానికి వీలులేదు. ఇంకా మనం early stages లోనే వున్నామని మనవి చేస్తున్నాను ఇంతవరకు N. E S. బ్లాకుల క్రింద మనము ఖర్చు పెట్టిన మొత్తం లెక్కల ప్రకారము స్వల్పమేనని అనుకోవాలి యీ సంవత్సరంలోనే జనవరినుంచి మార్చినెల ఆఖరు వరకూ ఖర్చు ఎక్కువ అయింది. మరల మార్చినుంచి మే నెల ఆఖరువరకు ఖర్చు ఎక్కువయింది జూన్ నెల లెక్కలు ఇప్పు 26వ తేదీగాని రావు. అంతకూ కట్టిన స్వల్ప మొత్తాలు అనుకున్న ప్రకారం లేవు. ఇటీవల యిప్పుడు వస్తున్న ఈ 34 లక్షలలో మొట్టమొదట సంవత్సరం ఖర్చుపెట్టలేము రెండవ సంవత్సరములో ఒక లక్షరూపాయలే ఖర్చుపెట్టుతున్నారు ఇప్పటి కప్పుడే 15 నుంచి 16 లక్షలు వరకు వెళ్లాము. రేపు మార్చినెల ఆఖరుకు ఈ సంవత్సరం పూర్తి అయ్యేటప్పటికి, యీ సంవత్సరములో యిచ్చిన allotment ఏమీ గూడా మిగలదు. కాని పాత allotment పోయిందని అనుకోవద్దు. అందుకు నేను చెబుతున్నాను పాత allotment క్రింద ఖర్చుపెట్టని డబ్బు మనము ఖర్చు పెట్టుకోవచ్చును ఇండియా గవర్నమెంటువారి permission తెప్పించుకున్నాం. అందుచేత అందులోది ఒక రూపాయిగూడా పోలేదు ఆ రూపాయలు మనం ముఖ్యంగా ఖర్చుచేయడానికి అవకాశం వున్నది. రేపు దీని విషయములో debate వచ్చినప్పుడు అన్ని వివరాలు మీకు మనవి చేస్తాను. ఇప్పుడు చంద్రమౌళిగారి టైము నేను పుచ్చుకోవటము ధర్మముగా వుండదు.

ఇంకొకవిషయం . Public నుంచి వచ్చే contribution విషయములో వాళ్ళుయివ్వలేక కష్టపడిపోతున్నారు అందువల్ల యిది ఎక్కువగావున్నదని చెబుతు న్నారు. దాన్నిబట్టి మీరే గ్రహించవచ్చు ప్రతిచోటగూడా public నుంచి వచ్చిన response సంతోషదాయకముగా వున్నదని చెప్పటానికి నేను గర్వపడు తున్నాను ఇంతేకాకుండా Local development works వున్నవి Village development works వున్నవి. Village development works కు Government of India శాంక్షను చేసిన మొత్తం మూడు లక్షలు మాత్రమే ఈ మొత్త ములోనుంచి రెండు లక్షల తొంభై వేలకు అరవై ఒక్క works కు సిఫార్సు చేశాము ఈ అరవై ఒకటింటిలోని పనులకు వ్యవహారాలు యిప్పుడు నడుస్తూ న్నవి ఇక Local development works లో 939 works రాష్ట్రము మొత్తము మీద నడుస్తూన్నవి ఈ డబ్బును గురించి, నేను వచ్చేటప్పట్లో నా మిత్రులు శ్రీ వి. రంగారెడ్డిగారు కొన్ని విషయాలు తమరు మనవిచేస్తున్నారు. దీనికి వీరు కోరినప్రకారం, ఆ వెనుకబడిన ప్రాంతాలన్నిటికి ఒక Special weightage యిచ్చాము. Government of India వారు మన రాష్ట్రంయొక్క జనా భాలెక్కల ప్రకారం యిన్ని లక్షలని sanction యిస్తున్నారు. అని లెక్కల ప్రకారం distribution చేస్తే వారు వెనుక, వీరు ముందు, ఆ

ఏదోపర్మనెంటుగా argument చెబుతూనే వుంటారు. అందువల్ల యేమిచేశామంటే, 75% population basis మీద అన్ని జిల్లాలుకుకూ, మిగిలిన 25% వెనుకబడిన ప్రాంతాలకని weightage యిస్తూన్నాము. అందువల్ల 50—50 క్రియరో అయిపో యింది ఈరకంగాdistribute చేసుకొని వెళ్లితే, ప్రతి జిల్లాజిల్లాకు వుండేతేడా ఏమిటంటే బాగా తక్కువగా ఉండే దానికి మూడులతులు, ఎక్కువగా వుండేదానికి నాలుగులతులు ఈతేడాలో పని నడుస్తున్నది ఇందులో నేను సగర్వంగా చెప్పేది యేమిటంటే గత quarter అంటే మార్చి 31వ తేదీ మొదలు జూన్ 30వ తేదీ వరకూ, ఒక్కొక్క Quarter లో percentage చాలా పెరిగింది నేను అందు చేతనే ధైర్యంగా చెబుతున్నాను. అందుచేత వచ్చే సంవత్సరం మార్చి ఆఖరుకు మనకు యిచ్చిన గ్రాంటు క్రింద యేదికూడా తిరిగి వెళ్లిపోకుండా చూస్తు న్నాము ఈసందర్భములో యింకొక విషయము ప్రభుత్వమువారి తరఫున నేను మనవిచేసేది యేమిటంటే, యిదివరకు మనము ఖర్చుపెట్టుకొనగా వున్న మిగుళ్లు- అంటే నావద్ద వాటి వివరాలు, అంకెలు, ఏఏ జిల్లాలో ఎంతెంత ఖర్చుపెట్టామో అవన్నీ యిప్పుడు నాచేతిలోవున్నవి- అవి యిప్పుడు చేసుకోవచ్చు ఉదహరణకు నేను నెల్లూరు జిల్లా చెబుతున్నాను. నెల్లూరుజిల్లాలో ఆడబ్బు అంతా ఖర్చుపెట్టి మరల 118 స్కీములు యిప్పుడు వారికి పంపించాము అంటే ప్రత్యేకంగా నేను ఎందుకు చెబుతున్నానంటే, యివన్నీగూడా సగము చొప్పున మనకు యిచ్చిన డబ్బు స్కీములని.

నెల్లూరుజిల్లాలో ఇచ్చినడబ్బు అంతాఖర్చుపెట్టి మళ్ళీ 118 స్కీములుఇప్పుడు పంపారు. ఇవన్నీకూడా మనకు సగముచొప్పున డబ్బుయిచ్చిన స్కీములే ఇలాడబ్బు యిచ్చిన వాటిగురించి ఇవాళ మనము ఏపోజిషనుకు వస్తున్నామంటే అధమపక్షము ఒకయేడాదిలో గవర్నమెంటు ఆఫ్ ఇండియా వాళ్ళుయిచ్చినగ్రాంటుసగముగూడా యిస్తామన్న వాళ్ళకుకూడా యిచ్చేస్థితిలో లేము ఇవన్నీ డెల్టాప్రాంతాల్లో జరిగే పనులుకావు. మెరకప్రాంతాల్లో జరిగేపనులే శ్రమదానం ఎక్కువగాచూపడంవల్ల, రాయిరప్ప యివ్వడంవల్ల, పనిముట్లు ఇవ్వడమువల్ల కొద్దిగాడబ్బు యివ్వడమువల్ల ఈ కార్యక్రమము సాగుతుంది ఇదిచాలా సంతోషమైన విషయము మనకుబాగా డబ్బుదొరికితేగాని ఈకార్యక్రమం అమలుజరుగదు ఈరకమైనపనులకు రెండవపంచ వర్ష ప్రణాళికలో ప్రధానమైన స్థానముయిచ్చి ఏర్పాటుచేయుటకు ప్రయత్నాలు చేస్తున్నాము List of works 9వందలు వున్నాయి యివన్నీ చదివితే మీఅందరికి విసుగ్గావుంటుంది. రాయదుర్గం మెంబరు "మేము యిండ్లను వేపతోకట్టుకుంటాం, మీరు లేకుఎందుకు కావాలంటారు" అని అడిగారు ఇక్కడ లోకలు మెటీరి యల్‌కు తప్పకుండా preference ఇవ్వాలి మీ యిష్టమువచ్చిన మెటీరియల్ వుపయోగించుకోండి కాని కట్టినయిండ్లను స్థిరంగావుండేటట్లు చూచుకోవాలి మావాళ్ళు మట్టితోను, సిమెంటుతోను యిండ్లు కట్టుకుంటారు. అది చాలాకాలం వుండాలని మనం చాలాధనం వెచ్చిస్తున్నాము కాని దానికికొంత soundness వుంటే చాలుఅని కోరారు. వాళ్ళు వేపసంగతి కూడా చెప్పారు నేను information gather చేసుకువచ్చాను వేపతోటి తలుపులు, కమ్ములుచేస్తే నిలుస్త వేకాని, భీమ్ముక్రింద నిలవవనిచెప్పారు ఈవిషయం నాకు యింజనీర్లు చెప్పిందే కాని నేను పరీక్షప్యాసుకాలేదు నేను మాట్లాడినదంతా ఏదో వెనకాల సైన్సు వున్నదని అరము. నేను యిండ్లు కట్టుకోలేదు. నేను యింకా 6 నెలలకు పుట్టుతా

వనగానే మావాళ్ళు ఇల్లుకట్టారు నేను పుట్టినతరువాత యిల్లేమీ కట్టుకోలేదు. ఈవిషయంలో నాకు అనుభవము ఏమీలేదు మాయింటికి వేపలేదు ఎలాగూ మేము వెనుకబడ్డవాళ్ళము కనుక నల్లమట్టి, చేమతోటి కట్టుకున్నాము అందుచేత యిన్నాళ్ళు వున్నాయి రామకృష్ణరాజుగారు యింకోవిషయం చెప్పారు ఈ local development works రాష్ట్రంలో యిచ్చారుకాని మైనరు ఇరిగేషను works చేసేవానికి రోడ్డువేయుడము చేతకాదు, అందుచేత పనిజరుగలేదు అని చెబుతున్నారు గతసంవత్సరమే ప్రతిజిల్లాకొక Assistant Engineerను ఇచ్చాము, ఒక్కొక్క నెలలో క్రమముగా యింకా Assistant Engineer ను, ఒక సూపరువైజరును, L D గుమాస్తాలను, U. D. గుమాస్తాలను పనిఅంతా చేయడముకోసము సిస్టమును perfect చేశాము ఈజిల్లాలో వాళ్ళంతా ఆగ్రహకు వెయ్యిగాచిగే ఏమీ ప్రయోజనములేదు రామకృష్ణరాజుగారు ఈరెండునెలలో జరిగిన పనినిగురించి ప్రభుత్వాన్ని బాగా అభినందించి యింకా పనిచేయించుకోవాలని కోరుచున్నాను. ఈపనులకు సంబంధించినంత వరకు ఎన్టిమేట్ల లోపమువల్ల వెనుకాడిపోయాయనే ఆటంకాన్ని పూర్తిగా తొలగించాము ఇంకా యిగ్గరిని వేసిపున్న డబ్బంతా వాళ్ళకు ఖర్చుపెట్టుతున్నారు అని district administration లో అంటారు. ఈ రెండు పాము తోక తిన్నది అన్న దానివలె వున్నాయి. ఆ సర్కిలు end కాదు. ఒకమూల జీతాలు ఎక్కువచేయమంటారు ఒకమూల వుద్యోగిస్తులను తగ్గించమంటారు ఇవన్నీ కుదరవు వాళ్ళవూహ పెద్దవుద్యోగాలు వున్నాయని. ఇంకా ఒక 7, 8 యేండ్లుపోతే 1000 రూ॥లు దాటిన వుద్యోగస్తుడు అంటూ వుండడు యిప్పటి సిద్ధాంతము ప్రకారము 100 వూళ్ళు, 60 వేల జనాభా, 150 చతురపు మైళ్ళు కలిగిన విస్తీర్ణము ఒక National Extension Block అవుతుంది కొన్నిచోట్ల ఎక్కువజనాభా వున్నారు కాబట్టి దానిని యింకా తగ్గించాలి వైశాల్యము, జనాభాను చూచి ఈరాష్ట్రముఅంతా విభజించడానికి ప్రయత్నం చేస్తున్నాము అందువల్ల సభ్యులు విమర్శనలుమాని సహకారం చేయాలి మంత్రులు ప్రచారముచేసినట్లు ప్రతిసభ్యుడు తమ నియోజకవర్గాలలో తిరిగి శ్రమదానము, ధనసహాయము యిప్పించేందుకు నిరంతరం కృషిచేయాలి యీరోజు మనకు ఖర్చుపెట్టుకోడానికి కొన్ని లక్షలధనము వుంది. దానిని సరిగాఖర్చు పెట్టించుకోండి కావలసిన స్టాఫ్‌ను కూడా మీకు యిచ్చినాము. ఎవరు ఎక్కువ ఖర్చుపెట్టించుకుంటారో వారికి వచ్చే సంవత్సరం ఈసభలో మా ముఖ్యమంత్రి గారితో చెప్పి ప్రైజు యిప్పిస్తాను, అందుకు ఒప్పుకోనకపోతే మా ఆశీర్వచనము అయినా పేరుచెప్పి ఇస్తాము

The Hon Sri B. GOPALA REDDI :— వారినే యివ్వమనండి.

The Hon Sri K. VENKATA RAO :—వారు వెనక్కుతీసే వారు కాదు వారినే యివ్వమంటే యిస్తారు ఆ సంగతి నాకు తెలుసు. ప్రతి మెంబరు తమ నియోజక వర్గంలో amount of contribution ఇచ్చి కేవలం పని చేయించుకుంటారో వారికి ఇక్కడ అధమపక్షం అభినందనలు అయినా ముట్టుతాయి. సాధారణంగా వచ్చిన విమర్శనలు అన్నింటికి జవాబు చెప్పాను. ఇంకా వివరాలు చెప్పడానికి వ్యవధి లేదు. పనులు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నది చేయించుకోవలసిన ధర్మము సభ్యులందరిపైనా యున్నదని చెపుతూ యింతటితో విరమిస్తున్నాను.

Sri R. B. RAMAKRISHNA RAJU :—అడిగింది అంతా యివ్వాలి.

Sri V. KURMAYYA :—అధ్యక్షా! పాయింటు ఆఫ్ ఇన్‌ఫర్మేషను సర్. యిప్పుడు ప్రభుత్వము నుండి National Extension Scheme లో డబ్బు హెచ్చుగా ఖర్చుకావడము లేదని పదేపదే వుద్యోగస్థులను అడగడము చేత ప్రజలను రాపాడించి శ్రమదానము పేరుతో పావలా పనిచేసి అర్థరూపాయి లెఖ్ఖలు వ్రాసి పంపిస్తున్నారు. ఇది ప్రభుత్వదృష్టికి వచ్చిందా? దానిని అరికట్టడానికి ప్రయత్నం చేస్తుందా?

The Hon. Sri K. VENKATA RAO :—మాదగ్గరకు ఏమీ రాదు. కూర్మయ్యగారి నియోజక వర్గంలో ఒక్క National Extension Block లేదు. నిరంతరము తిరిగే వారు కనుక ఎక్కడయినా సంజాయిషీ తెచ్చుకోవచ్చు. ఈ హౌసులో నాతో చెప్పేబదులు ఏదోఫలానా చోట అలా జరిగింది అని ఒక ముక్క చెబితే దానికి నేను ప్రతిక్రియ తీసుకునే వాడిని

* Sri V. KURMAYYA :—అధ్యక్షా! మనది Social Welfare State. ఆఫీసర్లు అందరికి కూడా ప్రజలపైన వాళ్లు సర్వెంట్సు అనే భావము లేకుండా వాళ్ల క్షేమము కోరి పనిచేయ వలసిన బాధ్యత వున్నది ప్రభుత్వం ప్రజల సహకారము కొఱకు ఎన్నో స్కీములు వేశారు. ఏమిచేసిననూ మొత్తంమీద జిల్లా ఆఫీసర్లు జిల్లాల వారిగా వ్యవహారములన్నీ కూడా సక్రమంగా ప్రజలనే దృష్టిలో పెట్టుకొని వారికి సేవ చేద్దామనే వుద్దేశ్యముతో వుండినా ప్రభుత్వము ప్లాను చేసిన స్కీములన్నీ కూడా అమలు జరుగుతూ వుంటాయి కాని చాలమంది సభ్యులు మాట్లాడిన తరువాత నాకు ఆజిల్లాల్లో వున్నటువంటి ఆఫీసర్లకు వారిలో వారికి కోఆర్డినేషను లేదని చెప్పినట్లు అనుభవమువల్ల తెలిసింది. మన పనులు ఒక్కొక్కటి ఒక్కొక department లో చేరివున్నాయి. P. W. D. వారు ఏదో ఎస్టిమేట్లు వేయడము, తరువాత స్కీములు వేయడంజరగాలి. కలెక్టరు ఒక్కడూ ఏపనీ చేయలేడు. జిల్లాల్లో కూడా గవర్నమెంటులో ఏవిధంగా హైలెవెల్ కమిటీ వేసి department లన్నీ కూడా ముఖ్యమంత్రిగారు, మంత్రులను ఏ విధముగా వేసి పనులన్నింటిని సక్రమంగా త్వరగా చేయాలని అనుకొంటున్నారో అదే విధముగా చేయాలి జిల్లాలలో ప్లానింగు కమిటీలు వున్నమాట వాస్తవమే. కొన్ని కొన్ని స్కీములు తయారు కావడానికి మీటింగులకు P. W. D. వారు రావడములేదు వారు వచ్చినప్పుడు మెడికలు department వాళ్లు రావడములేదు. ఆ రాకపోవడము వల్ల కలెక్టరు ఒక్కడూ ఆ స్కీములు అన్నీ తయారుచేసి ప్రజలకు క్షేమం చేకూర్చాలంటే కష్టంగా వుంటుంది. అన్ని జిల్లాల ఆఫీసర్లందరిని కూడా ఒక దారిలోకి తీసుకువచ్చి ప్రజలకు సేవ చేసినట్లయితే మనము ఇది social welfare scheme అన్న భావము తీసుకువచ్చి పనిచేయడానికి వీలుగా వుంటుంది. ఈ విషయంలో జిల్లాల్లో అన్ని పనులు జిల్లా ఆఫీసర్లు చేయవలసిన బాధ్యతవున్నప్పటికీ కూడ ఆ ఆఫీసర్లు ప్రజలు అంటే ఏమాత్రము గౌరవము లేదుఅని చెప్పి నేను గట్టిగా చెబుతున్నాను ప్రభుత్వము అనేక స్కీములు వేసి అనేక విధాల ప్రజలకు సౌకర్యము కలుగ చేయాలన్నప్పటికీ కూడా వుద్యోగస్థులు పాత పద్ధతులే పాత ధోరణిలోనే ఇంకా అధికారు

లకు ప్రజలు చెప్పినా కూడా రిప్లయి లేకుండా వున్నది. ఆ వుద్యోగులపై తగిన చర్య తీసుకొని ప్రజలకు తగిన సేవ చేయాలనే భావం ప్రభుత్వం వారు కలుగ చేయాలని కోరుతున్నాను. ఈవిషయంలో మనహరిజన Welfare Departmentలు వున్నవి. అవికూడా కలెక్టర్ల యొక్క అధికారము క్రిందనే యున్నవి. దానికి వేరే Welfare Officer లు వున్నప్పటికి జిల్లా అధికారులు లేనిదే ఏ పని జరుగదు. ప్రభుత్వం చాలా వుదారంగా స్థలాలు యివ్వమని చెప్పింది. ఆ జిల్లాలో వున్నటువంటి జిల్లా Welfare Officers, Deputy తహసీల్దారులు లేనిదే వీలువుండటము లేదు. ప్రతిది కలెక్టర్ల దగ్గరకు వెళ్లి లేకపోతే ట్రెజరీ డిప్యూటీ కలెక్టరు దగ్గరకు వెళ్లి ప్యాసు అయితే గాని పనిజరుగదు. గత 5 సం॥ల నుంచి మనము తీసుకున్నట్లయితే నిజముగా కలెక్టర్లకు టైము లేకపోవడము వల్ల, లేకపోతే దీనిమీద ఎక్కువ interest లేకపోవడము వల్ల ప్రభుత్వం డబ్బు ఎంత యిస్తున్నా అను కున్నంత పని జరగడం లేదు. అదే విధంగా మంచి water సప్లయి స్కీము వుంది ప్రతి సంవత్సరము కూడా అన్ని జిల్లాల్లో కూడా కొన్ని లక్షల రూ॥లు ప్రభుత్వం డబ్బు యిస్తున్నది ఆ డబ్బు మాత్రము ఖర్చు కావడము లేదు.

నేను మన రెవిన్యూమంత్రిగారిని వెంటనే ఏ గ్రామాలలో నీరు లేదో ఆ గ్రామాలలో కనీసము మంచినీటివసతి కలుగచేయాలని కోరుతున్నాను డబ్బు ఉన్నదిగాని దానిని ఖర్చుపెట్టడానికి యిష్టములేదేమో ప్రభుత్వం వారికి అని అను కొనుచున్నాము ఇంకా యీ భూముల విషయములో కలెక్టరుగారి యిష్టము లేనిదే జిల్లాలలో ఏపని జరుగుట కష్టము. జిల్లాలలో Collector, Revenue Inspector వున్నారు Revenue Inspector దయి ఉన్నట్లయితే ఎవరికైనా బంజరుభూములు యివ్వడము, లేక లంకభూములను lease కు ఇవ్వడము జరుగు చున్నది. అందువల్ల ఒక Collector కు 1000 గ్రామాలున్నప్పుడు ఆగ్రామాల అజమాయిషీ కనుక్కొనుటకు time చాలక, యివన్నీ సక్రమంగా జరుగడములేదు. ప్రభుత్వమునకు ప్రజలకు సేవచేయవలసిన బాధ్యత ఉన్నది. కాని ఉద్యోగస్థులు ప్రజా సేవచేయాలని ఇంకా అనుకోవటములేదు. అట్లు వారు వారి బాధ్యతలనెఱింగి ప్రజలకు సేవచేయాలని నేను మనవిచేస్తున్నాను. National development schemes లో శ్రమదానము కావాలన్నారు. కూలీలు శ్రమదానము యివ్వలేరు. ఏలననగా, ఏరోజు కారోజుకు కూలిచేస్తేనే గాని డబ్బురాదు డబ్బువస్తేనే గాని జీవింపలేరు. కాన వారు శ్రమదానము ఇవ్వలేరు ప్రస్తుతం మనము ఒక్కొక్క పంచాయితీ గ్రామము చూచినట్లయిన పాలపల్లినుంచి ఊరిలోకి వెళ్ళడానికి దారుకూడ లులేదు మోకాటిలోతు బురదలో వెళ్ళుతూవుండవలసినదే అందుచేత యీవిషయములో అనగా పంచాయితీల విషయములో జిల్లా officers తగు శ్రద్ధ తీసుకొని పనిచే యాలని కోరుచున్నాను తరువాత బంజరుభూముల విషయము చెప్పెదను. చంద్రమౌళిగారు Composite State లో మంత్రిగా ఉన్నప్పుడు పేదవాళ్ళకు ఉచితముగా భూములు యివ్వడానికి orders pass చేసినారు. అయితే అది అనేక విధాల మారినది. రాజగోపాలాచారిగారు market value అన్నారు. మన ప్రభుత్వములో ప్రకాశంగారు ఉచితముగా యివ్వాలన్నారు. మరల మన ప్రభుత్వము వచ్చి projects area క్రింద market value కట్టడానికి పూనుకుంటున్నారు కాని మనకు డబ్బులేనిమాట, మన బడ్జెటు లోటు బడ్జెటు అన్నమాట వాస్తవమే. కాని ప్రభుత్వము మరల పునరాలోచించి బీదవాళ్ళకు ఉచితముగానే పొలములు ఇవ్వవలెనని కోరుచున్నాను తరువాత land reforms ముఖ్యమే. Land reforms

త్వరగా రావాలి Land reforms కు committee వేశారు ఆ కమిటీ రిపోర్టును త్వరగా తెప్పించాలి కమిటీలలో అన్నివర్గాలకు అన్ని classes కు (landless class and landlords class) ప్రాతినిధ్యము యిచ్చినట్లయిన land reform ఇంకా బాగా త్వరగా సక్రమంగా వస్తుంది ఒక class కు చెందినవాళ్ళను వేసినప్పుడు ఆ రిపోర్టు ప్రజలకు అనుకూలముగా రాదు అని నమ్మకమున్నది రావడానికి వీలులేదు కాని land reforms నిజముగా అమలుపెట్టాలని అనుకున్నట్లయిన (ఆవడి తీర్మానము ప్రకారం) వెంటనే ఆ committee లలో landless members ను వేసి సక్రమమైన report తీసుకోవాలని నేను కోరుచున్నాను ఎందుచేతనంటే Land Reforms Committee లో పెద్దపెద్దవాళ్ళు ఉన్నప్పుడు 100 ఎకరములవరకు ceiling పెట్టవచ్చును అని అంటున్నారు కాబట్టి మంత్రిగారు ఆలోచించి కమిటీవారి report ను లేదా యీ legislature అభిప్రాయమును తీసుకొని ఆప్రకారంగా చేయడము బాగుంటుందని చెప్పుచున్నాను తరువాత tribal community ల కొరకు colonisation schemes ను పెట్టుచున్నారు కాని యీ colonisation schemes సరిగా అమలుజరుగుటలేదని నేను గట్టిగా చెప్పగలను కై[illegible] తాలూకాలో బాపదేవరపల్లి, పెదబంక మొదలగునవి ఉన్నవి. యీ colonisation scheme, ex-military వాళ్ళకు ఇచ్చినట్లయితే వాళ్ళు అందులో కొత్త members ను చేర్చుకుంటున్నారు కనుక ప్రభుత్వము వారు ఒక Revenue Inspector నో లేకపోతే Agricultural Demonstrator నో వేసి తగిన instructions ఇచ్చినట్లైతేఇటువంటి దురంతాలు అన్యాయాలుజరుగకుండా ఉంటాయని నేను మనవిచేస్తున్నాను ఆ ప్రాంతములలో colonisation పేరుతో చాలా అక్రమాలు జరుగుచున్నవి. ఎప్పుడో 1936 లో భాస్కరరావు నాయుడుగారు ఉండగా colonisation పెట్టారు ఇంతవరకు దానిని develop చేయలేదు. పని జరుగటములేదు Colonisation scheme సరిగా అమలు జరగాలంటే అధికారులు సరైన అజమాయిషీ పుచ్చుకోవాలి ఇక political sufferers కు భూమి ఇచ్చే విషయములో చాలమంది విమర్శించారు Political sufferers ఒక రకమైన యుద్ధవీరులు వీళ్ళు లేనిదే ఈరోజున మనమిక్కడ ఇందరము ఉండము ఇప్పుడు శివాయిజమాదారులను తొలగించి ఇవ్వవలెనని నా ఉద్దేశ్యము. రాజకీయ బాధితులే యీ రోజు మనకు స్వాతంత్ర్యము తెచ్చింది. వారిని కమ్యూనిస్టుపార్టీవారు విమర్శించడము బాగుండదని చెప్పుచున్నాను వారు భార్యలను ధనమును పోగొట్టుకొని జైలులోఉండి నందున ఈ 5 ఎకరముల ముష్టికిపాటుపడుచున్నారు ఈ 5 ఎకరముల భూమికొరకు ఒక్కొక్కరు రు 1000 ఖర్చుపెట్టుకున్నారు ఇంత ఖర్చుపెట్టినప్పటికీ ఇంకా ఉద్యోగస్థులచుట్టూ తిరుగుచూ గుమాస్తాలచుట్టూ తిరుగుచూ ఉండవలసివచ్చింది కాన ఉద్యోగస్థులదగ్గరకు వెళ్ళకుండా ప్రభుత్వమే అర్జీలు తీసుకొని ఎక్కడెక్కడ భూములు ఉన్నవో విచారించి వారికి కేటాయించి వెంటనే వారికి పట్టాలు ఇవ్వాలని నేను కోరుచున్నాను.

*Sri M. NAGI REDDI — అధ్యక్షా ! ముందుగా Planning శాఖామంత్రిగారు local development works, వాటిమీద జరుగుచున్న కార్యక్రమాలను గురించి వివరించారు. అయితే ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలను గురించి "వెనుకపడిన ప్రాంతాలు అనడములో" చాలాహాస్యాస్పదముగా ఉన్నదని చెప్పారు కాని ఒక విషయమును ఆలోచించమని చెప్పుచున్నాను. ఈ రోజు గుంటూరు జిల్లాలో కొన్ని లక్షల రూపాయిలు local development scheme

క్రింద కేటాయించారు కాని ఆ డబ్బును ఇపుడు ఖర్చు అయిన మొత్తములను చూచినట్లయిన ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలు పల్నాడు తాలూకా కానీయండి, వినుకొండ తాలూకా కానీయండి వాటికి ఎంత ఖర్చు అయినది ఆర్థికంగా సంపన్నమయినటువంటి తెనాలి తాలూకా బాపట్ల తాలూకాలో ఎంత ఖర్చు అయినదీ అన్ని లెక్కలు మంత్రిగారు చూచినట్లయితే నిజముగా వెనుకబడిన ప్రాంతాలు అవునా కాదా, అవి inverted commas లో 'వెనుకబడినవా' లేక వాస్తవంగా వెనుక బడినవా అనే విషయము కూడా తేలుతుంది అంతే కాకుండా ఇప్పుడు పల్నాడు తాలూకాలో local development scheme క్రింద పంచాయితీ బోర్డు ఏరపున తీసుకొన్నది మా పంచాయితీ బోర్డు ప్రెసిడెంటుగా ఉండి నేను మాత్రము 20,000 రూ॥లను ఖర్చుపెట్టాను జూలకల్లు పంచాయితీ బోర్డు 3000/- ఖర్చుపెట్టింది ఏ ఒక యితర పంచాయితీ కూడా ఏమీ ఖర్చుపెట్టలేదు. ఎవరైనా ఉదాత్త స్వభావముకలవారు ఏమైనా డబ్బు వేసుకొని చేయగలిగినారా అంటే ఏదో ఒకరిద్దరు (మోర్జంపాడులో ఒక Maternity hospital కు రు 5000/- ఇచ్చారు, వెలుదుర్తిలో హైస్కూలు బిల్డింగుకు కష్టపడి వసూలు చేశారు) తప్ప మిగతావారు ఎవరు ఏమీ సహాయము చేయలేదు ఎందుకు వల్లననగా అక్కడ పంచాయితీలకు లైసెన్సుల మీద 200/- 300/- కాని పన్నులవల్ల 200/- 300/- తప్పితే 2000/- 3000/- నిల్వఉన్న పంచాయితీబోర్డులు ఎక్కడాలేవు అందువల్ల పంచాయితీబోర్డులు ½ contribution యివ్వలేనిస్థితిలో ఉన్నవి. పోతే శ్రమదానము కావాలి సహకరించాలి అంటున్నారు. నిజమే ప్లానింగు ముందుకు వెళ్ళడానికి మనదేశము ముందుకు వెళ్ళడానికి శ్రమదానము కావలసినదే డబ్బులేనపుడు శ్రమదానము ఇచ్చి మటుకు లాభమేమి? మంత్రిగారు ఏమి చెప్పినారనగా మొత్తం అలాట్‌మెంటులో 75% ముందు population basis మీద పంచుతాము మిగిలినవి 25% వెనుకబడిన ప్రాంతాలకు పంచుతాము అన్నారు సంతోషించదగ్గ విషయమే. కాని ఆ మొత్తము అక్కడ ఖర్చుపెట్టడానికి అవకాశము ఉన్నదీ లేనిదీ చూచినప్పుడు ఖర్చుపెట్టక పోవడము అవి lapse అవుచున్నవని చివరిలో ఎవరో యీ డబ్బు మురిగిపోవు చున్నది కనుక మాకు ఇవ్వండి అని అడిగే పరిస్థితి ఏర్పడ్డది. అందువల్ల ఏ తాలూకాకు allot చేసిన డబ్బును ఆ ప్రాంతములోనే ఖర్చు లగునట్లు చూడడము రెండవది. 1/2 contribution యివ్వలేని పరిస్థితులలో 1/4 contribution మీదనైనా పనులు చేయించాలని గాని 50% ఇస్తేనేగాని వీలుకాదు అను condition పెట్టడము సమంజసముకాదు అదీగాక వెనుకబడిన పల్నాడు తాలూకా, వినుకొండ తాలూకాల మీద 50% contribution తప్పక ఇవ్వవలెనని నిర్ణయము సరిఅయినది కాదు అని మనవి చేస్తున్నాను

అయితే లెక్కల ప్రకారం మంత్రిగారుకూడా చెప్పవచ్చును. "ఇంతమంది ½ grant ఇస్తాము అన్నారు, ఇంతమంది contribution ఇస్తాము అన్నారు. ఇన్ని వేలమంది అన్నారు' అని చెప్పవచ్చును అది తప్పని సరి అవుతుంది అన్నమాట. Execution లోనికి వచ్చినపుడు అదికాదని స్పష్టంగా తేలుతుంది. ఇది కాలమే నిర్ణయిస్తుంది వెనుకబడిన ప్రాంతాల్లో half grant ఇవ్వలేరని స్పష్టంగా తెలుస్తుంది ఈ ఓవర్‌సీర్సు estimates తయారు చేయడంలో చాలా జాగుఅవుతోంది అంటే దాన్ని సరిదిద్దుతాము అంటున్నారు డిపార్టుమెంటులు ఏ విధంగా పనిచేస్తున్నాయి అనేదానికి ఒక విషయం తెలుపుతాను

18th July 1955] (Sri M. Nagi Reddi)

Local development works క్రింద 1953-54 లో స్కీము చేర్చారు గాని నేను పంచాయితీ బోర్డు ప్రెశిడెంటుగా వుండగా 1953-54 లో రాలేదు చివరికి ¼ contribution కట్టినా కూడా లాభంలేక, గౌరవ నీయులైన మంత్రి గారికే పిటీషను పెట్టాను వారు దయచేసి వెంటనే సమాధానం పంపారు 24 6 55 తేదీన జాబు వ్రాశారు 15-7-55 నాటికి work execute చేయించాలని వ్రాస్తే ఇంతవరకు execute చేయాలని orders యివ్వలేదు 1953 54 లో reserved schemes లో చేర్చారు ¼ వంతు contribution కట్టినాము మంత్రి గారు స్వయంగా order వేసినారు ఈ విధంగా జరుగుతోంది ఈ జాప్యం ఎవరివల్ల జరుగుతోందో ఏమో తెలియకుండా వున్నది Check measurements నిమిత్తం districtwise గా ఒక అసిస్టెంటు ఇంజనీరును వేసినపుడు ఆయన రావాలంటే చాలా ఆలస్యం అవుతుంది వారిని కలిసినపుడు కూడ వెంటనే రావాలంటే మిగతా డిపార్టుమెంటు వారి ఎక్కడికైనా వెళ్లడానికి జీపులు వున్నాయి, మాకు జీపు అయినా లేదు, రైలుమీదో కారుమీదో రావాలి ఎప్పుడో ఒకప్పుడు check measure చేస్తాము, అంటున్నారు ఇకముందు మంత్రిగారు తప్పనిసరిగా staff extra గా వుండేట్లు చూడాలి. వెంటనే execution లోనికి వచ్చేట్లు జాగులేకుండా estimates తయారయేటట్లు చూడవలసి యున్నది Administration విషయంలో నాకు ముందుగానే కామ్రేడ్ సుందరయ్యగారు మాట్లాడారు. మునసబులు కరణాల గురించి వారు చెప్పారు. నేనుకూడా మీద్వారా ఒక విషయాన్ని మంత్రి వర్గ దృష్టికి తీసుకు రాదలుచుకున్నాను. కాగితాలపైన ఎంత జాప్యం జరుగుతోందో ఒక ఉదాహరణ చెబుతాను 26 6 53 న పంచాయితీ బోర్డు తరఫున ఒక పిటీషను పెట్టాము. అది పై నుంచి క్రిందకు క్రిందనుంచి పైకి తిరిగి తిరిగి, మళ్లీ ఒక querry వేయబడి, చివరికి G.O 718 L A. dated 29-7-54 రూపంగా వచ్చింది. రివెన్యూ డిపార్టుమెంటు మా బోర్డుకు ఇవ్వాల్సిన డబ్బు pay చేయాలనే ఆర్డరు నేను పిటీషను పెట్టిన సంవత్సరంకు ఆర్డరు వేశారు. 29-7 54 న G. O వస్తే ఈరోజు 18-7 55, ఇంతవరకు సంవత్సరంగడచినా ఆడబ్బు Pay చేయలేదు పంచాయతీబోర్డుప్రెశిడెంటుగా నెలకు 10 సార్లు reminder పంపుతూవున్నప్పటికీ ఇట్లావుంటే మిగతా సామాన్య ప్రజానీకంపమైనా జరగాలంటే రు 40, 50 ల పోస్టు బిళ్ళలు ఖర్చుచేయవలసి వుంటుంది. మునసబులు, కరణాలు, వెట్టి మోతాదుల విషయాలు గురించి అనేకమంది మాట్లాడారు పంచాయితీ బోర్డు వ్యవహారాలు సరిగ్గా జరగాలంటే కొంతసిబ్బందిని పెట్టుకోవాలి ఎన్నికల ద్వారా ప్రజాస్వామిక పద్ధతులపై ఏర్పడిన ఈసంస్థలకు అధికారాలు ఎక్కువగా ఇవ్వాలని, పరిస్థితులను, రివెన్యూ డిపార్టుమెంటు ఆలోచనచేసి revenue collections లో ఎంత percentage పంచాయితీ బోర్డులకు ఇవ్వాలనే దానిపై ఒకపథకం తయారుచేయాలని కోరుతున్నాను పంచాయితీబోర్డు work దానిలో percentage ఉపయోగించి చేసుకోవచ్చును అట్లాగాక ఆనరరీగా రెండు మూడు గంటలు చేస్తే రు 20, 15 లు ఇవ్వాలనడం నిలిచేదికాదు. వాళ్ళమీద అనేకబాధ్యతలు పడుతున్నాయి. ఏడిపార్టుమెంటు వాళ్ళు వచ్చినా వారేలెక్కలు తయారుచేయాలి ఇక్కడ Local Board మంత్రిగారు, రివెన్యూ మంత్రిగారు, మంత్రివర్గంఅంతా గ్రామాధికార్ల విషయంలో ఒకపథకం ఆలోచించడం చాలా అవసరం తరువాత ఈR. D. Os. Collectors ఇరువురూ ఉండడం దొంతరులు పెరగడం తప్ప, red-tapism ఇంకా ఎక్కువ అవడంతప్ప మరొకటి కనిపించదు. దీనిని

కూడా తగ్గించడానికి ప్రయత్నం చేయాలి R. D. O. లను తగ్గించి కలక్టర్లను ఉంచడమా? కలక్టర్లను తగ్గించి చిన్నచిన్న జిల్లాలుగామార్చి R. D. Os. ను final authority గా మార్చడమా అనేది యోచించి నిర్ణయం చేయవలెను హిందూదేవాదాయ భూముల విషయంలో రివెన్యూ మంత్రిగారికి concrete గా ఒకవిషయం చెబుతున్నాను మాతాలూకాలో ఒక్కొక్క గ్రామంలో 200, 300 ఎకరాల దేవాలయ భూములు వున్నాయి నడికుడి గ్రామంలో నేను మునసబుగా పనిచేసాను దేవాలయం ట్రస్టీగాకూడా పనిచేసాను 200 ఎకరాలువున్న దేవాలయానికి రు 150 లు కూడా కవులురాని పరిస్థితులు వచ్చాయి. దేవుడికి నైవేద్యం లేని పరిస్థితులు అనేక గ్రామాల్లో కలిగినాయి అంటే అతిశయోక్తిలేదు భూమి మీదవున్న రైతుకు హక్కులేకుండావుంటే అతనికి ఏవిధమైన guarantee లేదు కాబట్టి వ్యవసాయం చేయడు, సేద్యంచేయడు చివరకు బీళ్ళుగా మారిపోతున్నాయి అందువల్ల తప్పనిసరిగా Co-operative societies కు ఈభూములు ఇవ్వడంద్వారా ఈభూములపై ఆదాయం బాగావస్తుంది Endowment Board అనవసరం అని దండగ అని తోస్తుంది ఈ దేవాలయాలమీద ఆదాయాన్ని పంచాయతీబోర్డులకు అప్పగించితే బాగుంటుంది కమీషనరు, అసిస్టెంటు కమిషనరు ఇతర అధికారులు శుష్కదండగ అని నాఅభిప్రాయం. తప్పనిసరిగా 10, 20 సంవత్సరాలు భూమిమీద చేసుకునే హక్కు ఇవ్వకుండా ప్రతి 3, 4 సంవత్సరాలకు వేలంవేస్తే దున్నడం, పండడం వుండదు. భూములన్నీ బీళ్ళుగా వుండడం జరుగుతుంది మంత్రిగారు మాతాలూకాకు వచ్చి ప్రతి గ్రామంలో వుండే వందల వేలఎకరాల బీడు ఏదనిచూస్తే అది దేవుడి మాన్యం అని కన్పిస్తుంది.

*Sri D. KONDAIAH CHOWDARY:— అధ్యక్షా, నేను ఒక విషయం మనవిచేయదలుచుకున్నాను ఎస్టేట్లు అన్నీకూడా ప్లానింగు మంత్రిగారు మద్రాసు ప్రభుత్వంలో మంత్రిగావున్నపుడు స్వాధీనం చేసుకున్నారు 5, 6 సంవత్సరాలక్రితం గౌరవనీయులైన ప్రధానమంత్రిగారికి ఉదయగిరిలో కొందరు గ్రామోద్యోగులు మనవి చేసుకున్నారు "ఎస్టేటు గ్రామోద్యోగులకు ఈ నాటివరకు సక్రమంగా జీతాలు అందచేయడం లేదు" అని. జమీందారీ ఇలాకాలో వుండగా అనేక రకాలైన వరుమానాలు వారికి వుంటూ వచ్చాయి. ప్రస్తుతం మనగవర్నమెంటు గ్రామాలలో మాదిరిగానే ఎస్టేటు గ్రామోద్యోగులు అన్నిలెక్కలు వ్రాయవలసి వుంటుంది వీరందరి బాధ్యత, చేసేపని ఒకటే అయినప్పటికి జీతాలుమాత్రం వేరు. ప్యాసయిన పరీక్షలు తయారు చేసే లెక్కలు అన్నీఒకటే. జీతాలలో వేరు వేరు విధంగా వున్నది ఈ విషయంలో కొందరు గ్రామాల్లో వున్నటువంటి వుద్యోగస్థులు వెట్టివారు వగైరాలు "5 సంవత్సరాల నుంచి పని చేస్తున్నప్పటికి కూడా ఒక రూపాయి కూడ జీతం యివ్వలేదు" అని ప్రధాన మంత్రిగారు ఉదయగిరి క్యాంపులోకి వచ్చినపుడు మనవి చేసుకున్నారు గవర్నమెంటు గ్రామోద్యోగులవలె జమీందారి గ్రామంలోని గ్రామాధికార్లకు గ్రామ నవుకర్లకు సమానమైనటువంటి అలవెన్సు యివ్వమని కోరుచున్నాను. ఇప్పుడు వారి మీద ఎక్కువ బాధ్యతలు మోపబడియున్నవి. అయితే ప్రభుత్వం వారు అడుగవచ్చు. "మీరు మొన్న పన్నులను వ్యతిరేకించారు. ఇప్పుడు వాళ్లకు జీతాలు సమానం చేయమంటారు. ఇప్పటికే కోటి 25 లక్షలో 30 లక్షలు రూపాయలు గ్రామ నౌకరుల జీతాలకు అయినది.

ఇంకా ఎక్కువ ఇస్తే ఎట్లా ?" అనవచ్చు మొన్న కందుకూరు గ్రామోద్యోగస్థులు ఒక సూచన చేశారు మాకు జీతాలు ఎక్కువ చేయవద్దు, ఒక విషయం మాత్రం చేస్తే చాలా సబబుగా వుంటుంది అని ఈ ప్రాజెక్టుల క్రింద చాలా బంజరు భూములున్నాయి, ప్రతి గ్రామంలో నీటి పారుదల సౌకర్యాలు కలిగి నటువంటి బంజరుభూములుకూడా ఉన్నాయి పూర్వం రాజులు అధికారంలో వున్నపుడు మాన్యాలనిచ్చే సాంప్రదాయం వుంటూవచ్చింది ఒక్కొక్క గ్రామోద్యోగి 3, 4 ఎకరాలు సాగుబడి చేసుకుంటూ దాంట్లోవచ్చే ఫలితాన్ని అనుభవిస్తూ నౌకరి చేసుకోవచ్చు వీరి తరువాత మరల ఆఫీసుకు వచ్చే వారికి ఆ మాన్యము సంక్రమించే పద్ధతిలో చేస్తే సంతోషదాయకంగా వుంటుంది. యీ విధంగాచేస్తే జీతాలు యిచ్చేటటువంటి బాధ్యతలేకుండా వుంటుందని నా అభిప్రాయం అది వీలుండిచేస్తే దానివల్ల administration ఖర్చులు తగ్గుతాయి ప్రభుత్వంవారు యిచ్చే మాన్యాలమీద ఆధారపడి ఎక్కువగా కృషిచేసి ఫలవంతంగా చేయడమేకాక ఆదాయం ఎక్కువరావడానికి అవకాశం వుంటుందని మనవి చేస్తున్నాను

*Sri RAJA SAGI SURYANARAYANA RAJU — అధ్యక్షా, ప్లానింగు మంత్రిగారు యిప్పుడు యీసంవత్సరం ఎవరైనా development ఫిర్కాలో ఎక్కువ పనిచేయిస్తే అభినందిస్తామని సెలవిచ్చారు మంత్రులు అభినందిస్తే మళ్లా మేము యేమవుతామో అన్నభయం వుంది ఎందుచేతనంటే ఒకసారి మంత్రిగావస్తే మళ్లా రారనే ఒక సూత్రం వున్నది అలా మంత్రులు అభినందిస్తేఏమి అవుతుందనే భయంవున్నది. అందువల్ల మంత్రులు అభినందించే కంటే ఆశీర్వదిస్తే చాలు ప్రజలువల్ల అభినందనలు పొందాలి. మంత్రులభినందిస్తే ప్రమాదం వస్తుందని నా భయం

The Hon. Sri K. VENKATA RAO :—పనిచేసేవారికే అక్కడా యిక్కడా అభినందనలు పనిచేయనివారికి కాదు

Sri RAJA SAGI SURYANARAYANA RAJU :— పని చేయని వారికి చివాట్లు అక్కడా యిక్కడా కూడా ఐతే మంత్రిగారిని ఒకందుకు అభినందించ వలసియున్నది ఎందుచేతనంటే మా ఫిర్కా డెవలప్‌మెంటు ఆఫీసు ఒక సంవత్సరం క్రితం మా వూరునుంచి తీసుకుపోయారు దానిని తిరిగి మొన్న 13 తేదీని ఉరట్లకు బ్లాకు ట్రాన్స్‌ఫరు చేసినట్లు వార్త వచ్చినది. తమ ఆర్డరువల్లనే దానికి నా అభినందనలు అర్పిస్తున్నాను ఇంక స్వవిషయం ఒకటి మనవి చేస్తున్నాను రివెన్యూ డిమాండులో జమీందారీ కంపెన్సేషను కనిపించడంలేదు ఇదివరకు నేను కూడా చిన్నప్రొప్రయిటరీ నాకు 9 వేలు యిచ్చారు ఖర్మం చాలక రెండు సంవత్సరాలలో 2 ఎలక్షన్లు వచ్చాయి ఆడబ్బు సరిపోలేదు. అయిపోయింది పాతప్పులు తేల్చడం కష్టంగావున్నది అందుచేత అదియిస్తే రివెన్యూ మంత్రి గారిని అభినందిస్తాను. ఎప్పుడో ఒకప్పుడు అభినందించవలసి వున్నది కాబట్టి ఎందుకైనా మంచిదని ఇప్పుడే అభినందిస్తున్నాను Development విషయంలో నేను మీకు మనవిచేసేది యేమిటంటే, ఇదివరకు చాలమంది ఉద్యోగస్తులను, ప్రజలను విమర్శించారు. వారిని విమర్శచేసేముందు మనయందుకూడా బాధ్యత

ఉన్నదని మనవిచేస్తున్నాను $\frac{1}{4}$ contribution ను Government యిస్తేనేగాని పని జరగదని వాదించేవారిలో నేను ముఖ్యుడను మా విశాఖ పట్నం జిల్లాలో క్రిందటి సంవత్సరము $\frac{1}{4}$ contribution శాంక్షను చేశారు మొన్న గవర్నరు పాలన వచ్చిన తరువాత తీసేశారు. భారతదేశం అంతా ఒకేలాగ వుండాలని మార్చారు. అందుకు విచారించేవాడను నేను. ప్లానింగు మంత్రిగారు పెందుర్తి వచ్చినప్పుడు అక్కడకు వెళ్లాము అక్కడ చేసినపనులు చూస్తే నాకు సంతోషం, సిగ్గూ వేసింది. ఎందుచేతనంటే యిదివరకు విశ్వనాథం గారిని మా ఫిర్కాలో $\frac{1}{3}$ contribution యిస్తే వారి ఫిర్కాలో చేసిన దానికన్న ఎక్కువచేస్తాంఅని ఛాలెంజిచేశాను. పిరువాత పొరపాటు పడ్డాను. ఇప్పుడు ఆ పొరపాటు దిద్దుకుంటాను అని మనవి చేస్తున్నాను. ఆ దరిమిలా నా ప్రజలదగ్గరకుపోయి ప్రబోధించాను, చాలమంది సహకరించారు. క్రమేపీ మనప్రజలను నచ్చజెప్పి మప్పి త్రోవలోకి తీసుకువచ్చి సహాయంపొందే లాగ చేసేబాధ్యత మన M. L. A. యందు వున్నది కాని మరొకరి యందు లేదని మనవి చేస్తున్నాను ఇంకో చిన్న కారణం మనవిచేస్తాను మా పర్మైవేజర్లను P W. D. నుంచి Highways నుంచి allot చేస్తున్నారు-minor irrigation వార్ని కూడా వారు నూటికి పది, అయిదు మామూళ్లు పుచ్చుకునే ప్రమాదం ఉన్నది. దానినుండి కట్టుదిట్టాలు గవర్నమెంటు చేయించాలని తమరిని కోరుతున్నాను. ఈ మునసబు కరణాల విషయమై అనేకమంది అనేక విధాల ట్రాన్సఫరుచేయాలని, జీతాలు తగ్గించాలని అసలు ఆఫీసర్లు యింతమంది ఎందుకు అని కొందరన్నారు గ్రామోద్యోగస్థులు స్థిరంగా లేకపోతే ఎప్పుడూ ఏపనీ జరగదని నానమ్మకం ఇదివరకు రాజులకాలంలో వారిదే పరిపాలనంతా. నేటి పరిపాలనా విధానం వల్ల వారు చాలాహీనం అయిన పరిస్థితిలోకి వచ్చేశారు అందుచేత వీలయితే వారి జీతాలు పెంచగలిగితే తప్పకుండా పెంచండి. వీలు లేకపోతే non-gazetted officers, school master పిల్లలకు ఉచితంగా చదువుకు వీలుకల్పించినట్లు వీరిపిల్లలకు కూడా చదువు ఉచితంగా చెప్పించడానికి ఏర్పాటు చేస్తారని చీఫ్ మినిష్టరుగారిని మంత్రాంగాన్ని కోరుతున్నాను.

Sri E. NAGAYYA·— అధ్యక్షా, అడ్మినిస్ట్రేషనులో ప్రధమఘట్టం విలేజి. విలేజిఅంటే విలేజిలోవున్న పరిపాలకులు గ్రామ మునసబులు గ్రామకరణాలు గ్రామతలారులు అని మూడురకాలుగా వున్నది. వాళ్ళకు యిచ్చేజీతం చాలక అవినీతికరమైన పనులు చేస్తూ ప్రజలను మోసంచేస్తూ వాళ్ళు కాలక్షేపం చేస్తున్నారు ప్రస్తుతం గవర్నమెంటు యిచ్చేజీతం తమకుతెలిసిన జీతమే. పూర్వం వారికి భూవసతులు మాన్యాలు పూర్వం ఎస్టేటు మహారాజులు యిచ్చారు. ఇచ్చినవాటిని ముసలి మునసబులు కరణాలు అమ్మేసుకున్నారు. ఇప్పుడు ప్రస్తుతం వారికి మరల బంజరుభూములు యిచ్చినట్లయితే మరలవారు అమ్మేసుకుంటారు దానియందు ఎక్కువ శ్రద్ధలేకుండా behave చేస్తారు. కాబట్టి వారికి సరిపోయిన జీతం యిచ్చినట్లయితే సరైన administration చేయించడానికి అవకాశం వుంటుంది వారికి hereditary హక్కు లేకుండా చేసి ప్రతి 3, 4 సంవత్సరాలకు మునసబు కరణాలను elect చేసేపద్ధతి ప్రవేశపెడితే శ్రద్ధ భయంతో పనిచేస్తారని అనుకొంటున్నాను. డిస్ట్రిక్టుబోర్డు అడ్మినిస్ట్రేషనులో పూర్వం వోటర్సు మెంబ

రును ఎన్నుకోవడం, మెంబర్సు ప్రెసిడెంటును ఎన్నుకోవడం ఆకారణంచేత సరైన అడ్మినిస్ట్రేషను చేయకపోతే no confidence motion వస్తుందేమో సర్చార్జి వస్తుందేమోననే భయంతో అడ్మినిస్ట్రేషను చేసేవారు ఈవిషయం కొత్తగా చెప్పనక్కరలేదు. ఇప్పుడు మన అసెంబ్లీహాలులో చాలమంది పాత ప్రెసిడెంటు లున్నారని నేను నమ్ముచున్నాను ఇప్పుడు ప్రస్తుతం గవర్నమెంటు వారు సెక్రటరీలను స్పెషలాఫీసర్లుగా వేయడంచేత వారు సబాధ్యతలేకుండా యిష్టంవచ్చినట్టు అడ్మినిస్ట్రేషను చేస్తున్నారు.

Mr. SPEAKER — అదివేరే సబ్జక్టు. మరొకనాడు మాట్లాడవచ్చు. మరొకనిమిషం వున్నది మీకు.

Sri E NAGAYYA — డిస్ట్రిక్టులోవున్న ఆఫీసర్లు టవున్సులోనే కూర్చుంటున్నారు ప్రతిగ్రామంలో తిరిగివారికి కావలసిన సౌకర్యాలేమిటో భోగట్టాచేసి వారు అడ్మినిస్ట్రేషను చేయునట్టుగా చేయాలని తమరిని కోరుచున్నాను

* Sri P. RAJAGOPAL NAIDU - అధ్యక్షా, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలో చాలా మార్పులు జరిగినాయి ఆంధ్రరాష్ట్రంలో జమీందారీలను స్వాధీనం చేసుకొన్నారు. ప్లానింగు మొదలుపెట్టి ద్వితీయ పంచవర్ష ప్రణాళికకూడ అమలు పెట్టబోతున్నారు ఈ పరిస్థితులలో రాష్ట్రాన్ని పునర్విభజించడం చాలమంచిది అని అనుకొంటాను తాలూకాలలోకూడ చిత్తూరు తాలూకా తీసుకొన్నా కదిరి తాలూకా తీసుకొన్నా చాల పెద్దవిగ ఉన్నవి వాటిని administration చేయడం చాల కష్టముగఉంది తాలూకాలు జిల్లాలు చాల పెద్దవిగ కనబడుతున్నవి. తాలూకాలు పునర్విభజన జరుగవలెను ఇపుడు blocks పెట్టుతూ ఉన్నారే, ఒక లక్షజనాభాకు ఒక block officer ను పెట్టి పరిపాలనా యంత్రంలో మార్పుతెచ్చితే బాగాఉంటుందని నేను అనుకొంటున్నాను రెండవది, గ్రామాధికార్ల విషయం రామకృష్ణరాజుగారు చెప్పారు. మిత్రులుకూడ చెప్పారు. జమీందారి ఇలాకాలోవుండే గ్రామాధికార్లవిషయంకూడా చెప్పారు అది చాల శోచనీయంగాఉంది సాధారణంగా రైత్వారీప్రాంతములో ఉన్న అధికారులలాగా పని చేస్తున్నప్పటికీ వారికి తక్కువ జీతము ఇస్తున్నారు దానిని రైత్వారీ గ్రామాలలో వుండే అధికారులకు ఇచ్చేలాగున ఇవ్వవలెనని కోరుతున్నాను. అందరు మిగతావారిని గురించి మాట్లాడారుగాని peons గురించి మాట్లాడేవారు లేరు. ఈ menials విషయం చాల శ్రద్ధగా ఆలోచించవలెను. వారికి తక్కువ జీతం వస్తుంది వారు చాలా దినాలనుంచి ఆందోళనచేస్తున్నారు గాని ప్రభుత్వం ఏమాత్రం ఆలోచించలేదు. కాబట్టి వారి విషయాలు ఆలోచించవలెనని నేను కోరుతూఉన్నాను మరొకటి ఏమంటే, కలెక్టర్లకు discretionary grants ఇస్తున్నారు, అదిచాలదు ఎప్పుడైనా ఏదో calamity జరిగినప్పుడు, వెంటనే వారికి సహాయము చేయడానికి వీలులేకఉంది. కాబట్టి కలెక్టర్ల discretionary grants ను హెచ్చించవలెనని కోరుతున్నాను గ్రామాలలో గ్రామాధికారులకు ఉన్న పనిని తగ్గించే ప్రయత్నం చేయవచ్చును ఎక్కడెక్కడైతే 7 వేల ఎకరాలకు హెచ్చుగఉందో అక్కడ అధికంగా additional కరణాలను వేయవలెనని నాయొక్క అభిప్రాయం. Planning మంత్రిగారు ఇక్కడే వున్నారు గనుక ఒక విజ్ఞప్తి చేయవలసియున్నది. ఏమంటే ఒక్కొక్క రెవిన్యూగ్రామానికి 30 hamlets ఉన్నాయి. అట్లాంటి పరిస్థితులలో బావులు త్రవ్వించడం చాల కష్ట

ముగఉంది. ఖావులు త్రవ్వటకు మూడు వేల 5 వందల రూపాయలు అవుతుంది. అందువల్ల local development schemes లో మరొకు ఖావుల కంటె హెచ్చుగ గ్రామాలలో త్రవ్వటకు వీలులేకుండా ఉన్నది వారిస్తు ఇచ్చే గ్రాంటు అంతా మూడు నాలుగు ఖావులకు సరిపోతున్నది 20 వేలంటే ఎక్కువగ గ్రాంట్సు, ఒక్కొక్క రెవిన్యూగ్రామానికి కూడా special కేసుగా treat చేసి ఇవ్వవలెనని వారిని కోరుతున్నాను ఈ మధ్యలో Assistant Engineer లను వేసినారని చెప్పారు మంచిదేకాని వారికి సెప్పులివ్వాలి. అవిధంగా ఇవ్వక పోతే వారు National extension service development blocks, వాటితో పాటు లోకల్ development blocks schemes అన్నింటి check measure చేయడం గాని supervise చేయడంగాని కష్టంగా ఉంది. ముఖ్యంగా local development schemes విషయంలో పనులు జరుగకపోవటానికి కారణం ఏమంటే, పార్టు payment జరగడంలేదు. ఎప్పుడైతే జరుగదో ఎవలుగా ఉన్న వాండ్లు ఏదో కొంతపనిచేసిన తరువాత డబ్బు రాకపోతే, మిగతాది ఖర్చు పెట్టలేక లేకపోతున్నారు ప్రభుత్వం ముందు డబ్బు ఇవ్వదు పనిని పూర్తిచేసినతరువాతనే డబ్బుఇస్తుంది కాబట్టి పార్టు payment చేయడంలో Tahsildar లకు మంత్రివారే అధికారం ఇచ్చిఉన్నారు Assistant Engineer లకు గనుక direct గా బిల్లు చేయడానికి డబ్బు ఇచ్చుటకు అధికారం ఇస్తే ఈ లోకల్ development పనులు అన్నీ త్వరగా జరుగుతాయని నేను అనుకొంటున్నాను. అలాగ స్తారని నా అభిప్రాయం.

*Sri U. RANGA BABU :— Mr. Speaker, Sir, the Hon. Minister for Planning has stated that there are enough finance and Service personnel in the country for the proper execution of developmental works. I would like to state here how far the money has been utilised and how far the Services have utilised that money. I shall let the House know of an example of the working of the Community Development Block at Ichapuram. I wish to state here categorically that there is no proper approach towards the peasants by the Block Development Officer. Though the Block Development Officer insists on co-operation from the public, he himself has not learnt how to co-operate with the Extension Officer.

Another defect I wish to point out here is that both the Block Development Officer and the Extension Officer are not making halts in the village itself to know the problems at first hand. Another defect is that both the Block Development Officer and the Village Level Worker, being Graduates in Agriculture, perhaps have not developed an inclination to live in villages to study the problems of the peasants there. They make their residence at Ichapuram, the taluk headquarters. Therefore they should be insisted to reside in their respective centres. Now I wish to tell the House how far the progress has been with regard to their work. The amount spent on Establishment is to the

tune of Rs 60,000, whereas actually only Rs 16,000 out of the amount allotted for public utility has been spent on developmental works So that is the state of things there So the Hon Minister for Planning who has been vociferous of such schemes must take more interest and give proper instructions to the Block Development Officers and see that they do proper work Now with regard to rural extension schemes which have been mentioned in the Demand by the Hon Revenue Minister I would like to mention to the House the lack of drinking water supply in a particular tract in Ichapuram Taluk, namely, the Uddanam tract That tract has long been lacking in drinking water supply Ministers have been represented of the fact, yet somehow Government is callous. I shall illustrate the failure of the Government in giving succour. In the village of Peddasriramapuram, Government sunk an amount of Rs 25,000 to bore a well, but to no purpose It is a regular waste To avoid a recurring waste Government should devise a feasible scheme and see that drinking water is supplied. I shall give out a suggestion here and now and I request it should not be treated as fantastic Because it has been accepted by the District Planning Committee The scheme has been there in the files of Government for the last 15 years. It was mooted by my predecessor, the late leader, Sri Syamasundara Rao It was to have an overhead tank at Sudhukonda, wells are to be dug in the river Bahuda, water from there should be taken by syphon-working to the overhead tank, and from there water should be supplied to the Uddanam tract by pipe lines I request, Government should lose no time to adopt the scheme, and see that recurring waste is stopped.

Now with regard to departmental negligence There are many instances where we cannot trace out the paper. I think this is due to departmental negligence. How can this be rectified I shall suggest a remedy They should appoint Public Relations Officers on district level, such that they shall be responsible for such papers. They should also be made responsible for the custody of papers issued by Government with respect to that particular constituency, as also all Government Orders issued by Government from time to time. Such G. Os also should be furnished to the M. L As of the particular constituency by them. This will facilitate the redressing of local grievances. Also Government should immediately adopt such measures as would reassure people that there is a Government functioning for them. Thank you, Sir.

Sri A. C SUBBA REDDI — అధ్యక్షా, ప్రస్తుతం జిల్లాలలో ప్రభుత్వ పరిపాలన బహుశః పాలకాలపు District Board పరిపాలనకంటె ఎంత క్రిందకు పోయిందేమో నని నాఅభిప్రాయము. ఎందువల్లనంటె, ప్రస్తుతం ఏదైనా ఒక M L A గాని మరెవరైనాగాని ఒక petition పెట్టుకుంటే లేక జాబువ్రాస్తే, దానికి సాధారణంగా జవాబుకూడ రావడంలేదు. ఒకవిధంగా చూస్తే, ఈవిధంగాఉన్నది. రెండవ విధంగాచూస్తే ఆఫీసర్లమీదను interference చాలా అమితంగా ఉన్నదేమోననికూడ నాకు సందేహంగా ఉన్నది. అందువల్లనే ఉమ్మడిరాష్ట్రంలో ఉన్నప్పుడు, శ్రీరాజగోపాలచారిగారు, తరువాత రామస్వామి రెడ్డిగారు, వీరిద్దరు ఈఆఫీసర్లమీద M. L. A. లు ఏవిధమైన వొత్తిడి తీసుకురాకుండా ఆఫీసర్లను బాగాపట్టుకువచ్చారు. M L A. లు కూడ ఆఫీసర్లను ఏమిచేయలేకపోయారు. ఇప్పుడు మన ముఖ్యమంత్రిగారు రాజగోపాలచారి గారి శిష్యులు. ఆఫీసర్లు ఏమిఅన్యాయం చేయకుండా, సాధారణంగా న్యాయంగా వ్యవహరిస్తారని నేను భావిస్తున్నాను. నేనుచెప్పేది ministry మీద reflection అని అనుకుంటారేమో, అది కాదు. సాధారణంగా జిల్లాలలోను, towns లోను జరుగుతున్నటువంటి విషయాలు ఇక్కడ కర్నూలులో కూర్చొనిన మంత్రులకు మాబోటివారు చెప్పితేగాని తెలియవు. కనుక ఇటువంటివివారి దృష్టికి తీసుకొనివస్తే ఇదంతా చక్కబెడతారనే ఉద్దేశంతో ఈవిషయాలు వీరి దృష్టికి తీసికొని వస్తున్నాను.

Sri B. RATNASABHAPATHY SETTY:— అధ్యక్షా, నేను ఈ డిమాండుకు ఒక cut motion ఇచ్చిఉన్నాను— "To discuss the inadvisibility of shifting the R. D. O's office from Banaganapalle to Nandyal in view of the shortage of accommodation at Nandyal which is already District Headquarters"

Opposition తరఫున నేను ఆఖరున మాట్లాడుచున్నాను కనుక మీకు అభ్యంతరంలేకపోతే, ఈవిషయం మాట్లాడిన తరువాత, policy విషయం గురించి కొంత నేను మాట్లాడదలచుకొన్నాను. ఇప్పుడు నా cut motion కు సంబంధించి నంతవరకు R D O's office నంద్యాల జిల్లాకు సంబంధించి బనగాన పల్లిలో ఉండి నది బనగానపల్లి సంస్థానం మన ఆంధ్రరాష్ట్రంతో merge అయిపోయినతరువాత ఈజిల్లాకు సంబంధించి R. D. O's office కూడ పెట్టారు. ఇక్కడ ఉన్నటువంటి R. D. O's office కోయిలకుంట్ల, డోకు, బనగానపల్లి తాలూకాలకు సంబంధించి పనిచేస్తున్నది. అక్కడ గవర్నమెంటు building లోనే పెట్టారు. ఇప్పుడు దానిని తీసి నంద్యాలలో పెట్టడంవల్ల ప్రజలకు చాలా ఇబ్బందికలగడమే కాక నంద్యాలలో అనవసరంగా దానికి బాడుగక్రింద ఖర్చు పెడుతున్నాము. కనుక అటువంటి ఖర్చులులేకుండా, బనగానపల్లిలోనే ఉంటే, ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది. వారి కష్టసుఖాలను R. D. O. కు తెలుపుకోడానికి వీలుగా ఉంటుంది. కనుక అక్కడనుంచి ఆ ఆఫీసు వెళ్ళడం మంచిదికాదని మీకు మనవిచేస్తున్నాను.

తరువాత ఈరోజు demand ను గురించి చాలమంది, ప్రభుత్వపు పక్షంవారు ప్రతి పక్షంవారు మాట్లాడారు. ప్రతిసభ్యుడుకూడ ఈ administration చక్కగాజరగడంలేదని, officers కు ప్రజలకు ఎలాంటి సంబంధాలు కన్పించడం లేదని, ప్రజలయొక్క సాధకబాధకాలు ఏమైనాఉంటే అవి మంత్రులకు తెలియ

జేసుకోవలసిందేగాని ఆఫీసర్లకు తెలియజేసుకోడానికి అవకాశాలు లేవని చెప్పడం జరిగింది ఇంకా, ఆఫీసర్లకు ఉత్తరములు వ్రాసినా, అర్జీలు పెట్టుకొన్నా, వాటికి సమాధానములు రావడంలేదని, గవర్నమెంటు జారీచేసిన ఉత్తరువులు జారీఅయిన 1, 2 సంవత్సరాలకుగాని, అమలుకు రావడంలేదనికూడ చెప్పారు ఈ విషయాలన్నీ ఇప్పుడేగాదు, సుమారు మనకు స్వతంత్రం వచ్చిన రోజునుంచి జరుగుతూ వచ్చాయి ఆఫీసర్ల behaviour వారినడవడిక అంతాకూడ పూర్వంలాగానే బ్రిటిష్‌వాళ్ళు వున్నప్పుడు ఏవిధంగా తర్ఫీతు అయ్యారో అదేవిధముగా ఇప్పుడుకూడ నడుచుకోవడం జరుగుచున్నది బ్రిటిష్‌వాళ్ళు ఎక్కువ land revenue వసూలు చేయడానికి, law and order maintain చేసుకోడానికి కావలసినటువంటి administration ను తయారుచేశారు స్వాతంత్ర్యము వచ్చినతరువాత మన దేశ వ్యవస్థ మారిపోయిందని మన నాయకులంతా చెప్పుతూ వచ్చారు దేశములో ప్రజాస్వామిక వ్యవస్థను స్థాపించుటకు ఆ వ్యవస్థకు అనుగుణంగా యంత్రాంగాన్ని కూడా మార్చుకోవాలి అని పదేపదే వారు చెప్పారు 1946 సంవత్సరములో డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు మద్రాసులో ఒక public meeting లో అప్పుడప్పుడే ఏర్పడిన కాంగ్రెస్ పరిపాలనను ఉద్దేశించి చెప్పుతూ "It is like the new engines attached to the old bogies" అని అన్నారు అప్పుడప్పుడే కాంగ్రెస్‌వాళ్ళు అధికారానికి రావడంవల్ల వాళ్ళఉద్దేశాలను అమలుపెట్టి ప్రజలలో ఒక నూతన చైతన్యాన్ని తీసుకురావలెనని, ప్రభుత్వంద్వారా ప్రజలకు ఏదేదో గొప్పమేలు, ఉపకారం చేయాలని ఉద్దేశించారు కాని ప్రతి అడుగున, ప్రతి క్షణమున, ఈ ప్రభుత్వయంత్రాంగం ప్రతిబంధకంగా కన్పడుతున్నది ఈ యంత్రాంగాన్ని revolutinise చేసి అప్పుడే పరిస్థితులకు అనుగుణంగా తీసుకురావలెనని చెప్పారు కాని, ఇప్పటికి 8 సంవత్సరాలైనది కళా వెంకట్రావువంటి పెద్దనాయకులు, మేధావులు ఉన్నారు. అటువంటివారు ఎన్నో ఉపన్యాసాలు చేసికూడ, ఈ యంత్రాంగాన్ని మార్చి కొత్తవిధానాన్ని మన ఆంధ్రరాష్ట్రములో అమలు పరచే మార్గాలు సూచించకపోవడం చాలా విచారకరంగా యున్నది ఇప్పుడున్న యంత్రాంగంతోనే మన దేశములో మార్పు తీసుకురావలెనని ప్రయత్నిస్తేమాత్రం ఫలితంరాదు అని నా ఉద్దేశ్యము ఇంతకుముందు కళా వెంకటరావుగారు కమ్యూనిష్టుసోదరులకు సమాధానమిస్తూ "మా సిద్ధాంతము వికేంద్రీకరణ, మీ సిద్ధాంతము కేంద్రీకరణ. మా సిద్ధాంతాన్ని అమలుపరచాలి"అని అన్నారు

Mr. SPEAKER :— I request Hon. Members to refer to the Hon. Ministers by their portfolios.

Sri. K. V. S. PADMANABHA RAJU — సభ్యులు మాట్లాడేటప్పుడు మంత్రులను, వారి portfolios తో refer చేయవలెను గాని పేర్లు చెప్పకూడదని తమరు రూలింగుఇచ్చారు కాని ఇంకొక రూలింగు కూడ ఇవ్వవలసిందని కోరుతున్నాను సభ్యులను refer చేసేటప్పుడుకూడ వారిపేర్లు చెప్పకుండా వారి నియోజక వర్గాలతో చెప్పవలసిందిగా రూలింగు ఇవ్వాలని కోరుతున్నాను.

Mr. SPEAKER :— అది కాస్త అలవాటు పడిన తరువాత ఆవిధంగా చేస్తాము.

Sri B. RATNASABHAPATHY SETTY :— వికేంద్రీకరణ గురించి చాలా చెప్పారు. అది కేవలం ప్రజాస్వామికరాజ్యాంగములోనె చూసినట్లు చెప్పారు.

కాని, ఇటువంటి యంత్రాంగంతో ప్రయత్నం చేసినంతవరకు ఈ ప్రజాస్వామిక వ్యవస్థను సంపూర్ణదశకు తీసుకురాలేమని నా ఉద్దేశ్యము దానినిబట్టి మా **party** దృక్పథాన్ని తెలియజేస్తున్నాను ఇప్పుడు మనదేశవ్యవస్థ అంతా కేవలం కేంద్రీకరణ సిద్ధాంతంపైన ఉన్నది **Federal Government** అని నూటికి పేరు చెప్పారు కాని కేంద్రప్రభుత్వము తరువాత రాష్ట్రప్రభుత్వము మినహా జిల్లాపైన గాని, తాలూకాపైనగాని, గ్రామాలపైనగాని ప్రజలకు ఈ ప్రజాస్వామికంలో భాగస్వాములుగా ఉండేందుకు ఎలాంటి అవకాశాలు లేకుండా చేస్తున్నారని మనవి చేస్తున్నాను అయిదు సంవత్సరముల కొకసారి ఎన్నికలు పెట్టడం ఆరోజు ఆ ప్రజలందరు వోటు ఇవ్వడం, ఆ ఎన్నికలైనతరువాత, మళ్ళీ అయిదు సంవత్సరములవరకు ప్రజలతో కలిసి పోకుండా ఉండడము, వారికష్టసుఖాలను తెలుసుకోకుండా, ప్రజలు వారి మంచిచెడ్డలను ప్రభుత్వానికి తెలిపేటటువంటి అవకాశము లేకుండా, ఈ ఆఫీసర్లు మంత్రులు, **M. L. A.** లు చెప్పినవిధంగా చేస్తున్నారో ప్రజలు తెలుసుకోడానికి వీలులేకుండా ఉన్నది

కనుక జిల్లా మొత్తముమీద, తరువాత గ్రామము ప్రాతిపదికపైన ప్రజలు ప్రజాస్వామికములో భాగస్వాములుగా వుండడానికి పద్ధతి [illegible] ఏమియు లేదు అనేది తెలుస్తున్నది ఉపన్యాసాలలో గాని, తీర్మానాలలో గాని, పార్టీ **conferences** లో గాని ప్రజాస్వామికము, ప్రజాస్వామికము అని చెప్పినదంతా కూడా కేవలం వృథా అవుతుందని తెలుస్తున్నది మొట్టమొదట గ్రామాలకు ప్రాతిపదిక ఒకటి తీసుకొని, గ్రామ పంచాయితీలకు ఎక్కువగా అధికారాలు యిస్తూ, అక్కడ వచ్చేటటువంటి రెవిన్యూను ఎక్కువగా వారికే వెచ్చించి, వారి అభివృద్ధి గ్రామాలలోనే కాకుండా పరిపాలనా విధానాలలో గూడా వారికే ఎక్కువగా వచ్చేటట్లు ప్రయత్నిస్తే, దానిపైన జిల్లా జిల్లాపైన రాష్ట్రము పరిపాలించేటట్లు చూడాలి ఈనాడు జిల్లాలలో కలెక్టరు **independent** గా ప్రవర్తిస్తున్నాడు కలెక్టర్లకు సర్వాధికారాలు యిస్తున్నారు. కలెక్టరును **check** చేయడానికి అధికారము మంత్రికి తప్ప మిగతావారి కెవ్వరికి లేకుండా వున్నది. కలెక్టరుకు అర్జీ పెట్టుకుంటే కలెక్టరు ప్రజలకు అందచేయవలసిన విషయాలు వున్నప్పటికినీ, ఆయన సమాధానము యిస్తేసరే, లేకపోతే, దాని ప్రసంశే లేకుండా పోతున్న పరిస్థితులు వున్నవి ఈ యిబ్బందులు లేకుండా జిల్లా మొత్తముమీద ప్రభుత్వకార్యకలాపాలు సక్రమంగా నెరవేరాలంటే, ప్రతీ జిల్లాలోనూ జిల్లా కౌన్సిలు అనో, లేక జిల్లా కమిటీలు అనో ఏర్పరచి, యీ రాజకీయ యంత్రాంగాన్ని వికేంద్రీకరణ చేసి ప్రజాస్వామికము పరిపూర్ణత చెందడానికి వీలు కలుగజేయాలని మనవి చేస్తున్నాను అదేవిధంగా, రాష్ట్రపరిపాలనలో వున్న అధికారాలలో గూడా, జిల్లాపరిపాలనకు జిల్లా కౌన్సిల్సుకు కొన్ని, జిల్లాలోని పంచాయితీలకు కొన్ని అధికారాలు యిచ్చి, జిల్లాలోని పరిపాలన అంతా ఆవిధంగా కొనసాగిస్తే, ప్రజలు దానిలో భాగస్వాములుగావుండి జిల్లాపరిపాలనలో జోక్యము కలుగ జేసుకోటానికి అవకాశాలు యిస్తే, యిప్పుడు మంత్రిగారు చెప్పిన వికేంద్రీకరణ సిద్ధాంతానికి అవకాశం కలుగుతుందని తెలియజేస్తున్నాను. అటువంటి విధానాలు ఏమీలేకుండా యింకనూ పాతపద్ధతినే అనుసరిస్తూ డబ్బు ఖర్చుచేస్తున్నారు. కాబట్టి యికముందు అయిననూ కొత్తవిధానాలు అవలంబించి, కొత్త పథకాలు వేసుకుని పరిపాలన సాగించాలని కోరుతూ యింతటితో విరమిస్తున్నాను.

* The Hon. Sri K. CHANDRAMOULI :—

అధ్యక్షా! జిల్లాపరిపాలన, యింకా కొన్ని యితరశాఖలకు సంబధించిన యీ **demand** గురించి దగ్గరదగ్గర 20 మంది సభ్యులు పాల్గొనడం, కొన్ని సూచనలు చేయడం చాల సంతోషించదగ్గ విషయం. మనకు స్వరాజ్యం వచ్చినతరువాత సామాన్యంగా మనకు ఉన్నకష్టాలు, చిక్కులు అన్నీగూడా చాలా త్వరగాపోతాయని, మనం అందరము ఎక్కువగా సుఖాన్ని అనుభవిస్తామని ఆశించాము ఆ విధంగా ఆశించడములో తప్పేమీలేదు. కాని మనకు అనేకవిధములైన యిబ్బందులుండడమువల్ల స్వరాజ్యం రాకముందుకన్నా,వచ్చిన తరువాత మనము ఎక్కువగా కష్టములుపడిన కాలం ఉన్నది అవి ముఖ్యంగా ఆహారకొరత అనో, యింకా యితర వస్తువులు కొరతఅనో యింకా యితర వ్యవహారాలలోనో, అనేక మందికి కష్టాలు, చిక్కులు ఏర్పడడం జరిగింది అయితే అంతమాత్రాన మనం నిరుత్సాహ పడడము కాని, లేకపోతే యివన్నీ పాత విషయాలే కదా అని మరల అవి తడవుకోవడంగాని తగదు. ఆ విధానంలో కాంగ్రెసు పరిపాలన నడవడంలేదు. కాని ఒక్కసారిగా విప్లవాలు రావాలని, ఒక్కసారిగా అంతటా మార్పులు రావాలని చెప్పడం, అది మంచికో, చెడుకోగాని, ఏదైనా ఒకమార్పు జరగాలంటే, అది సాధ్యపడేవిషయం కాదు. అట్లాగే జిల్లాపరిపాలన విషయములోగూడా సూచనప్రాయంగా కొన్ని వ్యవహారాలను గురించి గౌ॥ సభ్యులు కొన్నివిషయాలు చెప్పారు ఈ పరిపాలనఅంతా పాతపద్ధతిలోనే జరుగుతూవున్నది అంతా పాతయంత్రమే, అంతాపాతవిధానమే, ఎక్కడచూచినా అంతా కరప్షనే, అంతా జాప్యమే, అంతా బురాక్రసీయే, అనే విధంగా ఎన్నో పదములు మనకు వాడుకగా వస్తూన్నవి వాటినిగురించి యింకా మాట్లాడుతూనే వున్నారు కాని నాది ఒకమనవి ఉన్నది కాంగ్రెసు ప్రభుత్వం వచ్చిన తరువాత విధానాలు మారడంలేదా అని నేను అడుగుతున్నాను పద్ధతులలో, మంత్రులలో మార్పులులేకుండా పోయినవా అని అడుగుతున్నాను అయితే మనం అనుకున్నంత తొందరగా, మనం అనుకున్నంత స్పీడ్‌తో మార్పులు జరగడము లేదంటే కొంతవరకు ఒప్పుకోటానికి అవకాశం వున్నది కాని మార్పులుమాత్రం క్రమక్రమంగా సక్రమ మార్గాలలో జరుగుతూవున్నవని మనవిచేస్తున్నాను ఇదివరకు జిల్లాలకు కలెక్టర్లు ఉండేవారు వారు I C. S. Officers గా వుండేవారు. ప్రజల భాషతోగాని ప్రజలతోగాని వారికి ఎక్కువగా సంబంధబాంధవ్యాలు వుండేవికావు వారు ఒక్కరే జిల్లాలలో కూర్చుని files తో సంబంధం పెట్టుకొని పనిచేస్తూవుండేవారు. అయితే స్వరాజ్యము వచ్చినతరువాత, అంటే యీ అయిదు సంవత్సరాలుగూడా అదేవిధంగా జరుగుచున్నదా అని నేను గౌ॥ సభ్యులను ప్రశ్నించుచున్నాను కాబట్టి కొంతవరకైనా మార్పులు జరుగుతున్నవి. అయితే బొత్తిగా మార్పులు ఏమీ జరుగలేదని అనడం సబబుకాదు ఇప్పుడు మనకు ప్రజారాజ్యము వచ్చింది. పరిపాలనలోవున్న అధికార్లు ప్రజలతో సన్నిహిత సంబంధం కలుగజేసుకోవాలి. అంతేకాని ఆఫీసర్లము అనుకొని, దర్జాతోవుండటానికి వీలులేదు వారు ప్రజలకు సేవకులుగా వుండాలి, అదేవిధంగా ప్రభుత్వంవారు ఆదేశాలుగూడా తమక్రింద వుద్యోగస్థులకు పంపడమయింది. కాబట్టి పరిపాలనలో కొంతవరకైనా మార్పులు జరుగుతూనేవున్నవి. అయితే కొంతమందిసభ్యులు యింకొకవిధంగా వాదనలు మొదల్లుపెట్టారు. శాసనసభ్యులుగాని, ప్రజలుగాని, ఉద్యోగస్థుల విధులలో

ఏవిధంగాను జోక్యము పుచ్చుకోకూడదు. ఉద్యోగస్థులకు యితరుల జోక్యము లేకుండాచేసి, వారివిధులు నిర్వర్తించేందుకు స్వతంత్రమును యివ్వాలి అటువంటివిధముగా ఉద్యోగస్థులకు అవకాశాలు యివ్వాలి ఆవిధంగా చేస్తేనే, ప్రభుత్వ పరిపాలన సక్రమంగానడుస్తుంది అనేవిధంగా కొంతమంది సభ్యులు మాట్లాడారు. మరికొంతమంది ఎంతవరకు జోక్యము కలుగజేసుకున్నప్పటికినీ, పనియేమీ జరగలేదు అని అన్నారు జోక్యంఅంటే కొన్ని విధానాలు మనం నిర్ణయిస్తామనుకోండి. వాటిని అమలులో పెట్టటానికి ఉద్యోగస్థులు వున్నారేకాని విధానాలు నిర్ణయించేవారు ఉద్యోగస్థులుకాదు. సాధ్యమైనంతవరకు మనము వ్యక్తిగతమైన వ్యవహారాలు కాకుండా ప్రజాసామాన్యానికి సంబంధించిన విషయాలలో వుద్యోగస్థులు ఏమైనా లోపాలు చేస్తూవుంటే, పొరపాట్లు చేస్తూవుంటే, వాటిని ప్రభుత్వముయొక్క దృష్టికి తీసుకొనిరావచ్చును ప్రభుత్వము ఎప్పుడూకూడా యిటువంటి విషయాలలో న్యాయంగాను, సక్రమమైన విధానాన్ని అవలంబించుటకు వెనుకంజ వేయవద్దని మనవి చేస్తున్నాను పాతయంత్రాంగములోకూడా యిప్పుడు రానురాను కొన్నిమార్పులు చేయబడుతున్నవి ఇదివరకు **I. C. S. officers** వుంటూ వచ్చారు. ఇప్పటికి గూడా వుండేవారందరు కొంతమటుకు యిప్పటి పరిస్థితుల కనుగుణంగా అలవాటు పడుతున్నారు వారుగూడా చాలామటుకు మార్పు అయిపోయారు. డిపార్టుమెంట్లలో ముఖ్యంగా యీ శాఖ చాలా ప్రధానమైనది. వీరిలో కొంతమందిని తీసివేస్తే బాగావుంటుందని అంటున్నారు. అసలు వారు ఎవ్వరూ లేకపోతే, పరిపాలన అంతా విచ్ఛిన్నం అయిపోయి అసలు పరిపాలనలో ఒక విధానంకూడా సక్రమంగా లేకుండాపోయి, తరువాత యిదంతా సమీకరించటానికి వీలులేని పరిస్థితులు వస్తాయి అని అంటున్నాను. అన్ని శాఖలలోకూడా ఏదో ఒక సమీకరణ తెచ్చి, దాన్ని అంతా సమన్వయపరచి, సాధ్యమైనంత త్వరలో పనులు జరుపుకోటానికి అవకాశాలు సృష్టించుకొనడమనే ఒకప్రధానమైనపని డిప్యూటీ కలెక్టర్లమీద వున్నది అంతే కాకుండా మరొకరివిషయం వున్నది. ఎక్కడైనాసరే, ప్రతి జిల్లాలోకూడా వికేంద్రీకరణ, అనే సిద్ధాంతము అక్కరలేదని ఎవ్వరూగూడా చెప్పడములేదు సాధ్యమైనంతవరకు వికేంద్రీకరణ జరగడమే కాంగ్రెసు యొక్క పాలసీ అని గౌరవనీయులైన సభ్యులకు తెలుసు. వికేంద్రీకరణ అంటే, ఒక క్రమశిక్షణ లేకుండా, అటు ఒక రాయి, యిటు ఒక రాయి పారవేసి దేశాన్ని అరాచకశక్తులకు విడిచిపెట్టడం అనేది వికేంద్రీకరణ కాదని గౌరవసభ్యులకు కూడా తెలుసు. వీటిని అన్నిటినిగూడా కలిపి కట్టకట్టి ఒక నిర్మాణాత్మకమైన కార్యకలాపాన్ని తీసుకొనిరావడానికి కూడా అక్కడక్కడ పైన కొంత **super-vision, control, effective check** వంటివి వుండడముకూడా అవసరమని గౌ॥ సభ్యులు భావిస్తున్నారని నా అభిప్రాయం ఇప్పుడు మనకు వున్న కలెక్టర్లలో పదిమంది పర్మనెంటువారు వున్నారు ఒకరు టెంపరరీవారు వున్నారు. ఈ పదకొండు మందికిన్నీ, పదమూడుమంది పర్సనల్ అసిష్టంట్లు వున్నారు.

అయితే వీరికి ఉన్నపనులు మాత్రము ఆరోజుకు ఆరోజు, ఆసంవత్సరమునకు ఆసంవత్సరము పెరుగుతున్నవి. ఆశాఖలను చూచుకోవలసిన బాధ్యత కూడా ఎక్కువగా పెరుగుతోంది అటువంటి పనులకు సిబ్బంది అవసరము కూడా కొంత కలుగుతూంది. లేకపోతే కేవలమువాళ్లను వేడుకగా, ఉత్సవవిగ్రహాలుగా అక్కడ [illegible] ఏమీ పనిలేకుండా [illegible] ప్రభుత్వానికి తెచ్చి అనవసరంగా

ధనం దుర్వినియోగము చేసి దుబారాచేసి ఖర్చుపెట్టాలనే వుద్దేశ్యంలేదు. ఇంత సిబ్బందివున్నప్పటికి పనులు తొందరగా జరగడంలేదు, సమాధానాలు తొందరగా రావడములేదు అనేటటువంటి ఆరోపణలు కూడా వున్నవి కరప్షను ఎక్కడైనా వుంటేవుండవచ్చు లేదనడానికి వీలులేదు కాని ఊరికే జనరలుగా చెప్పుకొన్నంత మాత్రాన ప్రయోజనములేదు కరప్షను కేసులువున్నాయంటే గత సంవత్సరము ఎన్నివున్నాయి, అంతకుముందు సంవత్సరము ఎన్నివున్నాయి, ఈసంవత్సరము ఎన్నివున్నాయి, వాటిని మనము ఎంతవరకు తెలుసుకున్నాము, వాటిని ఎంత వరకు ఋజువుచేశాము అనేది గమనించాలి, కాని ఊరికే కరప్షను, కరప్షను అని ఒకరినొకరు అనుకుంటూవుంటే అంతా కరప్షనుగానే వుంటుంది ఇదివరకటికన్నా కరప్షనుకేసులు కొంతవరకు తగ్గినాయని నావుద్దేశ్యం. అటువంటి కేసులు వచ్చినప్పుడు వాటినివిచారించి రుజువు ఐనప్పుడు విడిచిపెట్టిన కేసులు ఏవైనా వున్నాయా? తగిన శిక్షలు విధించకుండా ఏవైనా విడిచిపెట్టిన కేసులువుంటే చెప్పవలయును కాని, వూరికే కరప్షను, కరప్షను అంటూంటే అంతా కరప్షను గానే కనబడుతుంది

R D O. లకు పనిలేదు, వారు అనవసరము అని కొంతమంది సభ్యులు చెప్పారు. R. D O. లకు కూడా కొన్నిడ్యూటీలు వున్నాయి. బొత్తిగా వారు అనవసరము అని చెప్పడానికి వీలులేదు ఈరోజుల్లో కలెక్టర్లకు ఎక్కువ పనులు వుంటున్నాయి వాళ్లను చూడ్డానికి కూడా అవకాశములేదని మనము ఒకవంక అనుకొంటున్నాము. ఇటువంటి పరిస్థితుల్లో బంజరుభూముల పంపకము విషయంలోగాని ఇంకా యితర విషయాల్లోగాని కలెక్టర్లవద్దనుంచి అధికారాలు తీసి ఈ R. D. O లకు ఇవ్వాలి కొంతవరకు ఆపనులు చేయడానికి కూడా వాళ్లకు అవకాశాలు యివ్వాలి 2, 3 తాలూకాలు కలిస్తేగాని ఒకడివిజనుకాదు ఈ డివిజనులో తహసీలుదారులు, డిప్యూటీ తహసీల్దారులు ఇంకా క్రిందవున్న ఉద్యోగులు చేస్తున్నపనులు సక్రమంగా జరుగుతున్నాయా లేదా చూడ్డానికి కూడా ఒక సూపర్వైజింగు అథారిటీ వుండి తీరాలి ఈ దృష్టితో చూస్తే ప్రస్తుతం వున్నస్టాఫ్ కూడా ఒక top heavy administration అని చెప్పడానికి ఎక్కువగా అవకాశాలు కన్పించడములేదు వారి జీతాలు కొంత తగ్గించాలని గౌరవసభ్యులు చెప్పారు కలెక్టర్లకు ఇప్పుడు జీతాలు 8 వందలు రూ॥లు నుంచి ప్రారంభిస్తున్నాము ఇంతవరకు అట్లావుండేది కాదు కాని మనము అను కొన్నంత తగ్గింపులు కాకపోయినా కొంత మార్పు కనబడుతుంది. కేవలం తగ్గింపుఏమీ లేకుండా వుంటుంది అనడానికివీల్లేదు ఇది క్రమమా అక్రమమా? క్రమమైన విధానములో తగ్గవలసిందే ఒక్కసారిగా పెద్దమార్పు రావడము దుస్సాధ్యము మనము యిప్పుడు రెవెన్యూడిపార్టుమెంటు గురించి మాట్లాడు తున్నాము మునసబులకు, కరణాలకు, వెట్టి వాళ్లకు జీతాలు చాలా తక్కువగా వున్నాయి గౌరవనీయులైన సుందరయ్యగారు "వాళ్ల చేత వెట్టిచాకిరీ చేయించు కొంటున్నారు, వాళ్లకు యిచ్చేజీతాలు వాళ్లకు చాలడంలేదని అంటున్నారు వాళ్లలో ఎక్కువ కరప్షను జరగడానికి అవకాశాలు వున్నాయని" చెప్పారు. దీనిని గురించి 1, 2 విషయాలు చెబుతాను మునసబులను, కరణాలను తక్కిన వుద్యోగస్థులతో కలపడము న్యాయమా? వాళ్లు వివిధమైన పొజిషనులో వున్నారు. వారికి వంశపారంపర్యం అనే గౌరవ

నీయమైన హక్కువున్నది. ఆ పద్ధతిపై అభిప్రాయ భేధాలువుంటే ఉండవచ్చును. అంధులో మంచి వుండవచ్చు చెడు వుండవచ్చు. మంచివుంటే సంతోషిస్తాము. లోపాలు ఏమీ లేవని నేను మనవి చేయడములేదు. ఇప్పుడు వున్న విధానములో వారికి గౌరవము వున్నది అందరి ఉద్యోగస్తుల వలె పేరు ఫలనా గంటలకు పనిలోకి రావాలి, ఫలానా గంటలవరకు కూర్చోవాలి అనే నియమములు లేదు. వారి యిష్ట ప్రకారము పనులు చేసుకొనవచ్చును ఇవిగాక వారుయితర పనులు చూచుకోడానికి కూడా అవకాశము వుంది కొంతమంది వుద్యోగస్తులకు తమపని చేసుకొంటూ ఆ విధముగా చేయడానికి వీలుకాదు. ఏదైనా చిన్న చిన్న వృత్తులు చేసుకోడానికి వారికి అవకాశాలు వున్నాయి ఇవన్నీ దృష్టిలో వుంచుకొనే వారికి జీతాలు నిర్ణయించాము ఇవి పెద్దజీతాలు అని నేను అనను ఇవిజీతాలు అని కూడా మనము అనుకోడము న్యాయముకాని వాళ్ళు నీతగాళ్ళు అనే భావం వుండకూడదు ఈ విలేజి ఆఫీసర్లకు వంశపారంపర్యపు హక్కు వున్నది ఏ పనులు అయినాసరే వాళ్ళు చేసుకోడానికి అవకాశాలు వున్నాయి. వారిలో అవినీతి ఎక్కువగా ప్రబలడానికి అవకాశాలు వున్నాయని కొందరు ఆరోపిస్తున్నారు. అక్కడక్కడ జులుం, జబర్దస్తీ వ్యవహారము వున్నదేమోగాని, అవినీతివున్నదని నేననుకోడము లేదు వాళ్ళు అచ్చుగా కరక్షనుకోసము కూర్చున్నారని నేను అనుకోవడములేదు. దీనినిగురించి నేను జనరలుగా కొన్ని విషయాలు మనవిచేస్తాను ప్రజల సహకారంతో ప్రజాసంస్థలను ఏర్పాటుచేసి ఈ అధికారులందరినీకూడా ప్రజా సంస్థల క్రింద, ప్రజాసంఘాలక్రింద కార్యదర్శిగానో, గుమాస్తాలుగానో పెట్టుకుంటే బాగుంటుందని గౌరవ సభ్యులు కొందరు సూచించారు. ప్రజా పరిపాలన absolute పరిపాలన అనే వ్యవహారముగా స్తే, ఈనాడు ఎన్నుకున్న మెంబర్లది కూడా absolute ప్రజాపరిపాలనగానే వుంటుంది. Absolute ప్రజాపరిపాలన Indirect, direct, selection, election అని వుంటూనే వున్నది. ప్రజాపరిపాలనకు ముందు మనము నిర్వచనము చేసుకుంటే మంచిది కొన్ని నియమాలకు లోబడి ప్రజాపరిపాలన వుండవచ్చును. కాని వుద్యోగస్థులు లేకుండా అచ్చుగా ఎన్నికలద్వారానే వచ్చినటువంటి సభ్యులు ప్రజాస్వామ్యాన్ని పరిపూర్ణంగా అములు జరిపి వ్యవహారము చేసుకోలేరని గౌరవసభ్యులందరికికూడా తెలుసును. ప్రజాపరిపాలనలో రాజకీయపార్టీలు ఉన్నాయి. పార్టీల దృష్టిలో అభిప్రాయభేధాలు వస్తుంటాయి ఒక పార్టీ మరొక పార్టీని విమర్శించుకుంటుంది. ఒక పార్టీ యింకొక పార్టీని అణచడానికి ప్రయత్నాలు జరుగుతుంటాయి.

Sri P. SUNDARAYYA :- రాష్ట్రంలో ప్రజలచేత ఎన్నుకోబడిన మెజారిటీ పార్టీవారు మంత్రులుగావుంటూ, ఈ మంత్రులక్రింద ఇతర వుద్యోగస్థులు పని చేసినట్లు, జిల్లాలోను, తాలూకాలోను, గ్రామములోను అక్కడి ప్రజలచేత ఎన్నుకోబడిన మెజారిటీ పార్టీచే పరిపాలన ఎందుకు ఏర్పాటు చేయకూడదు ?

The Hon. Sri K. CHANDRAMOULI .- సాధ్యమైనంత వరకు మంత్రులుకూడా ఈ వుద్యోగస్థుల నిత్య కార్యకలాపాల్లో జోక్యం కలుగచేసుకో కూడదు అని సుందరయ్యగారే చెబుతూంటారు.

Sri P. SUNDARAYYA :- నేను ఎప్పుడూ చెప్పలేదు. ఉద్యోగస్థులు తప్పుచేస్తుంటే దిద్దాలని నేను చెప్పినాను. తప్పుచేయవద్దన్నాను. అది వేరే సంగతి,

The Hon. Sri K. CHANDRAMOULI – తప్పుచేస్తుండే వాళ్ళను శిక్షించవద్దని నేను చెప్పలేదు దానిని సమర్థించమని చెప్పలేదు నిత్యము జరిగే టటువంటి **administration** వ్యవహారములో మంత్రులుగాని, ఎన్నికైన సభ్యులు గాని, జోక్యము కలుగచేసుకోకూడదు అని చెబుతున్నాను మామూలుగా **administration** లో ఎక్కడైన తప్పువుంటే దిద్దవద్దని చెప్పడములేదు. కర ష్టను వుంటే పట్టుకోవద్దని చెప్పడములేదు జనరలుగా వున్నటువంటి వ్యవహా రాలు అట్లా వుంటున్నవి అది ముందుముందు భావి కాలములో మనం క్రమేణా అభివృద్ధిలోనికి పోయిన తరువాత అటువంటి పరిస్థితులు ఏర్పడితే అందరమూ సంతోషిస్తాము. అది క్రమంగా జరుగవలసిన పనిగాని ఇప్పుడు వెంటనే తారు మారుచేయాలన్నా అది సాధ్యంకాదు

తరువాత, **minor irrigation** ను గురించి, బావులక్రింద చెరువులక్రింద సాగులు నుగురించి, కొంతవరకు సభ్యులు చెప్పారు. ఈవిషయములోకూడా సాధ్యమైనంత వరకు పనులు త్వరగా జరగాలని, యిచ్చిన డబ్బును తొందరగా ఖర్చు పెట్టాలని, చెప్పారు ఈ **Minor irrigation** విషయంలోకూడా చాలవరకు ఎక్కువగా మెట్ట ప్రాంతాలలో బావుల సౌకర్యాలు చెరువులసౌకర్యాలు కలుగటానికి వాటికితోడ్పడ డానికి కొంత కృషి జరిగినది ఆ విషయములో చూచినట్లయిన **minor irrigation** క్రింద యిచ్చిన డబ్బును ఎంత ఎక్కువగా ఖర్చుపెట్టడానికి అవకాశము ఉన్నదో అంత ఎక్కువగా ఖర్చు పెట్టితిమి. ఆ విధముగా చూచినట్లయిన **minor irrigation works** కు **up to the end of February 1955,** శ్రీకాకుళం జిల్లాలో 530 వేలకు 238 వేలు ఖర్చు అయినది ఫిబ్రవరివరకూ ఇంకా పనులు జరుగుతూఉన్నవి. విశాఖపట్టణంలో 647వేలకు 312వేలు , **East Godavari** లో 239వేలకు 109వేలు; **West Godavari** లో 346 వేలకు 212 వేలు, **Krishna**లో 222వేలకు 112 వేలు; **Guntur** లో150వేలకు 28వేలు, **Nellore**లో 665వేలకు 284వేలు;**Cuddapah**లో 168 వేలకు 1 లక్షపైన, **Ananthapur** లో 215 వేలకు 185 వేలు, **Kurnool** లో 112 వేలకు 48 వేలు, **Chittoor** లో 567 వేలకు 544 వేలు, ఈ విధముగా ఖర్చు అయినది. కొన్ని జిల్లాలలో బాగా ఉత్సాహముగా జరిగినది, కొన్ని జిల్లాలలో ఆలస్యముగా జరుగవచ్చు అదీగాక గుంటూరు అటువంటి జిల్లాలలో కొన్ని ప్రాం తాలలో **work** పూర్తిగా జరగడములేదని ఇంతవరకూ కన్పడుతూ వున్నది. సాధ్యమైనంత త్వరలో అటువంటి ప్రాంతాలలోకూడా ఉన్న డబ్బును చాలా తొందరగా ఖర్చుచేయడానికి తగిన కృషి చేస్తామని మనవిచేస్తున్నాను,

Estate village officers కు రైతువారి **village officers** కు జీతాల విష యములో తేడాలు వున్నవని చెప్పారు. ఉన్నమాట నిజమే, అయితే ఇంకా **estates**అన్నీ కూడా మనకుస్వాధీనముకాలేదు కొన్ని **tribunals**ముందు ఉన్నాయి. కొన్నితగాదాలలోఉన్నాయి అందువల్లయివన్నీకూడా **survey**అయి **settlement** అయి ఒక నిర్ణయానికి వచ్చిన తరువాత యీ **officers** ను అందరినీ, మన క్రిందకు క్రమబద్ధముగా తీసుకురావడానికి అవకాశము ఉన్నప్పుడు తప్పకుండా ఆ ఉద్యో గస్థుల విషయములోకూడా ఇతర రైత్వారీవిధానములోకూడా ఎట్లా జరుగు చున్నది చూడడము ప్రభుత్వ దృక్పథము. అయితే జాప్యము జరుగుచున్నదంటే ఆ ఆలస్యము జరుగకుండా **settlement officers** ను **survey** [illegible] ను ఎక్కు వగా వేసి **tribunals** ను కూడా ఎక్కువవేసి యీ కార్యక్రమము [illegible] అనుకున్న

టువంటి కాలములో తొందరగా పూర్తిచేయడానికి ప్రభుత్వము కృషిచేస్తుంది. తరువాత కొంతమంది సభ్యులు కొన్ని విషయాలను గురించి చెప్పారు

పిడతల రంగారెడ్డిగారు కొన్ని తాలూకాల పేర్లు చెప్పి ఆ తాలూకా ఆఫీసులు ఒక చోట ఉంటే వాటి పేర్లు ఇంకొక రకముగా ఉంటున్నవి అన్నారు అవి మార్పు చేయడానికి ఏమైనా అభ్యంతరమున్నదా అని అన్నారు అటువంటి విషయాలలో ఎవరి తాలూకాలకు సంబంధించినవి వారు కొన్ని పేర్లు చెప్పారు వాటిని మార్చడానికి ప్రభుత్వంకు అభ్యంతరమేమీ లేదు అవి కొన్నిచోట్ల మార్చడము కూడా అంత మంచిది కాదేమో అని చెప్పవలసి వస్తున్నది మా పల్నాడు తాలూకా ఉన్నది పల్నాడు చాలా చారిత్రాత్మకమైన పేరుగా ఉన్నది దానిని గురజాల తాలూకా కాగా మార్చమంటే అది మంచిది కాదేమో అని అనుకుంటున్నాను విశాఖ పట్టణంలో కూడా 4 తాలూకాలు ఇది వరకు notify చేయబడ్డవి మరి సాధ్యమైనంత త్వరలో యీ తాలూకాల పేర్లు మార్చడానికి అభ్యంతరము లేదు

Sri VAVILALA GOPALAKRISHNAYYA —పేర్లు మారిస్తే కర్నూలును కుర్నూలుగా మారుస్తారా?

The Hon. Sri K. CHANDRAMOULI:— కర్నూలు కాదు కర్నూలే. కుర్నూలని మీరు అనుకుంటే లాభమేమి ? Spelling ను బట్టి pronounciation ఉండదని గోపాలకృష్ణయ్యగార్కి తెలుసు

రత్నసభాపతిగారు బనగానపల్లిలో Revenue Divisional Officeను మార్పుచేయుటను గురించి చెప్పారు ఈ విషయం నా ఆలోచనలోకి వచ్చింది. నంద్యాలలో R D. O. Office ఉంటే Collector నకు కొంత సౌకర్యముగా ఉంటుంది ఆ దృష్టితో దీనిని గురించి ఆలోచన జరిగినప్పుడు orders pass చేశాము తరువాత ప్రజల నుంచి representation వచ్చింది. అట్లు వచ్చినప్పుడు అది విచారించి ప్రస్తుతము బనగానపల్లి నుంచి మార్పు చేయవద్దని చెప్పి stay orders ఇచ్చాము తరువాత దానిని గురించి Collector ను report అడుగుచున్నాము. సాధ్యమైనంత వరకు ప్రజాభిప్రాయాన్ని బట్టి నడుచుటకు సంసిద్ధముగా ఉన్నాము దానిని గురించి నేనుకూడా చాలా శ్రద్ధ వహించి బనగానపల్లిలోనే office ఉండటానికి ప్రయత్నంచేస్తాను.

తరువాత రంగనాధ మొదలియార్ గారు fixed T. A. గురించి మాట్లాడారు. వారుకొన్ని అంకెలు యిచ్చారు వారి అంకెలు, మాదగ్గర ఉన్న అంకెలు చూచినట్లయితే ఎట్టి భేదము కన్పించదు ఇంకాకొన్ని చోట్ల వారే ఎక్కువ యిచ్చారేమో అని కన్పడుతూ ఉంది ఇప్పుడు Tahsildar కు, తక్కినవాళ్లకు అందరకూ కూడా fixed TAs ఉన్నవి Tahsildars కు రు 100/- అట్లాగే క్రింద ఉద్యోగస్తులకు ఉన్నాయి ఇక ఇప్పుడు Collectors యొక్క T. A. విషయములో వారుఅనుకోకుండానే తిరిగిఇంకాఉషారుగాపనిచేయాలి. వాళ్ల T. A.కూడా సాధ్యమైనంతవరకు ఎక్కువ కాకుండా ఒక మట్టములో ఉండడానికి ఇదివరకు instructions ఉన్నాయి. ఇప్పుడు సామాన్యముగా ఉన్న అంకెలకన్నా మించి లేవు Collectors సాధారణముగా రు 400/-ల వరకు T A. draw చేస్తున్నారు. R. D. O లు 200/- లోపు T A. draw చేస్తున్నారు. ఈ విషయాలే కాకుండా మొదలియార్ గారు ఇంకా కొన్ని విషయాలు చెప్పారు.

18th July 1955]

Sri S VEMAYYA - Confidential report లో adverse గా remarks వ్రాస్తే వారికి communicate చేయవలెనని ఉన్నాకూడా వారికి communicate చేయడములేదు దానిని గురించి మంత్రిగారు జవాబుచెప్పుతారా?

The Hon. Sri K. CHANDRAMOULI - ఏదైనా పెద్దపెద్ద grave charges గాని, ఇంకేమైనా ముఖ్యవిషయాలుగాని వుంటే communicateచేస్తారు. కాని ప్రతి చిన్నవిషయానికి గూడ communicate చేయవలసిన అవసరములేదు

Sri S. NARAYANAPPA - Point of information. జిల్లాల పునర్విభజన విషయం గురించి మంత్రిగారు ఏమీ చెప్పలేదు. దయచేసి దానిని చెప్పితే బాగుంటుంది

The Hon. Sri K. CHANDRAMOULI - జిల్లాల పునర్విభజన విషయములో నేను మొదట్లో ఉపన్యసించినపుడు రెవిన్యూబోర్డు దగ్గరనుంచి రిపోర్టులు వచ్చినవని చెప్పాను అవి విచారణలో ఉన్నాయి భూముల సంగతి వచ్చినపుడు ఒక సిద్దరు సభ్యులు, యీ భూములు పంచడములేదు, ఆపుచేశారని చెప్పారు అది నిజమైన విషయం కాదు Project affected lands ఉన్నవి అవిగాక బంజరుభూములను పేదలకు యివ్వడానికి ప్రభుత్వము నిర్ణయించింది ఆ విధముగానే orders పంపి వాటిని పంచవలసినదని చెప్పుచున్నాను.

ఏజన్సీలను గురించి వెనుకబడిన ప్రాంతాలనుగురించి గౌరవనీయులైన సభ్యులు చెప్పారు అరకు valley లో మలేరియాబాధలు ఎక్కువగా వున్నాయనికూడా చెప్పారు ఇదివరకే మలేరియాగ్రూపు ఒకటి ఏర్పాటుచేశారు. కొంత మందిని colonise చేసి అక్కడ భూమిని ఇతర వసతులను కలుగచేసి ధనరూపంగాకూడా సహాయంచేసే ఏర్పాట్లు చేయాలని చూస్తున్నాము వెనుకబడిన ప్రాంతాలకు ఎక్కువ మేలుజరగడానికి వీలుగా ఎక్కువశ్రద్ధ ప్రభుత్వం వహిస్తుందని మనవిచేస్తున్నాను. రంగనాథ మొదలియారుగారు మరొకవిషయం చెప్పారు. Ex-service men అనేది పాతవ్యవహారం దానిని గురించి డబ్బు ఎక్కువగా ఖర్చుచేయడం మంచిదికాదని అన్నారు స్వరాజ్యం వచ్చినపుడు కొన్ని ఒడంబడికలు జరిగాయి. ప్రత్యేకంగా ఇపుడు Societies form చేయడంలేదు ఇదివరకు చేసిన commitment క్రింద రు 5000 లు మాత్రం మనం ఖర్చుపెడుతున్నాము అంతకన్న ఏమీలేదు గౌరవనీయులైన సభ్యులు general గా మాట్లాడుతున్నపుడు చాలా పరిపాలనా వ్యవహారాలమీద తీవ్రమైన వేడివేడి విమర్శలు వస్తాయని అనుకున్నాను కాని సభ్యులందరూ ఉదారంగా చెప్పినందుకు నా ధన్యవాదాలు. వారు సూచించిన సూచనలన్నీ సత్వరంగా ఆలోచించి ప్రజాకల్యాణానికి తోడ్పడే విషయాలయితే తప్పకుండా వాటిని అమలుచేయడానికి ప్రభుత్వం హృదయపూర్వకంగా కృషిచేస్తుందని ప్రభుత్వం తరఫున మనవిచేస్తూ పెట్టిన cut motionsను గౌరవనీయులైన సభ్యులందరూ withdrawచేసి ఈdemandను ఏకగ్రీవంగా ఆమోదించాలి అని మనవిచేస్తున్నాను.

Sri M. SATYANARAYANA RAJU :— Village officers గురించి బిల్లుప్రతిపాదిస్తూ village officers పూర్తి ఉద్యోగులు కారని చెప్పారు. వారిఉద్యోగాలు వంశపారంపర్యమైనవని, గౌరవనీయమైనవని చెప్పారు, ఇపుడు

వారిని suspend చేసినతరువాత ఇతరవిషయాలగురించి ఆలోచిస్తామని చెప్పారు ఈ వైరుధ్యం ఏమిటో చెబుతారా ?

The Hon. Sri K. CHANDRAMOULI .— ఆబిల్లు వచ్చిన తరువాత మాట్లాడుకుందాము

Sri P. SUNDARAYYA ·— అన్నీ వోటుకుపెట్టి ఓడిపోయినట్లు ఒప్పుకుందాము అన్నీ ఉపసంహరించుకోడంలో చిక్కు ఉన్నది

Mr. SPEAKER I shall deal with Cut Motion No. 18 last.

Cut motions 1–5 were put to vote and lost.

Cut motion No. 6. The House refused to give leave to Sri R. B. Ramakrishna Raju to withdraw his cut motion, and so the cut motion was put to vote and lost.

Cut motions 8 and 9 were put to vote and lost.

Cut motion No 10 'Already debarred.

Cut motions 11 and 12 were put to vote and lost.

Cut motion. 14. The Member who moved the motion was absent in the House and so it was deemed to have been withdrawn.

Cut motions 17 and 19 were put to vote and lost.

Cut motion. 20. The House refused to give leave to the member to withdraw his cut motion. So the Motion was put to vote and lost.

Cut motion 21 The cut motion was by leave of the House withdrawn

Cut motions 22 and 23 were put to vote and lost.

Mr. SPEAKER I shall now put cut motion No. 18 to the vote of the House The question is—

> To reduce the allotment of Rs. 3,08,23,600 for District Administration and Miscellaneous by Rs. 100
>
> (to discuss the question of associating non-official personnel at various levels in the District Administration.)

The motion was declared lost.

Sri P. Sundarayya demaned a poll.

Mr. SPEAKER: Now in the matter of taking a division I wish to follow a certain method. In that, I wish to follow Rule 59 of the Assembly Rules. The rule says:

> "59. (1) Votes on a question may be taken by voices or division, and shall be taken by division if any member so proposes and another seconds it. The Speaker shall determine the method of taking votes by division."

18th July 1955]

So I wish to adopt a particular division. I wish to ask all those who are in favour of the motion to stand up in their seats all blocks together and those against the motion also to stand up all together, so that the member asking for a Division may see for himself how many members vote in his favour and how many against him.

THE HON SRI B. GOPALA REDDI: Will the votes be marked?

Mr. SPEAKER : Not necessarily

SRI PILLALAMARRI VENKATESWARLU · పోల్ తీసుకోండి

Mr. SPEAKER · If it is for the pleasure of having a division, all right I have no objection.

A poll was taken and the House divided thus:

AYES

1. Sri Vavilala Gopalakrishnayya
2. ,, K. V. S. Padmanabha Raju
3. ,, G. Jagannadha Raju
4. ,, B Adinarayana
5. ,, G. Suryanarayana
6. ,, M. Satyanarayana Raju
7. ,, C V Somayajulu
8. ,, A Yeruku Naidu
9. ,, P Sundarayya
10. ,, Pillalamarri Venkateswarlu
11. ,, B Ratnasabhapathi Setty
12. ,, S. Vemayya
13. ,, A. Venkatrama Raju
14. ,, G. Nageswara Rao
15. ,, V. Visweswara Rao
16. ,, P. Satyanarayana
17. ,, G. Bussanna
18. ,, S. Seetharamayya
19. ,, Mahammad Tahseel
20. ,, M. Nagi Reddi
21. ,, G. Ramunaidu.

NOES

1. The Hon. Sri B. Gopala Reddi
2. The Hon. Sri K. Chandramouli
3. The Hon. Sri Kala Venkata Rao
4. Sri K. Subba Rao

5. Srimathi C. Ammanna Raja
6. Srimathi B. Rukmini Devi
7. Sri M. R Appa Rao
8. Sri B Appa Rao
9. Sri G. Bapaiah
10 Sri P Bapayya
11. Sri P. Basi Reddi
12. The Hon. Sri G Latchanna
13. The Hon. Sri D. Sanjivayya
14. The Hon Sri A. B Nageswara Rao
15. Sri S Brahmayya
16 Sri Y Channaiah
17 ,, T Gopalakrishnayya
18 ,, V Kurmayya
19 ,, P Gopalu Reddi
20 ,, P. Gunnayya
21 ,, P. Gurraju
22 ,, Hanumantha Reddi
23 ,, S Jagannadham
24 ,, Gadiraju Jagannadharaju
25 ,, T. Jalayya
26 ,, P. Kodandaramayya
27 ,, Divi Kondiah Chowdary
28 ,, M. Koti Reddi
29 ,, T. Lakshiminarayana Reddi
30 ,, N. K. Lingam
31 ,, Ch. S R V. P. Murty Raju
32 ,, E Nagayya
33 ,, M Nageswara Rao
34 ,, B. G. M. A. Narasinga Rao
35 ,, Sanda Narayanappa
36 ,, R. Nathamuni Reddi
37 ,, K. Obula Reddi
38 ,, P. Parthasarathi
39 ,, D. Perumallu
40 ,, M. Potha Raju
41 ,, Kottapalli Punnayya
42 ,, M. Pydayya Naidu
43 ,, P. Rajagopala Naidu
44 ,, M. Rajeswara Rao
45 ,, Rajaram

18th July 1955] (Noes—cont.)

46 Sri P. Ramacharlu
47 „ B Ramakrishna Reddi
48 „ Chowdari Satyanarayana
49 „ Reddi Kamayya
50 „ K. Santhappa
51 „ P. Ranga Reddi
52 „ U. Rangababu
53 „ M. Rangayya
54 „ P. Ramaswami Naidu
55 „ N Ramulu
56 „ Nakka Venkataiah
57 „ Naginenі Venkaiah
58 „ T. Veeraraghavulu
59 „ Challa Subbarayudu
60 „ K. Shanmugam
61 „ N Srinivasa Rao
62 „ C Sriranganaikulu
63 „ B. Subba Rao
64 „ A. C Subba Reddi
65 „ P Anthony Reddi
66 „ Raja Sagi Suryanarayana Raju
67 „ P. Singarayya
68 „ P Sreeramulu
69 „ Reddi Jagannadham
70 „ M. Matcharaju
71 „ A. Lakshmunaidu
72 „ R. Latchapatrudu
73 „ V Kothandarama Reddi
74 „ B Venkatasivayya
75 „ G. Rami Reddi
76 „ P. Venkataravanappa
77 „ G. Venkata Reddi
78 „ K. Venkataratnam
79 „ S Ranganatha Mudaliar
80 „ R B. Ramakrishna Raju
81 „ P. Narasimhappa Rao
82 „ T Jiyyar Das
83 „ B. Rajayya

Ayes: 21; Noes: 83.

The motion was lost.

Mr SPEAKER I shall now put the main Demand to the vote of the House The question is ·

That Government be granted a sum of Rs 3,08,23, 600 under Demand XI – District Administration and Miscellaneous.

The motion was carried and the grant made.

Mr SPEAKER Before I adjourn the House I have to remind the House that to-morrow the House will discuss Land Revenue and Forests Demands. I now adourn the House till 11 A. M. tomorrow

The House then adjourned.

APPENDIX.

Statement placed on the table of the Legislature (vide answer to SNQ No. 1293-C)

LIST OF RECOMMENDATIONS OF KUPPUSWAMY COMMITTEE ACCEPTED BY GOVERNMENT.

S. No.	S. No. in the Report	Gist of the Recommendation.
1.	16.	Steps should be taken to convert the Higher Elementary Grade Training Schools to Secondary Grade Training Schools.
2.	18.	Each Training School should have 5 acres of land and workshops.
3.	19.	Andhra University should open a department of Home Science.
4.	20.	In admitting students in Training Institutions preference should be given to those who have taken Agriculture or Engineering or Music etc , or some other practical art under the bifurcated scheme.
5.	22.	During Teacher Training the teacher should receive training in problems of health, sanitation and first aid.
6.	24.	Every male trainee should be taught Agriculture and one more art.
7.	25.	Every women trainee should be taught Home Science and one more art
8.	26.	Standards should be set up in each craft and pass insisted on.
9.	27.	Every training school should have a 5 acre farm for practical training in Agriculture and Gardening.
10.	36.	Atleast 3 Nursery school teacher training Institutions should be started.
11.	37.	In collecting statistics of children from 6 to 12, children in private schools also to be taken into account.
12.	43.	Every primary school should have 1 acre of land.
13.	45.	The Community Project and the N. E. S. should be in very close contact with primary and social education.

ACCEPTED BY GOVERNMENT.

S. No.	S No. in the Report	Gist of the Recommendation
14.	46.	In villages with a population of 300–500 single teacher schools to be started.
15.	48.	There should be a drive to increase the enrolment among girls
16.	49.	At least 50% of the Primary School teachers should be women.
17.	52	For citizens whose mother tongue is other than Telugu the existing facilities for education should continue and provision also should be made for trained teachers in these subjects by creating scholarships.
18.	53.	The school for the blind at Cuddapah to be enlarged and two more schools to be opened in the State.
19.	54.	There should be at least 3 schools for the deaf and dumb.
20.	55.	At least 3 schools like the "Boys town" to be opened.
21.	56.	Steps should be taken to open 3 schools for the mentally handicapped.
22.	58.	A committee may be appointed to revise the syllabuses in the light of these recommendations.
23.	59.	The State should publish uniform text-books
24.	60.	There should be one language text book for I and II Standards and 3 text books in the other three standards.
25.	61.	A Committee may be appointed to prepare a word-list in Telugu.
26.	62.	(a) Guide books and text-books should be supplied to each school free of cost.
		(b) A Guide book to help the teacher should be prepared.
27.	63.	There should be one Deputy Inspector and as many Junior Deputy Inspectors as may be necessary for each Taluk.
28.	64.	The Senior Deputy Inspector should be in charge of 40 schools and Junior Deputy Inspector for about 65 schools.

ACCEPTED BY GOVERNMENT.

S. No.	S. No. in the Report.	Gist of the Recommendation.
29.	65.	The Senior Deputy Inspector should be responsible for the proper working of all the schools in the taluk
30.	66.	The posts of Attendance Officers should be abolished.
31.	67.	A Deputy Inspector should be the Secretary of each Taluk Education Committee
32.	68.	About 25% of the posts of Junior Deputy Inspectors may be reserved for primary school teachers.
33.	69.	The Inspector of Schools should guide the teacher and be in intimate touch with the villagers.
34.	70.	Nursery and kindergarten sections to be opened in Training Colleges.
35.		For existing Inspectors, seminars may be arranged to improve their knowledge about the problems and methods of primary education.
36.	72.	In the Office of each committee there should be a library with up-to-date books on education etc.
37.	73.	Steps should be taken to write books on the problems of primary education in the regional language.
38.	75.	The Inspector should spend one full day in the village.
39.	76.	In the Central Class, Problems regarding primary education should be discussed and papers read.
40.	78.	There should be a Joint Director to be in sole charge of primary education.
41.	80.	There should be a research section in the Teachers Colleges' and in the University.

NOT ACCEPTED BY GOVERNMENT.

S. No.	S. No. in the Report.	Gist of the Recommendation.
1.	32.	Pupils completing satisfactorily V standard should be admitted to I Form without further test.
2	35.	Steps should be taken to provide Mid-day meals, and to supply books and slates to indigent children among backward groups.
3.	38.	A rolling shield for each taluk may be established.
4	39.	A rolling shield for each district to be instituted.
5	42	An Overseer for each District and a Maistry for each taluk to be appointed under the D. P. I.
6.	74.	For outstanding work of the Inspector two prizes may be instituted.
7.	79.	There should be a Research Section in the Office of the Director of Public Instruction.